ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
20-1-2023 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 350, పేజీలు : 10+4 వెల : 6.50


**పోలీసుల అదుపులో నటి రాఖీ సావంత్**

**ఉసేన్ బోల్ట్ ఖాతానుంచి 103 కోట్లు మాయం**

5లో



గురువారం గవర్నర్‌ను కలిసిన ఉద్యోగుల సంఘం నాయకుడు సూర్యనారాయణ తదితరులు

## నిస్సహాయ స్థితిలో ప్రభుత్వ ఉద్యోగులు

### గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన ఉద్యోగుల సంఘం

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులంతా నిస్సహాయ స్థితిలో ఉన్నారని ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ అన్నారు. సకాలంలో వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విజయవాడలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌ను ఉద్యోగ సంఘాల నేతలు కలిసారు. సూర్యనారాయణ, ఆస్కారరావుతో పాటు మరో ఆరుగురు నేతలు వెళ్ళి గవర్నర్ వినతి పత్రం అందజేసారు.
ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలను రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో చెల్లించడం లేదని ఫిర్యాదు చేసారు. పెన్షదారులు ఆర్థికంగా ఇక్కట్ల పాలవుతున్నారన్నారు. ఉద్యోగుల అవసరతలకనుగుణంగా నెలవారి వేతనాలు చెల్లించక పోవడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. పెన్షన్‌దారుల ≫2

# జూన్‌లోగా విద్యా ఖాళీల భర్తీ

### 175 అసెంబ్లీ సెగ్మెంట్లలో నైపుణ్యాభివృద్ధి కాలేజీలు

### ఉపాధి ప్రాధాన్యతతో కూడిన విద్యా వ్యవస్థ

### సమీక్షా సమావేశంలో సిఎం జగన్



**విజయవాడ, జనవరి 19,ప్రభాతవార్తప్రతినిధి:** ఉన్నత విద్యాపరంగా ప్రతి కాలేజీలో బోధన, వసతుల్లో నాణ్యత పెరగాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. డిగ్రీ చదువుతున్న విద్యార్థుల నైపుణ్యాలను ఇంటిగ్రేట్ చేయాలన్నారు. విదేశి విద్యార్థులకు అందిస్తున్న కోర్సులను పరిశీలించి ఆ తరహా పాఠ్యంశాలు మన రాష్ట్రంలో ఉండాలన్నారు. ఉపాధి ప్రాధాన్యతతో కూడిన విద్యావ్యవస్థ ఉండాలన్నారు. ఈ తరహా వ్యవస్థ ద్వారా విద్యార్థులకు డిగ్రీ పూర్తి కాగానే స్వయం ఉపాధి లభిస్తోందన్నారు. ప్రఖ్యాత కాలేజీల కరిక్యూలమ్ చూసి, వాటిని మన దగ్గర అమలయ్యేలా చూడాలన్నారు. స్వయం ఉపాధిని కల్పించే నేషనల్ స్టాక్‌ఎక్సేంజ్ వంటి సంస్థలతో ఈ కోర్సులు టైఅప్ చేసుకోవాలన్నారు. రిస్క్ ఎనాలసిస్, బ్యాంకింగ్, రిస్క్ మేనేజ్‌మెంట్, రియల్ ఎస్టేట్ వంటి కోర్సులపై దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్యావ్యవస్థలో నూతన సంస్కరణలకు ఎపి ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. త్రిపుల్‌ఐటీలు, పాలిటెక్నిక్, ఐటిఐ సాంకేతిక విద్యా వ్యవస్థలో ప్రభుత్వం పాఠ్యంశాల దగ్గర నుంచి బోధనా విధానాల్లో మార్పులు తీసుకుని వస్తోంది. కళాశాల, విశ్వవిద్యాలయాల చదువులు పూర్తికాగానే ఉపాధి, ఉద్యోగాలు లభించే దిశలో చర్యలను చేపట్టింది. జాతీయ స్థాయిలో అత్యున్నత విద్యను అందించే దిశలో ఏపీ తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకనుగుణంగా నిర్దేశిత వ్యవధిలో ఈ కార్యక్రమాలు చేపట్టింది. తాజా విద్యాసంవత్సరం నుంచి నూతన మార్పులు ఉన్నత విద్యావ్యవస్థలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పూర్తి స్థాయిలో దృష్టిపెట్టి స్వయం పర్యవేక్షణ చేస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం తన వ్యక్తిగత మజిలీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఉన్నత విద్యా శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులన్నింటిని భర్తీ చేసామని సీఎం జగన్ అన్నారు. ఈ ఖాళీల భర్తీపై దృష్టిపెట్టి కోర్టు కేసులను పరిష్కారం చేయాలన్నారు. ఈ జూన్ కల్లా పోస్టులు భర్తీ కావాలన్నారు.
కళాశాలల్లో కోర్సులన్ని నైపుణ్యతో ఉండాలన్నారు, రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 సిల్క్ డెవలప్‌మెంట్ కాలేజీలు ఏర్పాటు చేస్తామన్నారు. దేశంలో మొదటి అత్యుత్తమ విశ్వవిద్యాలయాల్లో మన రాష్ట్ర యూనివర్శిటీలుండాలన్నారు. ఆయా విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు మేలు చేసే విధంగా ప్రమాణాలను పెరగడంతో పాటుగా, అన్ని మౌలిక సదుపాయాలు పెంపొందించేందుకు కార్యచరణను రూపొందించాలని ఉన్నత విద్యాశాఖాధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ట్రిపుల్ ఐటీలు ఐఐటీల స్దాయిలో తీర్చిదిద్దాలన్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్‌ఐఆర్‌ఎఫ్)లో విశ్వవిద్యాలయాలను ఉన్నత స్దాయికి తీసుకుని వెళ్లేదిశలో అధికారులు ప్రణాళికాయుతంగా వ్యవహరించాలన్నారు. కాకినాడ, అనంతపురం రెండు జెఎన్టీయూ విశ్వవిద్యాలయాలు, ఆంధ్రా విశ్వవిద్యాలయలం, ఎస్వీ యూనివర్శిటీ, పద్మావతి మహిళా యూనివర్శిటీతో పాటు, ట్రిపుల్ ఐటీలను ఇప్పుడున్న పరిస్థితి నుంచి మెరుగైన పరిస్థితుల్లోకి తీసుకునివెళ్లడంపై కార్యాచరణ రూపొందించాలన్నారు. ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను ≫2

### ఫైనాన్స్ కమిషన్ ఏర్పాటుపై
## హైకోర్టులో విచారణ

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి హైకోర్టులో రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ ఏర్పాటుపై విచారణ జరిగింది. ఫైనాన్స్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని న్యాయస్థానంలో తెలిపిన తరువాత కుడా మాట తప్పడం సరికాదని ఈ కేసులో ఫిర్యాదుదారు తరపు న్యాయవాది వాదించారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని పిటిషనర్ జీవీరెడ్డి న్యాయవాదులు వాదించారు. మూడు నెలల్లో కమీషన్ ఏర్పాటు చేస్తామని గతంలో హైకోర్టు ముందు చెప్పిన ప్రభుత్వ న్యాయవాది తెలిపినా ప్రభుత్వం అమలు చేయలేదని వాదించారు. చెప్పిన గడువు ముగిసినా కమీషన్ ఏర్పాటు చేయలేదని పిటిషనర్ తరపు హైకోర్టు దృష్టికి తెచ్చారు. కమిషన్ ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రభుత్వ న్యాయవాదిని ధర్మాసనం ప్రశ్నించింది. ఇందుకు సంబంధించిన దస్త్రం సిద్దమైందని, గవర్నర్ పరిశీలనలో ఉందని ప్రభుత్వ న్యాయవాది స్పష్టం చేసారు. గవర్నర్ వద్ద ఫైల్ ఉన్నప్పుడు ఈ అంశంపై ఆదేశాలు ఎలాఇస్తామని హైకోర్టు వ్యాఖ్యానించింది. కేసు విచారణ ఫిబ్రవరి20కి వాయిదా పడింది.

## ఇద్దరు పంచాయతీ అధికారులకు జైలు

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇద్దరు జిల్లా పంచాయతీ అధికారులకు జైలు శిక్ష విధించింది రాష్ట్ర హైకోర్టు. జలవనరుల శాఖ స్థలంలో గ్రామ సచివాలయ నిర్మాణంపై గతంలో హైకోర్టు స్టే ఇచ్చింది. స్టే ఉన్నా ఈవోఆర్‌డీద్వారా చెల్లింపుపులు చెయ్యడంతో సుమోటోగా కోర్టు ధిక్కార కేసు నమోదు చేసారు. గతంలో కర్నూలు జిల్లా డీపీవోగా పని చేసి ప్రస్తుతం అనంతపురంలో ఉన్న ప్రభాకర రావుకు వారం రోజుల జైలు శిక్ష, రూ. రెండు వేలు జరిమానా విధించింది. చిత్తూరు జిల్లా పంచాయతీ అధికారి దశరద రామిరెడ్డికి 15 రోజులు జైలు శిక్ష, రూ. 2 వేల జరిమానాను హైకోర్టు విధించింది. ఈ కేసులో న్యాయవాదులద్వారా క్షమాపణ కోరిన నిందితుల విజ్ఞప్తిపై హైకోర్టు స్పందించలేదు. అయితే తీర్పు అమలును వారంపాటు నిలిపివేసింది. ఈ సమయంలోపు అప్పిల్‌కెళ్లే అవకాశం ఇచ్చింది.

## నేటినుంచి ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** నేటి నుంచి ఆధార్ బయోమెట్రిక్ అప్ డేట్ చేయనున్నది. గ్రామ. వార్డు సచివాలయాలు, పాఠశాలల్లో ప్రత్యేక కౌంటర్లును ఇందుకోసం ఏర్పాటు చేస్తున్నారు. నేటి నుంచి 24వ తేది వరకు . ఈ అప్‌డేట్ జరిగే అవరాశం ఉంది. రెండు విడుతగా పిబ్రవరి 7 నుంచి 10వరకు కొనసాగుతుంది. పదేళ్లుగా అప్డేట్ చేసుకుని వారి కోసం ప్రత్యేకంగా ఈ కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఆధార కార్డులో ≫2

### ఓటు బ్యాంకు కాదు..
# అభివృద్ధే బిజెపి ధ్యేయం

### కర్ణాటకలో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన ప్రధాని

### ఎన్నికల్లో విజయం తథ్యం: మోడీ



గురువారం కర్ణాటకలోని యాద్గిరిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ప్రధాని మోడీ

**యాద్గిరి(కర్ణాటక), జనవరి 19:** బిజెపి ప్రభుత్వ ప్రాధాన్యం కేవలం అభివృద్ధిమాత్రమేనని ఇతర పార్టీలు కర్ణాటకలో ప్రభుత్వాల్లో కొనసాగినపుడు కేవలం ఓటుబ్యాంకు రాజకీయాలే చేసాయని ప్రధానిమోడీ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల వెనుకబాటు తనాన్ని అభివృద్ధిలోకి తీసుకునిరాలేక పోయారన్నారు. బిజెపి ప్రభుత్వం ఇపుడు కేంద్రం, రాష్ట్రం రెండింటా డబుల్ ఇంజన్ శక్తితో ఉందని, రాష్ట్రప్రజలకు డబుల్ ప్రయోజనాలు ఇస్తుందని, డబుల్ సంక్షేమ లబ్ధి, వేగవంతమైన అభివృద్ధి నమోదుచేస్తోందని, కర్ణాటక ఇందుకు మంచి ఉదాహరణ అని మోడీ పేర్కొన్నారు. ఈ ఏడాది మేనెలలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. స్వాతంత్ర్యం నమోదయిన తర్వాత 75 ఏళ్లపాటు అభివృద్ధిని చూస్తున్నామని రానున్న 25 ఏళ్లలో మరింత వేగవంతమైన అభివృద్ధి నమోదవుతుందని అన్నారు. ఈ 25 ఏళ్ల ప్రతి పౌరునికి అమృత్‌కాల్ వంటిదని, ఈకాలం మొత్తం నవీనభారతావని నిర్మాణం జరుగుతుందన్నారు. కర్ణాటక పర్యటనలో అనేక అభివృద్ధి ప్రాఎక్టులను ప్రారంభించారు. సాగునీరు, తాగునీరు ప్రాజెక్టులతోపాటు కోడెకల్ ప్రాంతంలో హైవే అధునీకరణ పనులకు కూడా శంకుస్థాపననచేసారు.
పొలాల్లోని రైతు, ఫ్యాక్టరీల్లో కార్మికుడు మంచి జీవితం కొనసాగిస్తేనే భారత్ అభివృద్ధిచెందినట్లు భావించాలని వ్యవసాయంలో మంచి పంటలు వస్తే పరిశ్రమలు కూడా విస్తరణకు వస్తాయని ఆయన అన్నారు. గడచిన కొన్ని దశాబ్దాలుగా తప్పుడు విధానాలవల్ల అభివృద్ధి మందగించిందని, భవిష్యత్తులో ఇలాంటివి ఎంతమాత్రం పునరావృతం కావన్నారు. యాద్గిరి ఉత్తర కర్ణాటక ప్రాంతాలు తమ హయాంలో ఎంతో అభివృద్ధిని సాధిస్తున్నాయన్నారు. గత ప్రభుత్వాలు యాద్గిరితో సహా అనేక జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా ప్రకటించి అభివృద్ధిని విస్మరించాయన్నారు. విద్యుత్, రోడ్లు, తాగునీటి మౌలికవనరులు ఏర్పాటుకు ప్రభుత్వాలు పార్టీలు కలిసిరావాలన్నారు. కల్యాణ కర్ణాటకలో భాగంగా యాద్‌గిరి అభివృద్ధిచేస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు ఈ ప్రాంతం హైదరాబాద్ కర్ణాటక ప్రాంతంగా వ్యవహరించేవారు. ఈ జిల్లాలు ≫2



### సలహాదారుల నియామకం
## చాలా ప్రమాదకరం

### హైకోర్టు సంచలన వ్యాఖ్యలు

### వేర్వేరు పిటిషన్లపై విచారణ

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుల నియామకంపై ఏపీ హైకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ప్రభుత్వ సలహాదారుల నియామకం అత్యంత ప్రమాదకరమైన అంశమని అభిప్రాయపడింది. ఏపీ ప్రభుత్వ సలహాదారుల వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే పలు మార్లు ప్రభుత్వ విధానాన్ని తప్పుపట్టింది. దేవాదాయ సలహాదారు శ్రీకాంత్, ఉద్యోగుల సలహాదారు చంద్రశేఖర్ నియామకాలపైన దాఖలైన వేర్వేరు పిటిషన్లపై కలిపి ఉన్నత న్యాయస్దానం ఇవాళ విచారణ చేపట్టింది. నిష్ణాతులైన వారినే సలహాదారులూ నియమిస్తున్నామని ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ రామ్ వాదనలను విన్పించారు. ప్రభుత్వం తుది నిర్ణయానికి ముందు సలహాదారుల అభిప్రాయం తీసుకుంటుందని కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. మెరిట్స్‌పై వాదనలు వినిపిస్తామని ధర్మాసనానికి తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం. ఉద్యోఉల టీఏ, డీఏ కోసం మరో సలహాదారుడిని నియమిస్తారా? అని ప్రశ్నించింది. సలహాదారుల నియామకం ప్రమాదకరమైన వ్యవహారమని వ్యాఖ్యానించింది.
ప్రభుత్వానికి సలహా ఇవ్వడానికంటే బాగుంటుంది తప్పించి శాఖ కొక సలహదారు ఏమిటని ఈ పిటిషనులపై గతంలో హైకోర్టు వ్యాఖ్యానించింది. అసలు సలహాదారుల వలన ప్రయోజనం ఏమిటో అని నిష్టూరపడింది. ఉన్నత ఉద్యోగులు. ప్రభుత్వంలో కార్యనిర్వాహక వర్గాలకు చెందిన వారుండగా రూ. లక్షల వేతనాలు, ఇతన అలవెన్సు చెల్లిస్తూ సలహాదారులు ఎందకని హైకోర్టు గతంలోనే ప్రభుత్వం ప్రశ్నించింది. కౌంటర్ దాఖలను కోరింది.



గురువారం సికిందరాబాద్‌లో భగ్గుమన్న ఆరంతస్తుల భవనం

# భగ్గుమన్న మాల్

### సికిందరాబాద్‌లోని 'డెక్కన్ స్పోర్ట్స్' దుకాణంలో భారీ అగ్నిప్రమాదం

### షార్ట్ సర్క్యూట్‌తో షోరూంలో మంటలు

### దొరకని ఇద్దరు వ్యక్తుల ఆచూకీ

**హైదరాబాద్, జనవరి 19,ప్రభాతవార్త:** సికింద్రాబాద్ రాంగోపాల్‌పేట పరిధిలోని ఓ షాపింగ్ మాల్‌లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. డెక్కన్ నైట్ వేర్ స్పోర్ట్స్ షోరూంలో గురువారం ఉదయం 11గం.ల సమయంలో షోరూం గోదాంలో జరిగిన షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆరు అంతస్తుల భవనంలో భారీ గా మంటలు వ్యాపించాయి. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 27ఫైరింజన్లతో రాత్రి సుమారు 9 గం.ల సమయంలో మంటలను అగ్నిమాపక సిబ్బంది శ్రమించి అదుపులోకి తీసుకు వచ్చారు. అర్ధరాత్రి వరకు పూర్తి స్థాయిలో మంటలు అదుపులోకి వచ్చే అవకాశం ఉంది. అయితే అగ్ని ప్రమాదానికి గురైన ఈ భవనాన్ని మంటలు అదుపులోకి వచ్చాక ప్రమాదం జరగకుండా ముందస్తుగా ≫2



# ఉద్యోగులకు ఏదీ 'బహుమానం'?

### తిరుమల బ్రహ్మోత్సవాలు ముగిసి నాలుగు నెలలు దాటినా తీసుకోని చర్యలు

### బోర్డు ఆమోదించినా అమలుకాని నిర్ణయం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రసిద్ధ హిందూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో పలురకాలుగా విధులు నిర్వహిస్తూ, భక్తులకు సేవలందిస్తున్న శాశ్వత ఉద్యోగులతో బాటు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు బ్రహ్మోత్సవాల బహుమానం కోసం ఎదురుచూస్తున్నారు. ఏడుకొండలస్వామి బ్రహ్మోత్సవాలు ముగిసి నాలుగునెలలపైగానే కావస్తున్నా బహుమానం అందలేదనే అంతర్మథనం చెందుతున్నారు. గత ఏడాది నవంబర్‌లో జరిగిన తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి సమావేశంలోనే ఉద్యోగులకు ప్రతి ఏడాది లాగే ఈసారి బ్రహ్మోత్సవ బహుమానం అందించేందుకు ఆమోదించింది.
తిరుమలకు రోజూ వచ్చే లక్షమంది వరకు భక్తులకు వసతి, దర్శనం, లడ్డూ ప్రసాదాలు, కల్యాణకట్ట , ఆరోగ్యవిభాగం, భద్రత వంటి ముఖ్య విభాగాల సిబ్బంది నాలుగువేల మంది వరకు ఉంటారు. అలాంటిది బ్రహ్మోత్సవాల రోజుల్లో అశేషసంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఇతోధికసేవలందించేందుకు రోజువారీగా 6వేలమంది వరకు ఉద్యోగులు, సిబ్బంది అవసరమవుతుంది. దీంతో తిరుపతిలోని పరిపాలన విభాగంలో పనిచేసే ఉద్యోగులను డిప్యూటేషన్‌పై తిరుమలకు తీసుకుంటారు. అలాగే పోలీసుశాఖ, ఆరోగ్య శాఖల నుంచి అదనపు సిబ్బంది సేవలందుతాయి. ఇలా టిటిడిలోనే తిరుమల, తిరుపతిలో పలు ఆలయాల్లో, విద్యాసంస్థల్లో, ఇతరత్రా అనుబంధ విభాగాల్లో వివిధ హోదాలలో పనిచేస్తున్న 7వేలమందివరకు శాశ్వత ఉద్యోగులకు 14వేల రూపాయలు నగదు, వీరికి చేదోడువాదోడుగా సేవలందిస్తున్న పలు కీలక విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు 14వేలమంది వరకు వారికి 6,850 రూపాయలు బహుమానంగా అందించేందుకు నిర్ణయించారు.
గత ఏడాది అక్టోబర్ 4వతేదీతో దేవదేవుడి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిశాయి. దాదాపు రెండేళ్ళ తరువాత గత ఏడాది సెప్టెంబర్‌నెలలో వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలై అక్టోబర్‌లో ముగిశాయి. తొమ్మిదిరోజులు పాటు జరిగిన బ్రహ్మోత్సవాల వాహనసేవల వీక్షణతోబాటు ఏడుకొండలవాడి మూలవిరాట్టు దర్శనంకోసం తరలి వచ్చిన భక్తులకు ఉద్యోగులు, సిబ్బంది సమన్వయంతో సంతృప్తికర సేవలందించిన విషయం విదితమే. తొమ్మిది రోజులు పాటు సుమారుగా 6లక్షల ≫2



గురువారం ఢిల్లీ కంటోన్మెంట్‌లోని ఆర్మీ క్యాంప్‌ను సందర్శించిన కేంద్రమంత్రి అజయ్‌భట్

# మహిళా రెజ్లర్లకు లైంగిక వేధింపులు

**న్యూఢిల్లీ, జనవరి 19:** రెజ్లింగ్ సమాఖ్య భారత చీఫ్, మరికొందరు కోచ్‌లు మహిళా క్రీడాకారులపట్ల అనుసరిస్తున్న లైంగిక వేధింపులపై మొదలయిన నిరసన తీవ్రస్థాయికి చేరింది. మీటూ ఉద్యమం స్థాయికి చేరింది. అయితే ఇందుకు సంబంధించిన క్రీడా మంత్రిత్వశాఖ మధ్యవర్తిత్వానికి మాజీ రెజ్లర్ ఒలింపియన్ బబితాఫోగాట్‌ను పంపించింది. ఖాక్సింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ ప్రస్తుతం బిజెపి ఎంపీగా ఉన్నారు. తనపై వచ్చిన ఆరోపణలు అన్నినిరాధారం అని కొట్టిపేసారు. తనపై చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలు అవాస్తవమని, అవన్నీ నిజమైన పక్షంలో తాను ఆత్మహత్యకైనాసైతం సిద్ధమేనని ప్రకటించారు. కుస్తీక్రీడాకారులతో తాను టచ్‌లోనే ఉన్నానని, బజరంగ్‌పూనియాతోకూడా తాను మాట్లాడినట్లు తెలిపారు.66 ఏళ్ల బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్‌పై మహిళా క్రీడాకారిణి తనను లైంగికప్రకోపాలకోసం వేధించారని తీవ్రస్వరంతో తనను ఆత్మహత్యకు పురికొల్పుతున్నారని ఆరోపించింది. 28 ఏళ్ల వినేష్ ఫోగాట్ సింగ్‌పై ఈ ఆరోపణలుచేసింది. సింగ్‌తోపాటు శిక్షకులు కూడా తమపట్ల అనుచితంగా వ్యవహరిస్తున్నారని, మహిళా కుస్తీక్రీడాకారులను లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్నారని, జాతీయ శిబిరాల్లో కోచ్‌లుసైతం ఇదే తీరులో వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. సుమారు 10నుంచి 20 మంది బాలికలకు జాతీయ శిబిరాల్లో ఇదేపరిస్థితి ఎదురవుతున్నదని, వీరంతా కూడా వచ్చి తనతో తమ బాధను వెళ్లగక్కారని అన్నారు. ఫోగాట్ మాట్లాడుతూ తాను ఇలాంటి వేధింపులు ఎప్పుడూ ఎదుర్కొనలేదని, కొందరు క్రీడాకారులు అయితే ఎంతో గొప్పకుటుంబాలనుంచి వచ్చినవారుకావడంతో వారి కుటుంబనేపథ్యం కారణంగా ముందుకురాలేకపోతున్నారని ఫోగాట్ చెప్పింది. కుస్తీ క్రీడ అనేది తమకు జీవనోపాధిగా మారిందని, తమను మమ్మల్ని కొనసాగనీయడంలేదని, ఇందులో ముందుకువెళ్లలేకపోతే చనిపోవడం ఒక్కటే తమకు మార్గమని ఫోగాట్ వెల్లడించింది. అయితే చనిపోయేముందు అయినా కొంత మంది వేదాలన్న ఉద్దేశ్యంతోనే తనపై జరిగిన వేధింపులు వివరిస్తున్నట్లు ఆమెచెప్పింది. సహా కుస్తీక్రీడాకారిణి ఒలింపిక్ రజతపతక విజేత సాక్షిమాలిక్‌కూడా నిరసనల్లో పాల్గొని ఈ ఆరోపణలతో ఏకీభవించింది. దేశం కోసం క్రీడాకారులు ఎంతోకష్టపడి పతకాలుతెస్తారని, సమాఖ్యమంత్రి తమకు ఏమీ సాయం చేయడంలేదని, తమను ఎప్పటికీ తమకిందనే ఉండేట్లు చూస్తున్నదని ఆరోపించారు. ఢిల్లీ మహిళాకమిషన్ ఛైర్‌పర్సన్ స్వాతి మలివాల్ ఈ ఆరోపణలపై క్రీడా మంత్రిత్వశాఖకు నోటీసులు జారీచేసింది. నగరపోలీసులు వెంటనే కేసునమోదుచేయాలని కోరారు.

# జూన్‌లోగా విద్యా ఖాళీల భర్తీ

>> సిద్ధం చేసి ఎన్ని నిధులు అవసరమో చెప్పాలన్నారు. కడపలో రానున్న ఆర్కిటెక్ విశ్వవిద్యాలయంపైన కూడా ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 19వ స్థానంలోను, ఎస్వీ విశ్వవిద్యాలయం 38వ స్థానంలో ఉన్నాయన్నారు. రాబోయే రెండేళ్లలో వీటి ర్యాంకులను అనుహ్యంగా వృద్ధి చేయాలన్నారు. అందుకు అనుగుణంగా కార్యచరణ చేపట్టాలన్నారు.ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో టాప్‌స్థానాల్లో ఉన్న విశ్వవిద్యాలయాల్లో పద్ధతులను అధ్యయనం చేయాలన్నారు.మౌలిక సదుపాయాలు, బోధనా పద్ధతులు, బోధనా సిబ్బంది తదితర అంశాల్లో తీసుకోవాల్సిన పద్ధతులపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతిభవున్న వారినే యూనివర్సిటీల్లో బోధనా సిబ్బందిగా నియమించాలన్నారు. ఇందుకు తగిన వర్కులు తీసుకోవాలన్నారు.రిక్రూట్‌మెంట్ కోసం పటిష్టమైన పద్ధతులను రూపొందించాలన్నారు. విదేశాల్లోని అత్యుత్తమ యూనివర్సిటీల పద్ధతులను,విధానాలను కూడా అధ్యయనం చేసి వాటిని మన యూనివర్సిటీల్లోకి తీసుకుని వచ్చే ప్రయత్నం చేయాలన్నారు.వారి పాఠ్య ప్రణాళికలను ఎక్కడ అనుసంధానం చేసుకోవడంపైనా దృష్టిని కేంద్రీకరించాలన్నారు. బోధనతోపాటు, కోర్సులకు సంబంధించి విదేశీ విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకోవాలన్నారు.ట్రిపుల్ ఐటీలపై సీఎం జగన్ ఇదే సమావేశంలో సమీక్షను నిర్వహిస్తూ రాష్ట్రంలోని ట్రిపుల్ ఐటీల్లో 22,946మంది విద్యార్థులున్నారన్నారు. శ్రీకాకుళం, ఒంగోలులో ట్రిపుల్ ఐటీల నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు.గత ప్రభుత్వ హయాంలో ట్రిపుల్ ఐటీలకు సంబంధించి రూ.180 కోట్లకు పైగా నిధులను మళ్లించారు. మళ్లీ ట్రిపుల్ ఐటీలు మెరుగు పడాలన్నారు. ఇప్పుడున్న మౌలిక సదుపాయాలను మరింత మెరుగు పర్చాలన్నారు.దీని కోసం ప్రత్యేకంగా ఒక కార్యచరణ అవసరమన్నారు. ట్రిపుల్ ఐటీల్లో మంచి బిజినెస్ కోర్సులను ప్రవేశపెట్టడంపై దృష్టి పెట్టాలన్నారు.ఈ కోర్సులు అత్యుత్తమంగా ఉండాలన్నారు.ఇంజినీరింగ్ కోర్సులనుకుడా మంచి నైపుణ్యం ఉన్న మానవవనరులను అందించే విధంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 11 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నాయన్నారు. కొత్తగా 16 మెడికల్ కాలేజీలను తీసుకుని వస్తున్నామన్నారు. దీని వలన మెడికల్ సీట్ల సంఖ్య గణనీయంగా పెరగబోతుందన్నారు.ఆ కాలేజీలను మెరుగ్గా నిర్వహించడానికి చక్కటి విధానాలు పాటించాలన్నారు. ఆ కాలేజీల్లో 70శాతం సీట్ల కన్వీనరు కోటాలోను, మిగిలిన 30శాతం సీట్లు పేమెంటు కోటాలో ఉండే విధంగా ఆలోచన చేయాలన్నారు. సీట్ల సంఖ్య పెరుగుతుండటంతో పేద విద్యార్థులకు మరిన్ని సీట్లు అందుబాటులోకి వస్తాయన్నారు. అంతేకాకుండా ప్రతికాలేజీ కూడా స్వయం సమృద్ధితో నడుస్తుందన్నారు.దీంతో నిర్వహణ ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు.విద్యావ్యవస్థ,ఆరోగ్య వ్యవస్థ బాగు పడాలని తపనతో రూ.వేల కోట్లతో ఖర్చు చేస్తున్నామన్నారు.అందుకోసం పెద్ద ఎత్తున నాడు,నేడు కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు. ఏయే పాఠశాలల్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారన్న దానిపై మ్యాపింగ్ చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలన్నీ అందమైన ఆకృతుల్లో ,రంగులతో ఆకర్షణీయంగా ఉండాలని.ఇవి మా బడులంటూ విద్యార్థులు గర్వపడే విధంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,విద్యాశాఖ సలహాదారులు శివారెడ్డి, ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి శ్యామలరావు, ప్రొఫెసర్ కెసిరెడ్డి, ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే బిజెపి ధ్యేయం

>>నిజామ్ పాలనలోని ప్రాంతంగా పరిగణించారు. బీదర్, బళ్లారి, కలబురగి, కొప్పల్, రాయ్‌చూర్, యాద్గిర్ ప్రాంతాలు వెనుకబడిన జిల్లాలుగా గుర్తించారు.ఈసందర్భంగానే మోదీ మాట్లాడుతూ బిజెపి ప్రాధాన్యతలు ఓటుబ్యాంకు కాకేరాదని, అభివృద్ధి ప్రాధాన్యతలే మేమున్నాం అన్నారు. ఏ ఒక్కజిల్లా వెనుకబడిన అభివృద్ధితోనూ వెనుకబడినట్లేనని మోదీ అన్నారు. స్పూర్తిదాయక జిల్లాల అభివృద్ధిపథకం కింద ప్రధానిమోదీ స్వయంగా పదజిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా ప్రకటించారు. వాటిలో యాద్గిర్ కూడా ఉందని పీఎం అన్నారు. సుపరిపాలనతోనే అభివృద్ధిసాధ్యం కోసనాగుతాయని, యాద్గిర్ నూరుశాతం వ్యాక్సినేషన్ జరిగిందని, పౌష్టికాహారలోపం తగ్గిందని, గ్రామాలకు రోడ్ల కనెక్టివిటీపెరిగిందన్నారు. టాప్ పది స్పూర్తిదాయక జిల్లాల్లో యాద్గిరికూడా నమోదయిందన్నారు. ఎన్నికలకు వస్తున్న కర్ణాటకలో తన పర్యటన నలను ప్రధానిమోదీ పెంచారు. గత వారంలోనే 12వతేదీ హుబ్బళ్లిలో జాతీయ యువజనోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సారి కూడా పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలుచేసారు. ఈసారి 224 సీట్లలో 150స్థానాలు గెలుచుకునే లక్ష్యంతో కర్ణాటక బిజెపిని మరింత ఉత్తేజపరుస్తున్నారు. కర్ణాటక గవర్నర్ తావర్‌చంద్ గెహ్లోత్, ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మయి, కేంద్ర మంత్రి భగవంత్ కూబా, రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యేలు పలువురు అధికారులు ఈకార్యక్రమంలోపాల్గొన్నారు.

# బయోమెట్రిక్ అప్‌డేట్

>>ఏవైనా తప్పులు దొర్లితే నేటి నుంచి అప్‌డేట్ చేసుకోవచ్చని ప్రభుత్వం ప్రకటించింది. జనవరి19, 20, 21, 23, 24 తేదీల్లో వరుసగా ఐదు రోజుల పాటు ఆధార్ అప్‌డేట్ చేయనున్నారు.ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని సచివాలయాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్లు ఏపీ సర్కారు వెల్లడించింది.అనంతరం మళ్ళీ ఫిబ్రవరి7 నుంచి 10వ తేది వరకు నాలుగు రోజులపాటు రెండో విడత క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిసింది.




# టిటిడిలో విద్యుత్ ఆదా చర్యలు

## వందపంపుసెట్లు స్థానంలో కొత్తవి : టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ టిటిడిలో విద్యుత్ ఆదా చర్యలు చేపట్టాలని ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆదేశించారు. విద్యుత్ ఆదా చర్యల్లో భాగంగా అన్ని విభాగాల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నూతన పరికరాలను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. ఎపిఎస్ఇసిఎం సంస్థ ఎస్కో తరహాలో టిటిడిలోని తాగునీటి పంపింగ్ స్టేషన్‌లలో వున్న వంద మోటార్లను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయనుందన్నారు. నెడ్‌క్యాప్ సంస్థ ఆధ్వర్యంలో టిటిడిలో అన్నప్రసాదాల తయారీకి సోలార్ సిస్టమ్ కుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఈ విధానంద్వారా వంటగ్యాస్ ఆదా అవుతుందన్నారు. ఈ సమావేశంలో టిటిడి సిఇ నాగేశ్వరరావు, ఎపిఎస్ఇసిఎం సిఇఒ చంద్రశేఖర్‌రెడ్డి, నెడ్‌క్యాప్ జిఎం జగదీశ్వర్‌రెడ్డి, ఏరియామేనేజర్ ఆంజనేయలురెడ్డి, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డి, వాటర్‌వర్క్స్ ఇఇ శ్రీహరి పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులు

>> హక్కును హరిస్తున్నారన్నారు.వారికి పెన్షన్‌ను ఆపకూడదన్నారు.అది రాజ్యాంగ విరుద్ధమన్నారు. దీనిపై న్యాయపోరాటానికి దిగవచ్చునన్నారు. ఉద్యోగులకు వేతనాలను ప్రతి నెలా మొదటి తేదినే ఇవ్వాలని ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలను రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో చెల్లించడం లేదని ఫిర్యాదు చేసారన్నారు. ఉద్యోగుల అనుమతి లేకుండా జీపీఎస్‌ను విత్‌డ్రా చేసారన్నారు.90వేల మంది ఉద్యోగుల ఖాతాలనుంచి డబ్బులు తీసుకున్నారన్నారు. మేం ప్రశ్నిస్తే సాంకేతిక సమస్య వల్ల జరిగిందని అధికారులు చెబుతున్నార వారు ఆరోపించారు,.అనంతరం రాజ్ భవన్ వెలుపల ఉద్యోగుల సంఘం నాయకులు సూర్యనారాయణ, ఆస్కారరావులు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలతో ఉద్యోగులు,పెన్షనర్ల జీవితాలు చిత్రమవుతున్నాయన్నారు,గవర్నర్‌ను కలిసి తమ సమస్యలు వివరించామన్నారు.ఆయన వాటి పట్ల సానుకూల రీతిలో స్పందించారు. న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఉద్యోగ సంఘాల నేతలతో ప్రభుత్వ అవమానకర రీతిలో వ్యవహరిస్తోంది.మేమేమీ గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదు,రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులను సమాయత్తం చేస్తామన్నారు.ఏప్రిల్ నుంచి రాష్ట్ర కౌన్సిల్ నిర్ణయంప్రకారం ఆందోళన చేపడతామన్నారు. ఆర్థిక శాఖ అధికారులు,మంత్రి వర్గ ఉప సంఘానికి సమస్యలు చెప్పామన్నారు,వారు స్పందించకపోవడం వల్లే గత్యంతరం లేని పరిస్థితుల్లో గవర్నర్‌ను కలిసి అన్ని సమస్యలు చెప్పుకున్నామన్నారు.

## వారం - వర్జ్యం

**20-1-2023 శుక్రవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తె ఉత్తరాషాఢ
త్రయోదశి ఉ.07-42; త.చతుర్దశి తె.05-31
మూల ఉ.11-04;
వర్జ్యం ఉ.09-34 ల 11-04
తి.వర్జ్యం రా.08-03 ల 09-32
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** ప్రారంభించిన పనులు వాయిదా. ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది.

**వృషభం:** ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది. కుటుంబ ఖర్చులధికం.

**మిథునం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. శుభ వార్తలు వింటారు.

**కర్కాటకం:** వృధా ఖర్చులుంటాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**సింహం:** కుటుంబంలో మనస్పర్థలుంటాయి.వృత్తి కళాకారులకు బాగుంటుంది.

**కన్య:** క్రీడాకారులకు సన్మాన యోగం. హోల్ సేల్ వ్యాపారులకు లాభాలధికం.

**తుల:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**వృశ్చికం:** కుటుంబ వివాదాలు తీరుతాయి. వ్యవసాయ భూమి కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** ప్రయాణం లాభిస్తుంది. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**మకరం:** వృద్ధుల ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. సామాన్య ధన లాభం.

**కుంభం:** శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు. భూ వివాదాలు తీరుతాయి.

**మీనం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సామాన్యం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# భగ్గుమన్న మాల్

>> కూల్చేందుకు సైతం అధికార యంత్రాంగం సన్నద్ధమైంది. అగ్ని ప్రమాదంతో రాంగోపాల్‌పేట ప్రాంతం అంతా దట్టమైన పొగతో నిండిపోయింది.సమాచారం అందుకున్న అగ్ని మాపక శాఖ అధికారులు మొత్తం 27 ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకు వచ్చాయి.ఈ అయిదు అంతస్తుల భవనం పెంట్ హౌజ్ లో డెక్కన్ నైట్‌వేర్ పేరుతో క్రీడా సామా గ్రి,బట్టల దుకాణం నిర్వహిస్తున్నారు.ఈభవనంలోనే మంటలు వ్యాపించాయి.సెల్లార్‌లోని కార్ డెకార్స్ గోదాంలో పొగలు వ్యాపించాయి.క్రమ క్రమంగా మంటలు చెలరేగాయి.భారీగా వచ్చిన మంటలు అయిదు అంతస్తుల భవనంతో పాటు పెంట్ హౌజ్ కు విస్తరించాయి.సమీపంలోని మరో నాలుగు భవనాలకు కూడా మంటలు వ్యాపించాయి. దీంతో ఈ ప్రాంతం అంతా భయంకరంగా మారింది.సమీపంలోని భవనం పైన చిక్కుకున్న కొందరిని అగ్ని మాపక సిబ్బంది బయటకు తీసుకు వచ్చారు.అయితే మంటలు వ్యాపించిన భవనంలో ఇద్దరు ఉన్నట్లుగా స్థానికులు అధికారులకు సమాచారం ఇస్తున్నారు.అయితే మంటలతో పాటు పొగలు దట్టంగా వ్యాపించడంతో అగ్ని ప్రమాదం జరిగిన భవనం వద్ద సహాయక చర్యలకు కొంత అంతరాయంగా మారింది.ముందుగా ఆరు ఫైరింజన్లతో అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకుని మంటలను ఆర్పేందుకు అగ్ని మాపక శాఖ అధికారుల చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.మంటల ఉదృతి ఎక్కువగా ఉండటంతో పాటు భవనంలో నుంచి పేలుడు శబ్దాలు వస్తుండటంతో సమీపంలో నివసించే వారు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.ఈ సంఘటనతో మినిస్టర్ రోడ్డు మార్గంలో అధికారుల వాహనాల రాకపోకలను సైతం నిలిపి వేసారు.విద్యుత్ సరఫరాను సైతం నిలిపి వేసారు.భవనం సమీపంలోకి ఎవరూ రాకుండా బ్యారికేడ్లు ఏర్పాటు చేసారు.ఈ భవనానికి అతి సమీపంలో ఉన్న కాచిబౌలి బస్తీలోని నివాసాల్లో గ్యాస్ సిలెండర్లను తరలించడంతో పాటు బస్తీ వాసులను సైతం అక్కడి నుంచి ఖాళీ చేయించారు.సహాయక చర్యలను అగ్నిమాపక శాఖ తో పాటు డిఆర్ఎఫ్,జీహెచ్ఎంసీ,పోలీస్,రెవెన్యూ అధికారులు పర్యవేక్షిస్తున్నారు.ఈ ఘటనపై ఇప్పటికే రాంగోపాల్‌పేట పోలీసులు కేసు నమోదు చేసారు.సంఘటన ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్న ఇద్దరు అగ్ని మాపక సిబ్బంది దట్టమైన పొగ కారణంగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.వారిని హుటా హుటిన సమీపంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఉదయం గం 11ల ప్రాంతంలో ప్రారంభమైన అగ్ని కీలలు రాత్రి గం 9ల వరకు అదుపులోకి వచ్చాయి.

**ఈ ఘటనపై విచారణ జరిపిస్తాం...హోంమంత్రి మహమూద్ ఆలీ...**

భారీ అగ్ని ప్రమాదం సంభవించిన భవనాన్ని హోంమంత్రి మహమూద్ ఆలీ గురువారం సాయంత్రం సందర్శించారు.అక్కడికి చేరుకున్నాక పరిస్థితిని సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంటలు అదుపులోకి వచ్చిన తరువాత ఈ ఘటనపై విచారణ జరిపిస్తాం అని అన్నారు.మంటలు వ్యాపించకుండా రక్షణ చర్యలు తీసుకుంటున్నారని,అన్నారు.మంటలు 80శాతం అదుపులోకి వచ్చాయని, మరికొద్ది సేపటిలో మంటలు పూర్తిస్థాయిలో అదుపులోకి వచ్చే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు.ప్లాస్టిక్ వస్తువులు,రసాయనాల వల్లే మంటలు వచ్చాయన్నారు.ఇద్దరి ఆచూకి మాత్రం తెలియడం లేదన్నారు.ఇప్పటి వరకు అగ్ని ప్రమాదంలో ఎవరూ చనిపోలేదని హోంమంత్రి మహమూద్ ఆలీ అన్నారు.

**ఇళ్ల మధ్య గోదాంలు,పరిశ్రమల వల్లే ఇలాంటి ఘటనలు.**

అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సహాయక చర్యలను సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల మధ్య గోదాంలు,పరిశ్రమలు ఉండటం వల్ల ఇలాంటి భారీ ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతుందన్నారు.ఈ ప్రమాదంలో ఇప్పటి వరకూ ఎవరూ గాయపడలేదన్నారు.భవనంపై చిక్కుకున్న ఐదుగురిని సిబ్బంది సురక్షితంగా కాపాడారని చెప్పారు.దుకాణం లోపల ఇద్దరు చిక్కుకుని ఉన్నట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని,వారిద్దరి ఆచూకి కోసం చూస్తున్నామన్నారు.సమీపంలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు.గత ప్రభుత్వాలు అవగాహనా లోపం వల్లే ఇలా నివాసాల మధ్య గోదాములు,పరిశ్రమలు వచ్చాయని ఇది (30,సంవత్సరాలు)నుంచి అలాగే కొనసాగుతుందన్నారు.ఇలాంటి ఘటనలు చోటు చేసుకున్న సమయంలో ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉంటుందన్నారు.

# ఏదీ 'బహుమానం'?

>>మంది వరకు భక్తులు వెంకన్నను దర్శించుకుని, వాహనసేవలు వీక్షించారు. భక్తులు కానుకల రూపంలో సమర్పించిన హుండీ ఆదాయం కూడా దాదాపు 22కోట్ల రూపా యలు చేకూరింది. 2.50లక్షలమంది భక్తులు తలనీలాలు సమర్పిం చారు. ఇంతమందికీ ఆలయంతో బాటు ఆలయ మాఢ వీధుల్లో, తిరుపతి అలిపిరి వద్ద ఎక్కడా అసౌకర్యం కలగకుండా సేవలందించడంలో టిటిడి ఉద్యోగుల కృషి అభినందనీయం. ఈ స్థాయిలో భక్తులకు సేవలందించడంలో ఉద్యోగుల పనితీరు అభినందనీయమని కూడా అటు పాలకమండలి ఇటు అధికారులు పేర్కొన్నారు. సహజంగానే ప్రతి ఏడాది బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత విడతల వారీగా డిసెంబర్, జనవరి మాసాల రెగ్యులర్ వేతనంతో బాటు బ్రహ్మోత్సవ బహుమానం కూడా అదనంగా విడుదలయ్యేది. అయితే ఇప్పుడు వెంకన్న ఆదాయం కూడా భారీగానే పెరిగింది. గత ఏడాది ఆరేడునెలల ఆదాయమే సుమారు 1,200కోట్ల రూపాయల వరకు లభించింది. ఇలాంటపుడు బ్రహ్మోత్సవ బహుమానం జనవరినెల వేతనంతో అయినా కలిపి విడుదల చేస్తే ఫిబ్రవరి మాసంలో అందుకునే వీలుంటుందనేది ఉద్యోగుల ఆశలు. ఈ విషయంగా ఇప్పటికే టిటిడి ఉద్యోగుల సంఘాల ఐక్యకార్యాచరణ సంఘం నాయకులు టిటిడి ఉన్నతాధికారులను కలిసి విజ్ఞప్తి చేశారు. అందరి ఆశలు బ్రహ్మోత్సవ బహుమానంపైనే ఉండటంతో టిటిడి పెద్దల స్పందన కోసం ఎదురుచూస్తున్నారు.

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 67.17 కోట్లు
మరణాలు-67.32 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 134
మరణాలు -0

**తెలంగాణలో**
తాజా కేసులు- 3
మృతులు -0

## SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:19/01/23

DAY - SINGAM SERIES Dr No:170
1st Prize Rs.100000/- 149367
2nd Prize Rs.7000/- 18245
3rd Prize Rs.3500/-
07254 22493 31175 33668 37006
39777 59090 63399 78683 88071
4th Prize Rs.200/-
1560 1898 3470 3803 5286 7408 7703
7716 8391 9839
5th Prize Rs.100/-
0524 0955 1555 4353 4522 4648 5598
6422 7639 8241
6th Prize Rs.50/-
0017 1987 2776 4134 5792 7661 9153
0473 1998 2819 4163 6085 7718 9243
0665 2092 2921 4167 6118 7794 9335
0690 2157 2970 4238 6169 7841 9562
0829 2159 3111 4295 6245 7883 9593
0832 2169 3231 4427 6458 7996 9613
0854 2193 3364 4481 6549 8064 9679
1295 2243 3378 4629 6648 8274 9836
1404 2292 3573 4982 6714 8368 9850
1762 2337 3629 5181 7061 8415 9873
1765 2344 3800 5207 7078 8725
1825 2456 3840 5281 7188 8740
1863 2516 3945 5330 7248 8861
1869 2619 3954 5345 7480 8932
1978 2633 4073 5428 7658 8981

DAY - KUIL SERIES Dr No:170
1st Prize Rs.100000/- 276734
2nd Prize Rs.7000/- 61093
3rd Prize Rs.3500/-
21763 48734 53565 66886 74786
83235 83988 85929 87400 92473
4th Prize Rs.200/-
0113 0697 2335 4058 4229 4962 5235
5893 6044 9796
5th Prize Rs.100/-
0425 0544 4377 4517 5267 5293 5558
8716 8718 9030
6th Prize Rs.50/-
0121 1354 2880 5207 6425 7941 8958
0139 1687 2951 5223 6942 7944 9023
0148 1758 3035 5279 6959 7987 9115
0158 1804 3290 5303 7028 8012 9211
0250 1896 3398 5485 7168 8085 9323
0256 1917 3703 5507 7285 8091 9566
0290 2022 3772 5623 7310 8095 9822
0521 2097 3925 5655 7312 8158 9854
0657 2135 3931 5810 7354 8185 9953
0751 2160 4038 5873 7439 8186 9996
0849 2450 4501 5966 7654 8452
0854 2498 4594 6004 7741 8577
0948 2660 4655 6079 7851 8849
1206 2748 4893 6091 7870 8866
1240 2837 4947 6189 7894 8887

## ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:19/01/23

DAY - ROSA SERIES Dr No:170
1st Prize Rs.100000/- 834495
2nd Prize Rs.7000/- 91866
3rd Prize Rs.3500/-
11087 27362 33648 38059 49267
53329 81830 89830 92074 96937
4th Prize Rs.200/-
0240 0625 1791 2505 2703 4115 4443
4679 5270 5678
5th Prize Rs.100/-
0808 1551 1872 2891 3969 4619 5771
7603 8642 9986
6th Prize Rs.50/-
0028 1605 2683 4299 6131 7865 9461
0068 1612 2893 4366 6159 7886 9489
0158 1628 2928 4597 6431 7890 9503
0186 1658 2940 4783 6489 7954 9506
0187 1718 3031 4835 6494 8024 9668
0212 1939 3046 4855 6720 8186 9675
0452 1944 3140 5372 6764 8514 9850
0530 1949 3221 5381 7089 8674 9863
0782 2123 3527 5426 7274 8832 9870
0789 2288 4035 5610 7419 8917 9954
0897 2304 4120 5611 7446 8935
0987 2458 4189 5827 7452 9030
1248 2459 4256 5858 7548 9255
1305 2525 4286 6091 7686 9305
1558 2602 4288 6102 7774 9335

DAY - DEER SERIES Dr No:170
1st Prize Rs.100000/- 653529
2nd Prize Rs.7000/- 43815
3rd Prize Rs.3500/-
18440 21375 28437 50137 55150
71523 79294 83725 87909 88828
4th Prize Rs.200/-
0132 1444 2738 2768 3017 3948 4273
5422 8218 9168
5th Prize Rs.100/-
0001 0240 2318 3871 6383 6696 7698
8026 8696 9381
6th Prize Rs.50/-
0196 1536 2923 4161 6529 7328 9137
0328 1798 2982 4341 6676 7357 9181
0352 1911 2996 4393 6684 7367 9190
0514 2007 3000 4797 6723 7405 9405
0617 2102 3182 4873 6768 7621 9446
0626 2117 3349 4974 6770 7642 9501
0953 2198 3470 5615 6801 7712 9686
0981 2277 3513 6002 6840 7761 9883
1000 2501 3574 6014 6860 7839 9910
1119 2514 3657 6050 6898 7990 9941
1252 2555 3716 6154 6948 8530
1321 2571 3735 6218 7026 8764
1362 2724 3907 6221 7203 8808
1390 2760 3976 6311 7207 9117
1448 2919 4153 6327 7234 9119

## THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:19/01/23

DAY - THANGAM SERIES Dr No:170
1st Prize Rs.100000/- 882146
2nd Prize Rs.7000/- 19941
3rd Prize Rs.3500/-
07796 15395 15947 32994 33438
37910 47782 61996 66191 91244
4th Prize Rs.200/-
0892 1024 1428 2089 2814 5360 5829
9582 9640 9663
5th Prize Rs.100/-
0206 0836 3528 6192 6339 6591 8152
8297 8558 8851
6th Prize Rs.50/-
0371 1909 3482 4804 5869 7358 8910
0388 2014 3508 4992 5977 7480 9246
0394 2017 3614 5095 5990 7648 9280
0418 2024 3731 5127 6198 7669 9323
0591 2098 3744 5179 6234 7676 9398
0598 2469 3853 5405 6257 7699 9549
0765 2493 3887 5413 6530 7734 9683
0909 2628 4128 5460 6538 7871 9879
1139 2767 4314 5472 6559 7924 9882
1230 2854 4383 5515 6653 7981 9962
1259 3081 4480 5567 6763 8350
1408 3162 4599 5576 6852 8601
1524 3235 4623 5748 6911 8692
1569 3278 4765 5795 7039 8743
1587 3389 4792 5826 7317 8834

DAY - VAIRAM SERIES Dr No:29
1st Prize Rs.50000/- 523472
2nd Prize Rs.7000/- 70055
3rd Prize Rs.3500/-
09423 28595 38682 48695 55165
61490 65688 73563 84871 88740
4th Prize Rs.200/-
0190 0452 2653 4289 6052 6542 6649
7451 8346 9035
5th Prize Rs.100/-
0000 0329 0851 1419 2860 3812 3821
8170 8987 9575
6th Prize Rs.50/-
0056 1832 3360 5105 6116 7521 9201
0145 1890 3405 5346 6199 7936 9305
0449 1931 3426 5476 6374 7939 9326
0457 1984 3441 5510 6389 8102 9335
0532 2020 3445 5520 6507 8228 9351
0547 2062 3450 5564 6648 8300 9670
0569 2484 3741 5567 6738 8311 9707
0925 2774 3791 5742 6791 8334 9782
0949 2810 4323 5792 6884 8655 9836
1015 2843 4497 5859 7019 8657 9913
1181 2929 4800 5885 7064 8674
1223 3167 4802 5929 7148 8697
1321 3254 5069 5964 7241 8754
1334 3309 5088 6076 7275 8879
1773 3355 5101 6106 7339 8887

## NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:19/01/23

DAY - NALLANERAM SERIES Dr No:170
1st Prize Rs.50000/- 138752
2nd Prize Rs.7000/- 08238
3rd Prize Rs.3500/-
02454 13481 26982 29509 39789
45843 51543 55976 62402 89661
4th Prize Rs.200/-
0812 2358 2525 3199 4079 4092 5015
7961 8709 8815
5th Prize Rs.100/-
0064 3367 5105 5504 5913 6379 7374
7814 9528 9810
6th Prize Rs.50/-
0014 1861 3462 4787 5785 7838 9048
0329 1876 3526 4850 5827 7886 9136
0684 1902 3646 4860 6028 7918 9269
0773 2035 3665 4872 6527 7980 9364
0805 2047 3688 4882 6805 8078 9370
0961 2145 3713 4897 6835 8156 9401
0989 2167 3876 4950 6864 8176 9493
1170 2234 4023 4955 6918 8199 9545
1192 2703 4075 5224 6967 8205 9722
1414 2861 4171 5333 7063 8575 9990
1569 2943 4306 5342 7204 8744
1613 3007 4347 5384 7407 8882
1615 3083 4599 5480 7611 8936
1682 3214 4631 5532 7688 8939
1806 3426 4691 5657 7786 8944

DAY - MANI SERIES Dr No:29
1st Prize Rs.50000/- 652867
2nd Prize Rs.7000/- 56710
3rd Prize Rs.3500/-
29178 34176 34716 44784 46827
50495 51308 54645 57118 63007
4th Prize Rs.200/-
1632 1828 2092 4369 4876 6413 8250
9217 9294 9415
5th Prize Rs.100/-
0004 1656 1722 2294 2968 3277 6160
8606 8789 8998
6th Prize Rs.50/-
0019 1603 3046 4607 6374 7711 8950
0081 1730 3274 4713 6683 7910 9127
0099 1759 3275 4883 6874 7929 9181
0117 1791 3317 4899 6940 7972 9225
0241 1803 3401 4911 6967 8084 9329
0465 1849 3460 5026 6975 8145 9338
0554 1882 3490 5104 7006 8252 9601
0627 1958 3577 5296 7060 8363 9646
0707 2241 3708 5337 7071 8382 9743
1162 2476 3838 5543 7196 8568 9930
1233 2641 4000 5611 7401 8693
1246 2826 4079 5800 7424 8702
1322 2859 4239 5907 7531 8779
1407 3002 4415 6182 7547 8867
1579 3030 4419 6292 7601 8877

## KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:19/01/23

DAY - KUMARAN SERIES Dr No:170
1st Prize Rs.50000/- 435935
2nd Prize Rs.7000/- 25747
3rd Prize Rs.3500/-
16663 21735 24114 40034 47679
52575 59060 68364 68538 91826
4th Prize Rs.200/-
0711 1051 1055 1887 4353 5913 7750
9045 9281 9837
5th Prize Rs.100/-
1653 2129 2944 3235 3433 5900 6754
7383 9562 9901
6th Prize Rs.50/-
0041 1480 2747 4132 5636 7640 8909
0160 1694 2763 4203 5860 7677 9094
0254 1700 2802 4352 5979 7723 9177
0281 1778 3135 4486 5988 7770 9251
0484 1834 3279 4494 6182 7840 9306
0563 1892 3329 4509 6324 8016 9589
0569 1998 3344 4673 6486 8043 9685
0653 2034 3365 4790 6611 8110 9695
1026 2156 3509 4861 6739 8259 9723
1046 2180 3876 4869 7320 8302 9992
1052 2304 3910 5152 7426 8343
1137 2348 3994 5338 7455 8426
1145 2469 4055 5436 7456 8768
1437 2701 4064 5457 7532 8808
1478 2740 4102 5590 7639 8907

DAY - VISHNU SERIES Dr No:170
1st Prize Rs.50000/- 334889
2nd Prize Rs.7000/- 54490
3rd Prize Rs.3500/-
15862 21745 22362 27462 30817
37671 49371 59896 76949 98352
4th Prize Rs.200/-
1596 3314 3885 4206 6035 6588 6671
6912 7059 7954
5th Prize Rs.100/-
0642 1149 1541 1657 1827 2471 2957
6523 8009 8915
6th Prize Rs.50/-
0044 1619 2669 4228 5946 7092 8919
0308 1667 2806 4342 5957 7121 9113
0385 1693 2843 4453 5971 7703 9120
0608 1806 2856 4671 6143 7769 9184
0640 1956 2919 4726 6160 7772 9260
0664 1992 3222 4730 6183 7878 9273
0711 2039 3262 4751 6229 7879 9447
0956 2052 3614 4756 6252 8287 9641
0992 2169 3635 4766 6333 8423 9682
1054 2259 3671 4820 6596 8446 9959
1216 2291 3821 5012 6725 8456
1320 2295 3895 5109 6755 8610
1344 2321 3946 5559 6821 8627
1580 2394 3965 5607 7012 8801
1611 2510 4023 5746 7023 8838

## SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:19/01/23

SWARNALAXMI SERIES Dr No:170
1st Prize Rs.50000/- 831528
2nd Prize Rs.7000/- 64218
3rd Prize Rs.3500/-
18606 29414 31205 31932 53328
64543 75200 75747 86905 97249
4th Prize Rs.200/-
0777 1606 3496 3781 4910 6539 6807
8259 8426 8721
5th Prize Rs.100/-
0054 1071 1831 4117 4213 4879 6168
7467 8428 9188
6th Prize Rs.50/-
0000 1866 3186 4319 5981 7290 8882
0052 2034 3191 4327 6127 7327 8916
0209 2145 3239 4392 6148 7349 9036
0250 2303 3358 4423 6181 7540 9075
0343 2332 3396 4612 6198 7614 9103
0377 2362 3478 5010 6324 7735 9381
0540 2396 3635 5057 6331 7983 9684
0560 2470 3669 5176 6538 8016 9727
0656 2631 3687 5210 6787 8403 9849
0679 2734 3730 5400 6887 8491 9951
0712 2760 3963 5468 6899 8777
0713 2832 3977 5582 6973 8778
0785 2896 4074 5635 7111 8817
1492 3016 4077 5738 7122 8851
1510 3046 4113 5961 7143 8877

DAY - LION SERIES Dr No:29
1st Prize Rs.50000/- 728905
2nd Prize Rs.7000/- 41193
3rd Prize Rs.3500/-
17624 28293 39387 41738 52640
63145 63414 74809 85419 96207
4th Prize Rs.200/-
0735 1460 3344 3403 4359 4748 4793
7329 7503 9877
5th Prize Rs.100/-
1007 2350 3474 4779 5646 6454 6474
6785 8444 8727
6th Prize Rs.50/-
0080 2113 3950 5254 6055 7915 9023
0270 2396 3953 5356 6416 7960 9048
0360 2598 4011 5398 6583 7970 9139
0381 2620 4019 5483 6642 7997 9259
0450 2799 4093 5532 6693 8186 9360
0506 2891 4193 5620 6773 8242 9635
0574 2917 4195 5652 6877 8307 9731
0883 3030 4263 5723 6881 8362 9780
0992 3043 4547 5810 6887 8410 9825
1198 3087 4707 5826 7011 8478 9900
1309 3326 4762 5841 7054 8491
1470 3532 4947 5845 7074 8632
1542 3659 5103 5869 7400 8713
1809 3782 5152 5893 7498 8859
1877 3788 5221 5982 7834 8940

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో
# ఎస్ఆర్ఎం రన్నర్స్




**మంగళగిరి, జనవరి 19, ప్రభాతవార్త :** తెలంగాణాలోని ఖమ్మం పట్టణంలో ఈనెల 13నుంచి 18వరకు యూనివర్సిటీ విద్యార్థులకు జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో ఏపి ఎస్ఆర్ఎం బాలుర జట్టు రన్నర్స్‌గా నిలిచింది. సెమీ ఫైనల్స్‌లో ఖమ్మం జట్టుపై 3-2 పాయింట్ల తేడాతో విజయం సాధించిన ఏపి ఎస్ఆర్ఎం జట్టు ఫైనల్లో సర్వీసెస్ జట్టుతో తలపడి 5పాయింట్ల తేడాతో ఓటమి పాలై ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ ట్రోఫిని దక్కించుకుంది. రెండు రాష్ట్రాలకు చెందిన 42టీములు పోటీల్లో పాల్గొనగా ఎస్ఆర్ఎం జట్టు ఆడిన ప్రతి మ్యాచ్ లోను ఆధిక్యతను కనబర్చింది. జట్టు కెప్టెన్ గణేష్ సారధ్యంలో క్రీడాకారులు జ్ఞానసాయి కిరణ్, వివేక్, భరద్వాజ్, యశ్వంత్, భువనేష్ లు చాకచక్యంగా ఆడి జట్టును విజయపంధాన నడిపించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల బృందానికి నేతృత్వం వహించిన యూనివర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ విజయకుమార్ ఉపాధ్యాయ, మేనేజర్ అబ్దుల్ మోమిన్ ను క్రీడాకారులను యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ ఆరోరా, రిజిస్ట్రార్ ప్రేమ్ కుమార్‌లు అభినందించారు.

## సంక్రాంతికి అత్యధిక ఆదాయం సాధించిన జగ్గయ్యపేట ఆర్టీసి డిపో

**జగ్గయ్యపేట, జనవరి 19, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ఏపిఎస్ ఆర్టీసి బస్‌డిపో సంక్రాంతి పండుగ సందర్భంగా రూ.19 లక్షల ఆదాయం గడించినట్లు డిపో మేనేజర్ ఎంవి ప్రసాదు శుక్రవారం వెల్లడించారు. డిపో నుండి 34 స్పెషల్ బస్సులను జగ్గయ్యపేట నుండి హైదరాబాద్‌కు, హైదరాబాద్ నుండి జగ్గయ్యపేటకు నడుపటం ద్వారా రూ.5.75 లక్షల ఆదాయం వచ్చిందని, కేవలం బుధవారం డిపో అత్యధికంగా రూ.15.46 లక్షలు సంపాదించటం జరిగిందన్నారు. ఖమ్మంకు ఏర్పాటుచేసిన 15 బస్సుల ఆదాయంతో మొత్తం రూ.19 లక్షలు వచ్చిందని, జగ్గయ్యపేట డిపో చరిత్రలో ఇది కొత్త రికార్డని పేర్కొన్నారు. ఈసందర్భంగా పట్టుదలతో విధులు నిర్వర్తించిన సిబ్బందిని ఆయన అభినందించారు.

## పంచాయత్ సమావేశాలకు
# రాష్ట్ర ప్రతినిధిబృందం

**జగ్గయ్యపేట, జనవరి 19, ప్రభాతవార్త :** అఖిలభారత్ పంచాయితీ పరిషత్ ఈనెల 20, 21వ తేదీల్లో పాట్నాలో జరుపతలబెట్టిన జాతీయస్థాయి కౌన్సిల్ సమావేశాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయితీ పరిషత్ ప్రతినిధి బృందం శుక్రవారం తరలివెళ్ళింది. అఖిలభారత పంచాయితీ పరిషత్ న్యూఢిల్లీ సెక్రటరీ జనరల్ ఎస్ఎస్ విజయమిశ్రా ఆహ్వానం మేరకు ఏపి పంచాయితీ రాజ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తపు మునిరెడ్డి పాట్నా చేరుకున్నారు.
ఈసందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతానికి చెందిన రాష్ట్ర ఉపాధ్యక్షులు ముల్లంగి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఏపిలోని స్థానిక సంస్థల సమస్యలపై చర్చించి సలహాలు స్వీకరించి నిధులు, విధులు, హక్కుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి గ్రామ పంచాయితీలను బలోపేతం చేయటమే లక్ష్యంగా ఈసమావేశాలు జరుపుతున్నట్లు వివరించారు.

## జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల
# పోస్టర్ల ఆవిష్కరణ




గరికపాడు చెక్‌పోస్టు వద్ద జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**జగ్గయ్యపేట, జనవరి 19, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల పరిధిలోని విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై గరికపాడు చెక్‌పోస్టు వద్ద గురువారం 34వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణలో చెక్‌పోస్టు ఇన్‌ఛార్జి శేఖర్, ఎంవిఐ బండారు చల్లారావు, ఏఎంవిఐ, హోమ్‌గార్డు రామకృష్ణ పాల్గొన్నారు. ఈసందర్భంగా డ్రైవర్లకు ఏర్పాటు చేసిన సదస్సులో చెక్‌పోస్టు అధికారి శేఖర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒకర్రూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనం నడుపరాదని, అతి వేగం ప్రమాదకరమని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ, హెల్మెట్ ధరించకుండా ద్విచక్రవాహనాలను నడుపకూడదని, కార్లలో ప్రయాణించేప్పుడు తప్పనిసరిగా సీటుబెల్ట్ ధరించాలని వాహన చోదకులకు సూచనలిచ్చారు. కాగా రోడ్డు భద్రతా వారోత్సవాల్లో జగ్గయ్యపేట సిఐ అడపా నాగమురళి, జగ్గయ్యపేట ఎస్ఐ బి వెంకట రామరావు కూడా పాల్గొని పోస్టర్లను విడుదలచేశారు.

## గణతంత్ర దినోత్సవాలు తిలకించేందుకు
# కేవలం 45 వేల మందికి అనుమతి



**న్యూఢిల్లీ, జనవరి 19:** గణతంత్ర దినోత్సవాలకు గాను ఈ ఏడాది సందర్శకుల్లో భారీ కోతను విధించారు. ప్రభుత్వం ఈసారి కేవలం 45 వేలమందిని మాత్రమే వీక్షించేందుకు అనుమతించింది. కొవిడ్‌కుముందు 1.25 లక్షలమంది వరకూ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానించేవారు. కరోనా తీవ్రస్థాయిలో ఉన్న సమయంలో కేవలం 25 వేలమంది మాత్రమే వచ్చారు. కర్తవ్యపథ్‌ను సందర్శకులకోసం ఉచితంగా అనుమతిస్తారు. ఆరోజు మొత్తం సందర్శకులు రావచ్చు. కొత్త సీటింగ్ ఏర్పాట్లుకూడా ఉన్నాయని జాయింట్ సెక్రటరీరాజేశ్ రంజన్ తెలిపారు. 45వేల సీట్లలో 32 వేలసీట్లు ప్రజలకే కేటాయించినట్లు తెలిపారు. ఈసారి ప్రజల భాగస్వామ్యం ఉండాలన్న లక్ష్యంతో సీట్లను పెంచామన్నారు. రక్షణరంగ కార్యదర్శి గిరిధర్ అరమణే మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ థీమ్ ఈసారి జన్‌భాగీదరి అని అన్నారు. సెంట్రల్ విస్టా ప్రాజెక్టుల కార్మికులు, వారి కుటుంబసభ్యులు, కర్తవ్యపథ్ నిర్వహణ కార్మికులు, పాల బూత్ విక్రేతలు, కూరగాయలు, చిన్న చిన్న కిరాణా విక్రేతలు కూడా ఈసారి ప్రత్యేక ఆహ్వానితులుగా వస్తారని ఆయన తెలిపారు. ఈసారి వివిఐపి కార్డులను భారీగా తగ్గించామన్నారు. అంతకుముందు 50 వేల ఆహ్వానాలు ఇచ్చేవరామని, ఇపుడు 12 వేలకు తగ్గించినట్లు రంజన్ తెలిపారు. పేరేడ్‌మొత్తం మేకిన్‌ఇండియా ఉత్పత్తులపైనే ఉంటుందని, ప్రధాన యుద్ధట్యాంకు ఎన్ఎజి మిసైల్ వ్యవస్థ, బ్రహ్మోస్, ఆకాష్ క్షిపణి, తేలికపాటి ఆధునిక హెలికాప్టర్ వంటివి ఉన్నాయన్నారు. ఈసారి ఈజిప్టు అధ్యక్షుడు అబ్దేల్ ఫత్తా లేసిసి గణతంత్ర దినోత్సవ ప్రత్యేక అతిథిగా వస్తున్నట్లు జాయింట్‌కార్యదర్శి తెలిపారు. 120 మందిసభ్యులున్న ఈజిప్టు మిలిటరీ కూడా కర్తవ్యపథ్‌లో మొదటిసారి పెరేడ్‌లో పాల్గొంటుందని చెప్పారు.

# రూ.150 కోట్లతో హైదరాబాద్ గ్లోబల్ కేపబిలిటీస్ సెంటర్ ఏర్పాటు

## అమెరికాలోని ఫీనిక్స్ కేంద్రంగా ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి
## దావోస్‌లో మంత్రి కెటిఆర్ సమక్షంలో ఒప్పందం

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** మరో అంతర్జాతీయ సంస్థ హైదరాబాద్‌లో వ్యాపార కేంద్రం ఏర్పాటుకు ముందుకు వచ్చింది. ఔట్ పేషెంట్ రిహాబిలిటేషన్ థెరపికి అవసరమయ్యే సాఫ్ట్‌వేర్ సేవలను అందించడంలో అంతర్జాతీయంగా పేరున్న వెబ్‌పిటీ సంస్థ హైదరాబాద్‌లో తన గ్లోబల్ కేపబిలిటీస్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తుంది. కండరాలు, ఎముకలకు సంబంధించిన సమస్యలతో బాధపడే రోగులకు మరింత మెరుగైన పద్దతుల్లో రిహాబిలిటేషన్ థెరపీని అందించడానికి వైద్య సంస్థలకు అవసరమయ్యే ఎండ్ టు ఎండ్ సాఫ్ట్‌వేర్ సోల్యుషన్‌ను వెబ్ పిటీ సాఫ్ట్‌వేర్ అందిస్తుంది.
2008లో అమెరికాలోని ఫీనిక్స్ కేంద్రంగా ప్రారంభమయ్యే వెబ్‌పిటీ సాఫ్ట్‌వేర్‌కు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ పెరుగుతుంది. వెబ్‌పిటీ సిఈఓ ఆష్లే గ్లోవర్, చీఫ్ అపరేటింగ్ ఆఫీసర్ పాల్ షుగా, సమ్మిత్ కన్సల్టింగ్ సర్వీసెస్ వ్యవస్థాపకుడు, సీఈఓ సందీప్ శర్మ, మంత్రి కెటిఆర్ ఐటి, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, తెలంగాణ ప్రభుత్వ లైఫ్ సైన్సెస్ డైరక్టర్ శక్తి ఎం నాగప్పన్‌తో దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో సమావేశమయ్యారను. తమ విస్తరణ ప్రణాళికలను చర్చించారు.
రిహాబిటిలిటేషన్ థెరపినీ మరింత సులభతరం చేయడమే వెబ్‌పిటీ లక్ష్యం అని సిఈఓ ఆప్టే గ్లోవర్ అన్నారు. హైదరాబాద్ కేంద్రంగా ఇండియాలో తన వ్యాపార విస్తృతిని పెంచుకునే వ్యూహంలో భాగంగా గ్లోబల్ కేపబిలిటీస్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కండరాలు, ఎముకలకు సంబందించి వ్యాధులతో బాధపడే రోగులకు అందించే రిహాబిలిటేషన్ థెరపికి మరింత సాధికారత కల్పించే లక్ష్యంగా హైదరాబాద్ కేంద్రం పనిచేస్తుందని ఆప్టే స్పష్టం చేశారు. రూ.150కోట్ల రూపాయలతో హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబలిటీస్ కేంద్రం ఏర్పాటు చేస్తున్న వెబ్ పిటీకి మంత్రి కెటిఆర్ దన్యవాదాలు తెలిపారు.
వెబ్‌పిటీ విజయాల్లో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామిగా ఉంటుందని హామి ఇచ్చారు. ప్రతిభావంతమైన మానవ వనరులు, సమర్ధ, సుస్థిర ప్రభుత్వం, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు కలిగిన నగరం అయినందునే తమ గ్లోబల్ కేపబిలిటీస్ సెంటర్‌ను వెబ్‌పిటీ హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తుందన్నారు.
లైఫ్ సైన్సెస్ హబ్ ఆఫ్ ఆసియాగా హైదరాబాద్ ఎదుగుతున్న వైనానికి ఇది మరో నిదర్శనం అన్నారు. గ్లోబల్ కెపబిలిటీస్ సెంటర్ ఏర్పాటు కోసం వెబ్‌పిటీతో కలిసి పనిచేస్తు న్నామని సమ్మిత్ కన్సల్టింగ్ సర్వీసెస్ సిఈఓ సందీప్ శర్మ తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం కార్యకలాపాల నిర్వహణలో ప్రతిభావంతులైన మానవ వనరులను ఆకర్షించడంలో సమ్మిత్ కన్సల్టింగ్ సర్వీసెస్ సహాయ పడుతుందన్నారు.

# ఉసేన్‌బోల్ట్ ఖాతా నుంచి 103 కోట్లు మాయం!




**కింగ్‌స్టన్, జనవరి 19:** ప్రపంచంలోనే అత్యంత వేగ వంతమైన స్ప్రింటర్ ఒలింపిక్ వీరుడు ఉసేన్‌బోల్ట్‌కు అత్యంత ఆశ్చర్యకరమైన అనుభవం ఎదురయింది. ఉసేన్‌బోల్ట్ ఒక ఇన్వెస్ట్‌మెంట్ సంస్థలో పెట్టుబడి ఖాతాను కొనసాగి స్తున్నాడు. జమైకాకు చెందిన ఆ సంస్థపేరు స్టాక్స్ అండ్ సెక్యూరిటీస్. బోల్ట్ రిటైర్మెంట్, జీవితకాలపు సేవింగ్స్ కేటగిరీలో ఆ ఖాతాను తెరిచాడు. అయితే ఆ ఖాతానుంచి అనూహ్యరీతిలో 103 కోట్ల రూపాయలు మాయం అయినట్లు ఇటీవలే గుర్తించారు. ఈ ఖాతాలో 12.8 మిలియన్ డాలర్లు ఉండాలి. కానీ కొన్ని రోజుల కిందటచూస్తే కేవలం 12 వేల డాలర్లుమాత్రమే ఉన్నాయి. దీనిపై స్టాక్స్ అండ్ సెక్యూరిటీస్ సంస్థ దర్యాప్తుసంస్థలకు ఫిర్యాదు చేసింది. కంపెనీ మాజీ ఉద్యోగి ఈమోసానికి పాల్పడినట్లు వెల్లడి అయింది. దాంతో ఆ డబ్బును తిరిగి ఇచ్చేయాలంటూబోల్ట్ న్యాయవాదులు ఆమాజీ ఉద్యోగికి పదిరోజుల గడువుపెట్టారు. లేకుండా న్యాయపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉసేన్‌బోల్ట్ ఒక్కడి ఖాతాలోనేకాదు. ఇంకా 29 మంది ఖాతాల్లో నగదు మాయమైనట్లు గుర్తించారు. ఈఉదంతాన్ని జమైకా ప్రభుత్వం తీవ్రంగాపరిగణిస్తోందని దేశ ఆర్థిక మంత్రి నిగెల్ క్లార్క్ తెలిపారు. అటు స్టాక్స్ అండ్ సెక్యూరిటీసంస్థ తన ఖాతాదారుల ఆర్థిక భద్రతను కాపాడటంలో విఫలం అయిందంటూ ప్రభుత్వం ఆసంస్థను తాత్కాలికంగా స్వాధీనం చేసుకుంది.

# అటవీశాఖ ప్రజలకు మరింత చేరువ కావాలి

## మంగళగిరిలో రాష్ట్ర అటవీశాఖ నూతన కార్యాలయం ప్రారంభం
## చంద్రబాబు,పవన్ ఎన్ని దూషణలు చేసినా దాన్ని ఆశీర్వాదంగానే తీసుకుంటాం: మంత్రి పెద్దిరెడ్డి



**మంగళగిరి, జనవరి 19, ప్రభాతవార్త :** మంగళగిరిలో రాష్ట్ర అటవీశాఖ నూతన కార్యాలయం అరణ్యభవన్‌ను గురువారం రాష్ట్ర అటవీ, ఇంధన, పర్యావరణం, శాస్త్ర-సాంకేతిక, గనులశాక మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ...అటవీశాఖ నూతన భవనాన్ని మంగళగిరిలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. రానున్నరోజుల్లో అటవీశాఖ ప్రజలకు మరింత చేరువ కావాలని, తన పనితీరును మరింత మెరుగు పర్చుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ...రాష్ట్రంలో వైఎస్ జగన్ పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ప్రతి కుటుంబానికి మేలు చేయాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్ పనిచేస్తున్నా రన్నారు. ప్రజాస్వామ్యయుతంగా, ప్రజలకు మేలు చేసేలా ఈ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు ఈ పాలనను నియంత పాలన అని విమర్శించడం విడ్డూరంగా ఉందని వారి దూషణలను ఆశీర్వాదంగా తీసుకుంటామని అన్నారు. ప్రజల ఆశీస్సులతో జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారన్నారు. అయ్యన్న పాత్రుడికి పోయేకాలం దాపురించిందని, ముఖ్యమంత్రిపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలా మాట్లాడేవారికి త్వరలోనే ప్రజలు తగిన బుద్ది చెబుతారన్నారు. అరణ్యభవన్ ప్రారంభోత్సవంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్, అటవీదళాల అధిపతి వై. మధుసూదన్‌రెడ్డి, పలువురు అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ముస్లింలను నమ్మించి వంచించిన జగన్ ప్రభుత్వం



విలేకరులతో మాట్లాడుతున్న తెలుగుదేశం ముస్లిం మైనార్టీ నాయకులు

**జగ్గయ్యపేట, జనవరి 19, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ముస్లింలను నమ్మించి వంచించారని, ఓటు బ్యాంక్‌గా ముస్లింలను ఎవరు వాడుకున్నారో అందరికీ తెలుసునని తెలుగుదేశం ముస్లిం మైనార్టీ నాయకులు ధ్వజమెత్తారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని టిడిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ముస్లిం మైనార్టీ నాయకులు మాట్లాడుతూ ముస్లింలకు ఈప్రభుత్వం ఎన్ని కార్పొరేషన్ లోన్లు ఇచ్చారు, ఎన్ని మసీదులకు మరమత్తులు చేయించారు, ఎన్ని షాదీఖానాలు నిర్మించారు, ఎంతమందికి రంజాన్ తోఫా ఇచ్చారు, ఎవరిని విదేశీ విద్యా పథకం ద్వారా విదేశాలకు పంపారో వైఎస్ఆర్‌సిపి ముస్లిం మైనార్టీ నాయకులు చెప్పగలరా అంటూ ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చాక ఇస్లామిక్ బ్యాంక్ నిర్మిస్తామన్న నేటి పాలకులు ఇస్లామిక్ బ్యాంక్ ఎక్కడుందో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి మైనార్టీ నాయకులు తెలుపగలరా అంటూ నిగ్గదీశారు. రూ.80 లక్షలు మంజూరైనాయని, త్వరలో పనులకు శంకుస్థాపన చేస్తామని, జిఓ కాపీని పత్రికల ద్వారా తెలిపి పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తిచేయాలిగాని ప్రగల్భాలు పలుక తగదని విమర్శించారు.
రంజాన్ సమయంలో ఈద్గా వద్ద ముస్లింల షెడ్ నిర్మాణానికి వక్ఫ్‌బోర్డు ద్వారా రూ.10 లక్షలు మంజూరు చేయిస్తామని ఇచ్చిన హామీని గాలికి వదిలివేశారని, పట్టణంలోని షాదీఖానా శిధిలావస్థకు చేరుకోవడాన్కి మీరు కారకులు కారా అంటూ ప్రశ్నించారు. పట్టణంలో 7 వేల వరకు ఉన్న ముస్లిం సోదరులకు చైర్మన్ పదవిని ఇవ్వాల్సిందిపోయి వైస్‌చైర్మన్ పదవి ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ముస్లిం మైనార్టీలకు చంద్రబాబు అమలుచేసిన పథకాల జాబితాను వివరించారు. సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు మేకా వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ సత్తార్, మాజీ జామియా మసీదు చైర్మన్ సయ్యద్ అన్వర్, విజయవాడ పార్లమెంటరీ ముస్లిం సీనియర్ నాయకులు అక్బర్, ఉమర్, హుస్సేన్, మున్సిపల్ కౌన్సిలర్లు గొట్టె నాగరాజు, నకిరికంటి వెంకట్, ఇర్రి నరసింహారావు, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.



సిఎం జగన్‌తో ఎన్జీఓల నాయకులు

# సిఎం జగన్‌ను కలిసిన ఎన్జీఓల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

## ఉద్యోగుల సమస్యలపై గవర్నర్‌ను కలవడం తప్పన్న ఎన్జీఓనేతలు

**విజయవాడ, జనవరి 19, ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రిని ఎన్జీవోస్ అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు గురువారం కలుసుకున్నారు. శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కేవి శివారెడ్డి, కార్యవర్గ సభ్యులు పి.పురుషోత్తం నాయుడు, డివి రమణ, పి.కృష్ణ, సిహెచ్ శ్రీనివాసరావు, ప్రభుత్వ సలహాదారు(ఉద్యోగుల సంక్షేమం) ఇతరులతో కలిసి తాడేపల్లిలోని సిఎం మజిలీ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్‌ను కలుసుకున్నారు. ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి, సత్కరించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సిఎం జగన్ అభినందించారు, అనంతరం ఉద్యోగుల సంఘం నాయకులు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తానన్న మూడు డిఎల్లో ఒక డిఎను వెంటనే విడుదల చేస్తామని సిఎం హామీ నిచ్చారన్నారు. ఉద్యోగుల వేతనాలు, పెన్షనర్లు పెన్షన్ వెంటనే జమచేయాలని సిఎం జగన్ కోరారు. జీపీఎఫ్. ఏపీజీఎల్ఐసీ. సరండర్ లీవులు దాదాపు ఏడాదిగా పెండింగ్‌లో ఉన్నా వాటిని ప్రభుత్వం వెంటనే తమకు చెల్లించాలన్నారు. 11 పిఆర్సీలో జరిగిన నష్టాన్ని 12వ పిఆర్సీలోనైనా న్యాయం చేయాలని అడిగామన్నారు. తమ సంఘం ప్రభుత్వంపై ఘర్షణకు దిగే అవసరంలేదన్నారు. సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమిస్తామన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే దిశలో తమ ప్రయత్నం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఉద్యోగుల సమస్యలపై నేడు గవర్నర్‌ను కలవడం తప్పన్నారు. చట్టాన్ని అనుసరించి అలా చేస్తే సంఘాన్ని రద్దు చేస్తారన్నారు. ఇప్పటి వరకు ఆ సంఘం చర్యలను సహించామని, ఇకముందు సహించమన్నారు.

# విద్య ద్వారానే అసమానతల కట్టడి

## తమిళనాడు విట్ ఛాన్సలర్ డా.విశ్వనాధన్ వెల్లడి
## విద్యా విషయక అంశాల్లో ఎఎన్‌యుతో ఎంఓయు



ఎంఓయు పత్రాలను మార్చుకుంటున్న డా॥ విశ్వనాథన్, ఎఎన్‌యు విసి ఆచార్య రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 19, ప్రభాతవార్త:** భారతదేశంలో రోజురోజుకు అసమానతలు పెరుగుతున్నాయని అది సమాజ అభివృద్ధికి చేటుగా ఉందని వెల్లూరు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విట్) ఛాన్సలర్, తమిళనాడు మాజీ మంత్రి డా॥ జి. విశ్వనాథన్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో గురువారం నూతనంగా యూనివర్సిటీకి వచ్చిన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న విశ్వనాధన్ మాట్లాడుతూ తాను చిన్న మధ్యతరగతి రైతు కుటుంబంనుంచి వచ్చిన వ్యక్తిగా గుర్తుచేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం రాక ముందూ వచ్చిన తర్వాత కూడా అసమానతలు ఉంటూనే ఉన్నాయన్నారు. అసమానతలకు అసలు కారణం నిరక్షరాస్యతఅని, రెండోది పేదరికం అని పేర్కొన్నారు. అసమానతలు పోవాలన్నా, పేదరికం రూపుమాపాలన్నా దానికి ప్రధాన ఆయుధం విద్య మాత్రమే అన్నారు. విద్య ద్వారానే అన్ని సాధ్యమౌతాయని అన్నారు. నేటి యువత పాత్ర దేశాభివృద్ధికి ఎంతో విలువైనదన్నారు. అటువంటి యువత తమ చేతుల్లోని భవితను కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. తద్వారా వ్యక్తిగత వృద్ధి, సమాజ అభ్యున్నతి, దేశాభివృద్ధి సాధ్యపడతాయని సూచించారు. చాలా మంది వ్యసనాలకు పాల్పడి వారి ఆరోగ్యాలను నాశనం చేసుకుంటున్నారని అటువంటి వాటిని దూరం పెట్టాలన్నారు. వృధాను అరికట్టినపుడే సంపద పెరుగుతుందన్నారు. 1960-70 నుంచి చూసుకుంటే దేశం ఆర్థికంగా ఎదుగుతున్నా పేదరికం కూడా అంతేస్థాయిలో ఉందని వివరించారు. అప్పట్లో 12శాతం సంపద ఉంటే నేడు 6శాతం మాత్రమే అన్నారు. పేదరికం బీహార్‌లో 52శాతం, యు.పి.రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో 25-35శాతం, తమిళనాడు 5శాతం, ఏపి, తెలంగాణలలో 15శాతం వరకు ఉన్నట్లుగణాంకాలు వెల్లడిస్తున్నాయన్నారు. పేదరికం పోవాలంటే ప్రతీ కుటుంబంలో అక్షరాస్యత పెరగాలని అదీ కూడా ఉన్నత విద్య ముఖ్యంగా ఉండాలన్నారు. ఉన్నతవిద్య ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. తమ విట్ విశ్వవిద్యాలయం నుంచి గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గురువులను గౌరవించాలని, అప్పుడే క్రమశిక్షణతోపాటు నైపుణ్యాలు పెరుగుతాయన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఒక ఉన్నత విశ్వవిద్యాలయంగా విరాజిల్లుతోందని కొనియాడారు. అందులోభాగంగా విద్య, విషయక అంశాల్లో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడించారు. విట్ ఏపి వీసి ఆచార్య ఎస్.వి.కోటా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు అనుబంధ నైపుణ్యాల్లో అవగాహన ఉండాలన్నారు. ఏఎన్‌యు వీసి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ ఏఎన్‌యులో విద్యార్థులకు పూర్తి స్వేచ్చను ఇస్తున్నామన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి దోహదపడే కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులోభాగంగా సినీ ప్రముఖులైన మెగాస్టార్ చిరంజీవి, సూపర్‌స్టార్ రజనీకాంత్, విజయ్, సూర్యలను సంప్రదిస్తున్నామని త్వరలో వారిని వర్సిటీకి తీసుకువచ్చే ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సిద్దయ్య, డీన్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లాలో 95 పదోతరగతి పరీక్షాకేంద్రాలు

## జిల్లా విద్యాధికారి డా.పి.రమేష్



జెడ్డంగి ఆశ్రమ స్కూల్‌రికార్డులను తనిఖీ చేస్తున్న జిల్లా విద్యాధికారి డా. పి. రమేష్

**రాజవొమ్మంగి, జనవరి 19, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఈఏడాది 95 పరీక్షా కేంద్రాల్లో 255 వివిధ యాజమాన్య ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న సుమారు 11,588 మంది విద్యార్థినీ, విద్యార్దులు పదోతరగతి పరీక్షలను వ్రాయనున్నట్లు జిల్లా విద్యాధికారి డా.పి.రమేష్ తెలిపారు. పదోతరగతి పరీక్షా పత్రాలను 22 ప్రాంతాలుల్లో భద్రపర్చనున్నామని అన్నారు. గురువారం రాజవొమ్మంగి మండలంలో జెడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసి నాడు.నేడు పనులపై ఆరా తీసారు. ఉపాద్యాయులు, విద్యార్దులు హాజరుని చూసారు. 30శాతం విద్యార్థులు హాజరయినట్లు హెచ్ఎం. ముంగారి త్రిమూర్తులు తెలిపారు. జెడ్డంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాలల్లో పదోతరగతి పరీక్షా కేంద్ర నిర్వహణలో గదులను పరిశీలించారు. బోర్నగూడెం, జెడ్డంగి ఆశ్రమపాఠశాలలు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన 120 మంది విద్యార్థినీ, విద్యార్దులు పదోతరగతి పరీక్షలను ఈ కేంద్రంలో వ్రాయనున్నారని ప్రధానోపాద్యాయురాలు వారాతి శైలజ డిఇఓకు తెలిపారు. ఉపాద్యాయులు హాజరుని చూసారు. పదోతరగతి ఫలితాలుల్లో నూరుశాతం ఉత్తీర్ణత కావాలని హెచ్ఎం వారాతి శైలజకు సూచించారు. ఉత్తీర్ణత తగ్గితే సబ్జెక్ట్ టీచర్లుకు చర్యలు ఉంటాయన్నారు.

వార్త

మూర్ఖులు స్వీయానుభవం ద్వారా మాత్రమే తెలుసుకుంటారు.

-బెంజమిన్ ఫ్రాంక్లిన్

# ఈశాన్యాన మోగిన ఎన్నికల నగారా

ఈశాన్యంలో ఎన్నికల నగారా మోగింది. దీంతో దేశంలో రాజకీయ వేడి. ఎన్నికల కమిషన్ శ్రీకారం చుట్టింది. ఈశాన్య భారతంలోని మూడు రాష్ట్రాలకు ఎన్నికల కమిషన్ బుధవారం షెడ్యూల్ విడుదల చేసింది. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ రాష్ట్రాలకు సంబంధించిన ఎన్నికల వివరాలను కేంద్ర ఎన్నికల కమిషన్ బుధవారం విలేకరుల సమావేశంలో షెడ్యూల్‌ను విడుదల చేసింది. దీంతో రాజకీయ పార్టీలు ఎన్నికల గోదాలో దిగేందుకు సమాయత్తం అవుతున్నాయి. ఒక్కొక్క రాష్ట్రంలో అరవై చొప్పున మూడు రాష్ట్రాల్లోనూ 180 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. వాస్తవంగా చూస్తే ఈ మూడు రాష్ట్రాలు చాలా చిన్నవనే చెప్పొచ్చు. కానీ వాటి ఫలితాలు రాబోయే సాధారణ ఎన్నికలతోపాటు ఈ ఏడాది చివరిలోగా జరగనున్న మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మిజోరం, తెలంగాణ తదితర ఆరు రాష్ట్రాల ఎన్నికలపై ప్రభావం చూపుతుందనే కారణంతో అన్ని పార్టీలు ఈ ఎన్నికలను ప్రతిష్టాకరంగా తీసుకుంటున్నాయి. మూడు రాష్ట్రాల్లో కలిపి మొత్తం 63లక్షలకుపైగా ఓటర్లు ఉండగా అత్యధికంగా త్రిపురలో 28లక్షల 23వేల మంది ఉన్నారు. మేఘాలయలో 21లక్షల 64వేల మంది కాగా, నాగాలాండ్‌లో 13లక్షల 17వేల మాత్రమే ఉన్నారు. మూడు రాష్ట్రాల్లో కలిపి ఒక లక్షా 17వేల 850మంది కొత్త ఓటర్లు తొలిసారి తమ ఓటును వినియోగించుకోబోతున్నారు. రాజకీయంగా పరిశీలిస్తే ప్రస్తుతం ఈ మూడు ఈశాన్య రాష్ట్రాలు బిజెపి పాలనలోనే ఉన్నాయి. త్రిపురలో బిజెపి సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయగా మిగతా రెండు రాష్ట్రాలు అధికార సంకీర్ణంలో మైనార్టీ భాగస్వామ్యం ఉంది. రాష్ట్రాల వారీగా చూస్తే త్రిపురలో దాదాపు రెండున్నర దశాబ్దాల పాటు వామపక్షాలకే అక్కడి ప్రజలు పట్టం కట్టారు. 2018లో మొదటిసారిగా బిజెపి అధికార పీఠాన్ని కైవసం చేసుకుంది. త్రిపురలోని మొత్తం 60 స్థానాల్లోకుగాను 33 స్థానాలు కైవసం చేసుకుని బిజెపి అధికారాన్ని హస్తగతం చేసుకుంది. సిపిఎం 15 శాతం, బిజెపి మిత్రపక్షమైన గిరిజన పార్టీ ఇండిజినస్ పీపుల్స్ ఫ్రంట్ త్రిపుర నాలుగు స్థానాలు దక్కించుకోగా కాంగ్రెస్ కేవలం ఒక్క స్థానానికి పరిమితమయింది. బిజెపి అధికార పగ్గాలు చేపట్టగానే బిప్లవ్‌దేవ్ సిఎంగా పగ్గాలు చేపట్టారు. అయితే ఆయన పనితీరు ఆశించినంత మేర ఉండడం లేదని, 2022లో ఆయనను తొలగించి డాక్టర్ మాణిక్‌సాహాను బిజెపి అధిష్టానం ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టింది. ఆయన కూడా తీవ్రమైన అసంతృప్తిని ఎదుర్కొంటున్నారు. పరిస్థితి అంత సజావుగా లేకపోవడంతో అసమ్మతిని చల్లార్చేందుకు, పార్టీని ఐక్యంగా ఉంచేందుకు ఇటీవల కేంద్రహోంమంత్రి అమిత్‌షా ఆ రాష్ట్రంలో పర్యటించారు. జనవిశ్వాస్ యాత్రకు జెండా ఊపి ప్రచారానికి శ్రీకారం చుట్టారు.

మరోవైపు సిపిఎం గత ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తుపెట్టుకొని హోరాహోరీగా పోరాడినా ఫలితం లేకుండాపోయింది. ఈసారి కూడా రెండు పార్టీలు కలిసే పోటీ చేసే సంసిద్ధత వ్యక్తమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఇక తృణమూల్ మాజీ కాంగ్రెస్ నాయకులను నమ్ముకుని తొలిసారిగా ఆశలు పెట్టుకున్నది. ఇక మేఘాలయలో మొత్తం 60 సీట్లలో గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇరవై స్థానాలు గెలిచి ఏకైక పెద్దపార్టీగా నిలిచింది. నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పిపి20) తృణమూల్ 9,యూడిపి 8, బిజెపి కేవలం రెండు సీట్లు మాత్రమే దక్కించుకున్నది. ఎన్‌పిపి,యూడిపి, బిజెపి కలయికతో మేఘాలయ డెమొక్రటిక్ అలయెన్స్ పేరుతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటైంది. ఎన్‌పిపి నేత కాన్రాడ్ సంగ్మా ముఖ్యమంత్రి అయ్యారు. అనంతరం పన్నెండు మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో మాజీ సిఎం ముకుల్‌సంగ్మా ఎన్‌పిపిలో చేరడంతో అది ప్రధాన పార్టీగా అవతరించింది. ఎమ్మెల్యేల మూకుమ్మడి రాజీనామాతో ప్రస్తుతం 18 అసెంబ్లీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. చిన్న రాష్ట్రమైనా కప్పదాట్లకు అంతేలేకుండాపోతున్నాయి. ఈసారి పోటీకూడా ఎలా ఉంటుందో, ఎవరు ఏపక్షంలో ఉంటారో చెప్పలేని పరిస్థితి. ఇక నాగాలాండ్‌లో యునైటెడ్ డెమొక్రటిక్ అలయన్స్ పేరుతో బిజెపి, నేషనల్ డెమొక్రటిక్ ప్రొగ్రెసివ్ పార్టీ నాగా పీపుల్స్‌ఫ్రంట్ సంకీర్ణ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఎన్‌డిపిపి నేత నిఫియురియో ముఖ్యమంత్రిగా ఉన్నారు. గత ఎన్నికల్లో 26 సీట్లతో ఏకైక అతిపెద్ద పార్టీగా నిలిచిన ఎన్‌పిఎఫ్ కూడా సంకీర్ణంలో చేరిపోవడంతో ఆ రాష్ట్రంలో ప్రతిపక్షమే లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో మూడు రాష్ట్రాల ఎన్నికలు హోరాహోరీగా సాగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కోల్పోయిన తమ వైభవాన్ని తిరిగి సంపాదించేందుకు కాంగ్రెస్ సర్వశక్తుల్లోడ్డేందుకు ప్రయత్నం చేస్తున్నది. అందుకోసం హస్తినలోని అధిష్ఠానవర్గం గత రెండు నెలలుగానే పావులు కదుపుతున్నది. సీనియర్ నేతలను అక్కడికి పంపించి పార్టీలో ఉన్న అంతర్గత వివాదాలను, ముఖ్యంగా పార్టీ వీడిపోయిన వారిని తిరిగి పార్టీలోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇక పశ్చిమబెంగాల్ బయట పట్టుసాధించే ప్రయత్నంలో మమతాబెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాకరంగా తీసుకుంటున్నది. పశ్చిమబెంగాల్‌లోనే కాదు తమ పార్టీ ప్రాబల్యం ఇతర ప్రాంతాలకు విస్తరించే దిశగా అడుగులు వేసేందుకు ఈ ఎన్నికలను ఉపయోగించుకోబోతున్నారు. 2024లో జరగబోయే సాధారణ ఎన్నికలతోపాటు ఈ ఏడాది చివర జరగబోయే ఆరు రాష్ట్రాల ఎన్నికలకు ఇది సెమీఫైనల్‌గా భావిస్తుండడంతో అన్ని రాజకీయ పార్టీలు ప్రతిష్టాకరంగా తీసుకుంటున్నాయి. ఎన్నికల ముందు, తర్వాత కప్పదాట్లు కూడా భారీగానే ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు.

మానవ మేధ స్వేచ్ఛగా ఉన్నప్పుడే సమాజ సంక్షేమానికి నిజమైన భద్రత లభిస్తుంది.



లాస్కీ

మేధావి అంటే ఆశ్చర్యపడేవాడు కాదు. ఆశ్చర్యపరిచేవాడు మేధావి.



డేవిడ్ మెకాలే

## ప్రజావాక్కు



### బస్సుల సంఖ్యను పెంచాలి

రాష్ట్రప్రజలు ఆర్టీసీ బస్సు ప్రయాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. ఆర్టీసీబస్సును కదిలేదేవాలయంలా భావిస్తారు ప్రయాణికులు. ఆర్టీసీల అభివృద్ధికి ప్రజలు ఇచ్చినసహకారం ఎంతో ఉంది. అయితే రాష్ట్రంలో ప్రభుత్వంతో విలీనంతో ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు ఎన్నోహక్కులను కోల్పోయారు. ఉదాహరణకు ఒక వేతన ఒప్పందాన్ని సైతం నష్టపోయారు. రివర్స్ పిఆర్సీ కారణంగా ప్రతి ఒక్కరు 20 శాతానికిపైగా వేతనాలను కోల్పోయారు. మిగితా ప్రభుత్వ ఉద్యోగుల కంటే అనేక పారామీటర్లలో ఎంతో ముందడుగులో ఉంటూ, ఆర్టీసీ ఉద్యోగులు రేయింబవళ్లు శ్రమిస్తున్నాబోనస్‌లను ప్రభుత్వం వర్తింపచేయలేదు. విలీనం తర్వాత వెంటనే విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తామన్న ప్రభుత్వ వాగ్దానం ఇప్పటివరకు నెరవేర్చలేదు. నేడు రవాణా రంగంలోయేటా 16శాతంకొత్త బస్సులడిమాండ్ పెరుగుతోందని కేంద్రప్రభుత్వ రవాణా మంత్రిత్వ శాఖ ఇటీవల అంచనా వేసింది. మన రాష్ట్ర ప్రజలకు ఇప్పుడున్న బస్సులు ఏమాత్రం సరిపోవు సరికదా కొత్తగా కనీసం 30వేల బస్సులు అవసరం ఉంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వేళపాళ లేని నీటి సరఫరా

నేడు పట్టణప్రాంతాల్లో కొన్నిచోట్ల మున్సిపల్ అధికారులు తాగునీటిని ప్రజలు నిద్రించే వేళల్లో ఇస్తున్నారు. ఉదాహరణకు గుంటూరు బ్రాడీపేట వంటి ప్రాంతాల్లో అర్థరాత్రి 1.30నుండి తెల్లవారుజామున 4.30 వరకు ఇస్తున్నారు. అర్థరాత్రి సమయాల్లో నిత్యం మేల్కొని ఉండటం కూడా అసాధ్యం. కనుక వాడకందారులు, ఆ అర్థరాత్రి మోటార్ స్విచ్ వేసి పడుకుంటే ట్యాంకులు నిండి నీరు వృధాగా పోవటమేగాకఅనవసర విద్యుత్ వినియోగం, కాలుష్యాలు కూడా పెరిగిపోతున్నాయి. కనుక ప్రజలకు తీవ్ర అసౌకర్యంగాఉన్న ఈ అర్థరాత్రి సమయాలను మార్చి ఉదయం, సాయంత్రం వేళల్లో నీటిని సరఫరా చేయాలి.

-ఎ. రాజేష్, హైదరాబాద్

### ప్రభుత్వ బడులకు సౌరవిద్యుత్

తెలంగాణలో మన ఊరు-మనబడి అభివృద్ధి పనులు చేపట్టిన పాఠశాలల్లో సౌర విద్యుత్ సౌకర్యం కల్పించాలని నిర్ణయించారు. పాఠశాల గదులపై సౌర ఫలకలు ఏర్పాటు చేసి రెండు కిలో వాట్ల సామర్థ్యం కలిగిన విద్యుత్‌ను ఉత్పత్తి చేయనున్నారు. పాఠశాలల్లో విద్యుత్ నిర్వహణ భారాన్ని తగ్గించేందుకు ఈ చర్య ఎంతగానో ఉపయోగపడుతుంది.

-జి. నవీన్, హైదరాబాద్

### రోడ్డుపక్కన బావులతో ప్రమాదాలు

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో రహదారుల వెంబడి ఉన్నటువంటి బావులు ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి. ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో ప్రమాదాలు జరిగి బావిలో పడి మృత్యువాతపడుతున్న సంఘటనలు కోకొల్లలు. రహదారుల వెంట ఉన్నటువంటి బావులలో ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడంవల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా మూలమలుపు వద్ద చెట్లు పెరిగి బావులు కనిపించకుండాపోవడంతోవాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపక్కన గల బావుల వద్ద హెచ్చరికలు బోర్డులు ఏర్పాటు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్,భూపాలపల్లిజిల్లా

### ఆర్‌విఎంతో చిక్కులు

వలస కార్మికులు తాము నివసిస్తున్న చోటు నుంచి రిమోట్ ఓటింగ్ మిషన్ ద్వారా ఓటు వేసే విధానాన్ని ఎటువంటి చర్చ లేకుండానే ఎన్నికల కమిషన్ ఏకపక్షంగా ఆమోదించడం మంచి సాంప్రదాయం కాదు. దేశంలో 30 కోట్ల మంది వరకూ ఉన్న వలస కార్మికులు ఓటుహక్కు వినియోగించుకోలేకపోతున్నారని, వారందరినీ ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యం చేసి, ఓటింగ్ శాతాన్ని మెరుగుపరించేందుకే ఆర్‌విఎం అన్న ఇసి వాదనను విపక్షాలన్నీ వ్యతిరేకిస్తూ ఉద్యమబాట పడుతున్నాయి. అసలు రాజకీయ పార్టీలతో ఎటువంటి చర్చపెట్టకుండా ఆర్‌విఎంను ఒక్కసారిగా ముందుకుతేవడం వెనుకున్న కారణాలేమిటనే ప్రశ్నకు సైతం ఇసి నుండి సమాధానం కరవైంది. ఇటువంటి అతి ముఖ్యమైన ప్రతిపాదనలలో సమాజంలో అన్ని వర్గాలతో కూలంకషంగా చర్చలుజరిపి ఏకాభిప్రాయ సాధన తర్వాతే అమలు చేయడం ప్రజాస్వామ్యస్ఫూర్తికి చిహ్నంగా నిలుస్తుంది. ప్రజాస్వామ్యంలోఓటింగ్‌శాతంపెరగడంఅవసరమే. అదే సమయంలో అత్యుత్సాహంవల్ల తప్పులు జరగకుండా చూడడం అవసరం.

-సి.సాయి, కోటివీధి, శ్రీకాకుళంజిల్లా

### కల్తీని అరికట్టాలి

దేశంలో విచ్చలవిడిగా వినియోగంలో ఉన్న గ్లైఫోసేట్ వలన కాన్సర్ పెరిగే అవకాశాలు 30శాతం ఉన్నందున దాని వినియోగాన్ని తక్షణం నియంత్రించాలన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆదేశాలను కేంద్ర ప్రభుత్వం తక్షణం పాటించాలి. పరిశోధనల ప్రకారం గ్లైఫోసేట్‌ను కేవలం తేయాకు తోటల్లో కలుపు నివారణకే అనుమతులివ్వగా, వాటిని బేఖాతరు చేసి కూరగాయలు, పండ్ల తోటలు వంటి సాగుకు అక్రమంగా వినియోగిస్తున్నారు.

-పి.ఆంజనేయులు, వరంగల్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆర్థిక అసమానతలే అసలైన సమస్య

భారతదేశంలోని టాప్ 10 మంది కుబేరుల సంపదపై ఐదు శాతం పన్ను లేదా వంద మంది కుబేరుల సంపదపై 2.5 శాతం పన్ను వసూలుచేస్తే 1.37 లక్షల కోట్లు సమకూరుతుంది. ఈ మొత్తంలో ఇప్పటివరకు పాఠశాలల ముఖం చూడని విద్యార్థుల ఖర్చుకు సరిపోతుంది. 2017-21 మధ్యకాలంలో అదాని ఆర్జించిన లాభాలపై పన్ను వేస్తే 1.79 లక్షల కోట్ల రూపాయలు సమకూరుతుంది. ఈ మొత్తంతో 50 లక్షల మంది ఉపాధ్యాయులను నియమించి వారికి ఒక సంవత్సరం పాటు వేతనాలు చెల్లించవచ్చు. అంటే దేశంలోని అపర కుబేరులపై పన్నులు పెంచడం ద్వారా పెరిగిపోతున్న ఆదాయ అసమానతలను తగ్గించవచ్చునని ఆక్స్‌ఫామ్ నివేదిక అభిప్రాయపడుతుంది.

శ్రీరామ్

దావోస్‌లో 53వ వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు జరుగుతున్న నేపథ్యంలో ఆక్స్‌ఫామ్ సంస్థ ప్రపంచ వ్యాప్తంగాను, భారతదేశంలోనూ ధనిక పేదల మధ్య అంతరాలు పెరుగుతున్నాయని సర్వైవల్ ఆఫ్ రిచెస్ట్ అనే పేరుతో తన నివేదికను విడుదల చేసింది. ధనిక, పేదల మధ్య అంతరాలు ఇదేవిధంగా కొనసాగితే అది ఆర్థిక హింసకి దారితీస్తుందని గత సంవత్సరం విడుదల చేసిన తన ఇనీక్వాలిటీ కిల్స్ అనే నివేదికలో ఆందోళన వ్యక్తం చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఎల్‌పిజి మోడల్ ఆఫ్ డెవలప్‌మెంట్ ప్రారంభమైన తరువాత ఆర్థిక అసమానతలు మరింత పెరిగినాయి. నూతన ఆర్థిక విధానాలు ప్రాచుర్యంలోకి వచ్చిన తర్వాత పైవర్గాలకు చెందిన ఒక్క శాతం ప్రజల సంపద 20 రెట్లు పెరిగింది. ఆర్థిక అసమానతలు పేదరికానికి కారణమై సమాజంలో ఒక విషయ వలయాన్ని సృష్టిస్తుంది. ఇప్పటికే ప్రపంచంలో ప్రతి నిమిషానికి ఆకలితో 11 మంది, ఆర్థిక అసమానతలతో ప్రతి నాలుగు సెకండ్లకు ఒకరు మరణిస్తున్నారని నివేదికలు వెల్లడిస్తున్నాయి. జాతి, లింగ, ప్రాంతీయ, కుల, మత, అసమానతల కంటే ఆర్థిక అసమానతలు చాలా ప్రమాదకరమైనవిగా భావించాలి. ఈ ఆర్థిక అసమానతలు సమాజాన్ని రెండు వర్గాలుగా విభజించి ఆ రెండు వర్గాల మధ్య ఐక్యతను దెబ్బతీసి వైషమ్యాలను పెంచుతుంది. కాబట్టి ప్రభుత్వాలు ఆర్థిక సంపద అసమానతలను రూపుమాపడానికి చర్యలు చేపట్టాలి. భారతదేశం పేద ప్రజలు ఉన్న సంపన్న దేశం అనే మాటను ఆక్స్‌ఫామ్ నివేదిక బలపరుస్తున్నట్లుగా కనిపిస్తుంది. అమెరికా చైనాల తర్వాత అత్యధికంగా కుబేరులు ఉన్న మూడవ దేశం భారతదేశమే. భారతదేశంలో 2020లో 102గా ఉన్న కుబేరుల సంఖ్య 2021 నాటికి 142కి 2022 నాటికి 166కి పెరిగిందని ఆక్స్‌ఫామ్ నివేదిక వెల్లడించింది. అలాగే భారతదేశంలోని ఒక శాతం సంపన్నుల చేతిలో 40 శాతం పైగా సంపద కేంద్రీకృతమై ఉన్నది. దేశంలోని వంద మంది సంపన్నుల మొత్తం సంపద 660 బిలియన్ డాలర్లు అంటే 54 లక్షల కోట్ల రూపాయలు. ఈ మొత్తం భారతదేశ బడ్జెట్ కంటే ఎక్కువ. (2022-23 భారత్ బడ్జెట్ 39 లక్షల కోట్ల రూపాయలు). ప్రపంచ కుబేరులలో రెండవస్థానంలో ఉన్న గౌతమ్ అదాని ఒకరోజు సంపాదన 1612 కోట్ల రూపాయలుగా ఉంటే అదే పేదవాని ఒక రోజు సగటు ఆదాయం కేవలం 150 రూపాయలు. అలాగే ఒక రైతు ఒక రోజు సగటు ఆదాయం 340 రూపాయలు మాత్రమే. 2020-22 మధ్యకాలంలో భారత్‌లోని బిలియనీర్ల సంపద 121 శాతం పెరిగింది. అంటే రోజుకి 368 కోట్లకు పెరిగిందని ఆక్స్‌ఫామ్ తన నివేదికలో వెల్లడించింది. భారతదేశంలోని వ్యవస్థ ధనికులను మరింత ధనికులుగా పేదవారిని మరింత పేదవారిగా మారుస్తుందని ఆక్స్‌ఫామ్ ఇండియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అమితాబ్ బెహర్ అభిప్రాయపడ్డారు. భారతదేశంలో అసమానతలు పెరగడానికి పన్నుల వ్యవస్థతో పాటు కరోనా కూడా ఒక కారణంగా కనిపిస్తుంది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సామ్యవాద రీతి సమాజ స్థాపన లక్ష్యంగా ప్రభుత్వరంగాన్ని బలోపేతం చేయడం ప్రైవేట్ రంగాన్ని నియంత్రణలో పెట్టడమే కాదు పేద, ధనికుల మధ్య అంతరాలను తగ్గించడానికి పురోగామి పన్నుల వ్యవస్థను కూడా తీసుకువచ్చారు. కానీ నూతన సరళీకరణ ఆర్థిక విధానాలలో భాగంగా ప్రభుత్వాలు సంక్షేమ భావన నుండి తప్పుకుం



టున్న క్రమంలో ప్రభుత్వాలు పన్నులను అసమానతలను తొలగించే సాధనంగా కాకుండా ఆదాయ వనరుగా భావించడం వలన భారతదేశంలో అసమానతలు మరింత పెరుగుతున్నాయని నివేదిక స్పష్టం చేసింది. 2021-22లో వసూలైన 14.83 లక్షల కోట్ల రూపాయల జిఎస్టీలో 62 శాతం పన్నులు కింది వర్గాలైన 50 శాతం ప్రజల నుండి వచ్చిందే. ఇందుకు భిన్నంగా 10 శాతం పైవర్గాల నుండి వచ్చింది కేవలం మూడు శాతం మాత్రమే. అంటే పన్నుల ద్వారా ముఖ్యంగా పరోక్ష పన్నుల ద్వారా పేదల నుండే ప్రభుత్వాలు ఎక్కువ ఆదాయాన్ని ఆర్జిస్తున్నాయి. అంటే ఇలాంటి పన్నుల వ్యవస్థ మరింత అంతరాలను పెంచడానికి దోహదపడుతుంది. భారత్‌లో పేదలు ఎక్కువ పన్ను, సంపన్నులు తక్కువ పన్నులు చెల్లించడాన్ని వైపరీత్యంగానే భావించాలి. ఉచితాలవలన పన్ను చెల్లింపుదారులు బాధపడుతున్నారు. పన్ను చెల్లింపుదారుల ప్రయోజనాలు కాపాడాలని ప్రధాన మంత్రి భావిస్తున్నారు. కానీ వాస్తవంగా పన్ను చెల్లింపుదారులలో పేద ప్రజలే ఎక్కువగా ఉన్నారనే వాస్తవాన్ని ఆక్స్‌ఫామ్ సంస్థ తన నివేదికలో వెల్లడి చేసింది. కరోనా సంక్షోభ సమయంలో ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలు కుదేలైతే కుబేరులలో సంపద మాత్రం రెట్టింపు అయింది. కొవిడ్ లాంటి విపత్కర పరిస్థితులు బిలియనీర్లకు కల్పతరువుగా కామధేనువుగా మారిపోయినాయి. పేదలు వైరస్ బారినపడి అనారోగ్యంతో లక్షలాదిగా మరణించడమే కాకుండా ఉపాధిని కోల్పోయి కుటుంబాల ఆదాయాన్ని ఛిద్రం చేసింది. కొవిడ్ సమయంలో ఎనభై నాలుగు శాతం కుటుంబాల ఆదాయం తగ్గింది. అలాగే అసంఘటిత రంగంలో పనిచేసే 12 లక్షల మంది ఉపాధిని కోల్పోయారని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ తన నివేదికలో పేర్కొంది. భారతదేశంలో అనుసరిస్తున్న పన్నుల విధానం కార్పొరేట్ సంస్థలకు ఇస్తున్న కార్పొరేట్ పన్ను తగ్గింపు లాంటి రాయితీలు ప్రోత్సాహకాలు పేద, ధనికుల మధ్య అంతరాన్ని పెంచుతున్నాయి. కాబట్టి అపర కుబేరులపై మరింత పన్నులు వేయడం ద్వారా సంపద ఆదాయ కార్పొరేటర్ పన్నులు, వారసత్వ ఆస్తిపై వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్న భూమిపై పన్నులు పెంచడం ద్వారా సంపదను అపర కుబేరుల వద్ద నుండి వెనుకకు తీసుకువచ్చి పేద ప్రజల సంక్షేమంపై ఖర్చు చేయడం ద్వారా అసమానతలను తగ్గించి ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయగలమని ఆక్స్‌ఫామ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గాబ్రియాల బుచర్ అభిప్రాయపడినారు. భారతదేశంలోని టాప్ 10 మంది కుబేరుల సంపదపై ఐదు శాతం పన్ను లేదా వంద మంది కుబేరుల సంపదపై 2.5 శాతం పన్ను వసూలుచేస్తే 1.37 లక్షల కోట్లు సమకూరుతుంది. ఈ మొత్తంలో ఇప్పటివరకు పాఠశాలల ముఖం చూడని విద్యార్థుల ఖర్చుకు సరిపోతుంది. 2017-21 మధ్యకాలంలో అదాని ఆర్జించిన లాభాలపై పన్ను వేస్తే 1.79 లక్షల కోట్ల రూపాయలు సమకూరుతుంది. ఈ మొత్తంతో 50 లక్షల మంది ఉపాధ్యాయులను నియమించి వారికి ఒక సంవత్సరం పాటు వేతనాలు చెల్లించవచ్చు. అంటే దేశంలోని అపర కుబేరులపై పన్నులు పెంచడం ద్వారా పెరిగిపోతున్న ఆదాయ అసమానతలను తగ్గించవచ్చునని ఆక్స్‌ఫామ్ నివేదిక అభిప్రాయపడుతుంది. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా నిలపడానికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్, ఇన్నోవేషన్, ఇంక్లూషన్ లాంటి నాలుగు 'ఐ'లపైనే కాకుండా ఐదవ 'ఐ' అయిన ఇనీక్వాలిటీ రెడక్షన్‌పై ప్రభుత్వం దృష్టిపెడితే నవభారత నిర్మాణం జరిగే అవకాశం లేకపోలేదు. ఆక్స్‌ఫామ్ నివేదికతోనైనా పేద ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను ఉచితాలుగాభావించకుండా వాటిపై విషం చిమ్మకుండా పేద, ధనికుల మధ్య అంతరాలను తొలగించి సమానత్వ సాధనకోసం ప్రభుత్వాలు మరిన్నిచర్యలు చేపట్టాలి. ●

# అంధత్వ నివారణకు 'కంటి వెలుగు'



డా. సంగని మల్లేశ్వర్

అభివృద్ధి చెందుతున్న దేశాలలో అంధత్వానికి గల కారణాలను అన్వేషించి, ఈ ప్రపంచాన్ని చూడలేని అభాగ్యులకు దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు తెలంగాణ రాష్ట్రంలో నిర్దేశిత కాలంలో పెద్ద సంఖ్యలో కంటి పరీక్షలు నిర్వహించి కెసిఆర్ కంటి వెలుగు జీవితాల్లో వెలుగు నింపింది. ఈ పథకాన్ని ఆగస్టు 15, 2018న మెదక్ జిల్లా మల్కాపూర్‌లో ముఖ్యమంత్రి ప్రారంభించారు. మొదటి దఫాలో857బృందాలతో 1.54 కోట్ల మందికి స్క్రీనింగ్ చేసి, 50 లక్షల కళ్లాద్దాలు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ పథకం ఎనిమిది నెలలపాటు నిరవధికంగా కొనసాగింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద సామూహిక కంటి పరీక్షల కార్యక్రమంగా మన్ననలు పొందింది. ఈ పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.106 కోట్లు కేటాయించింది. ఈ పథకం ద్వారా ఉచితంగా తెలంగాణలోని అన్ని జిల్లాల ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లాద్దాలు, అవసరమైన వారికి శాస్త్రచికిత్సలు, మందులను అందచేసింది. కంటి వెలుగు పథకాన్ని జనవరి 18వ తేదీ నుంచి తెలంగాణలో మళ్లీ ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం కోసం ప్రభుత్వం 200 కోట్లు మంజూరు చేసింది. 100 పనిదినాల్లో పూర్తిచేసి గిన్నిస్‌బుక్‌లో రికార్డు చేయాలని, రెండవ దఫాలో 1500 వైద్యబృందాలకు పెంచింది. కంటి వెలుగు పర్యవేక్షణకు రాష్ట్రస్థాయిలో క్వాలిటీ కంట్రోల్ టీంలను ఏర్పాటు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అంధులలో వృద్ధులతోపాటు ఎక్కువగా పిల్లల్లో కూడా అంధత్వం అభివృద్ధి చెందుతున్న దేశాలలో ముఖ్యంగా కనిపిస్తుంది. ప్రపంచంలో ప్రతి ముగ్గురు అంధుల్లో ఒకరు మనదేశంలో ఉన్నారు. భారతదేశంలో 50 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారిలో నాలుగింట ఒకవంతు కంటే ఎక్కువ మంది దృష్టి లోపం ఉన్న వారిలో అంధత్వం ప్రాబల్యం గురించి గణాంకాలు చెబుతున్నాయి. ప్రస్తుతం భారతదేశంలో 4.95మిలియన్ల మంది అంధులు 35మిలియన్ల మంది దృష్టిలోపం, 0.24 మిలియన్ల కంటిచూపు లేని పిల్లలు ఉన్నారు. కంటిశుక్లం, వక్రీభవన దోషం భారత



దేశంలో వరుసగా అంధత్వం, దృష్టిలోపానికి ప్రధాన కారణాలుగా నిపుణులు చెబుతున్నారు. అంధత్వాన్ని ముందస్తుగా గుర్తించడం, చికిత్సచేయడం, అంధత్వ నివారణ, నిర్వహణ, నియంత్రణ రంగంలో గత రెండు దశాబ్దాలుగా అమలు చేయబడిన విజన్ 2020 దృష్టి హక్కు నుండి అంధత్వాన్ని పూర్తిగా కాపాడలేకపోయింది. ప్రపంచ అంధుల్లో 35 శాతం మనవారే. రెటీనా మార్పు వలన మనదేశ అంధుల్లో దాదాపు 10 శాతం చూపుపొందవచ్చు. దాదాపు 50వేల మంది ప్రతి సంవత్సరం నేత్రదానం చేస్తున్నారు. కరోనా కారణంగా వర్క్‌ఫ్రం హోం సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, ఆన్‌లైన్ క్లాసులతో విద్యార్థులు ఎక్కువ సమయం పాటు కంప్యూటర్లకు అతుక్కుపోయే పరిస్థితిలో ఇలా అధిక సమయంపాటు స్క్రీన్ల మీద దృష్టి నిలపడం మూలంగా కళ్లు అలసటకు గురవడం, పొడిబారడం లాంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అందువల్ల వృద్ధుల కంటే ఎక్కువగా కంటి సమస్యలు ఆన్‌లైన్ తరగతుల వల్ల వచ్చాయనే భావం అందరిలో ఉంది. మనదేశంలో దాదాపు 15 మిలియన్ల అంధులు ఉన్నప్పటికీ ఇందులో ఐదు శాతం మాత్రమే విద్యార్థులు ఉన్నారు. కరోనా కారణంగా వయస్సుతో సంబంధం లేకుండా కళ్లలో పొరల కారణంగా యేటా మూడు మిలియన్ల మంది కంటిచూపు కోల్పోతున్నారనీ జాతీయ ఆరోగ్యసంస్థ గణాంకాలు చెబుతున్నాయి. కరోనా సమయంలో కంటికి సంబంధించిన సమస్యలు తలెత్తినప్పుడు కరోనా సోకుతుందనే భయంతో కంటి వైద్యులను కలవడానికి ఇష్టపడలేదు. ఒమిక్రాన్ కొంత రిలీఫ్ ఇచ్చిన తర్వాత రెక్కాడితే డొక్కాడని జీవితాలు కంటి సమస్యలతో బాధపడుతున్న చాలామంది ప్రైవేట్ ఆస్పత్రుల్లో పరీక్షలు చేయించుకుంటున్నారు. అంధకారంలో ఉన్న జీవితాలను చక్కదిద్దేందుకు కళ్లాద్దాలతోపాటు కంటి ఆపరేషన్ల కోసం క్యూ కడుతున్నట్టు ప్రభుత్వం గుర్తించి అధికారులు ఇచ్చిన రిపోర్టులను పరిగణనలోకి తీసుకున్న సిఎం తెలంగాణలో మళ్లీ కంటి వెలుగు పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. వయసుతో సంబంధం లేకుండా మధుమేహం ఉన్నవారు తప్పనిసరిగా క్రమం తప్పకుండా రెటీనా పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. లేజర్లు, ఇంజెక్షన్లు, రెటీనా సర్జరీల అవసరమున్నవారు వైద్యులను కలిసి చికిత్స తీసుకోవడం ఆలస్యం చేయకూడదు. ఈ సమస్యలను ఆలస్యం చేస్తే వాటి మూలంగా కంటిచూపుతగ్గిపోయి, సరిదిద్దేవీలుండదని కంటి నిపుణులు అభిప్రాయపడ్డారు. నిత్యజీవితంలో మనం తీసుకునే ఆహారపు అలవాట్లు, వ్యక్తుల జీవనశైలి, వారి ఆరోగ్య సమస్యలకు ప్రధాన కారణమైంది. పౌష్టికాహార లోపం మూలంగా దృష్టి మాంద్యంతోపాటు ఇతర వ్యాధులు కలుగుతాయని గ్రహించి, క్షీణించిన కంటి చూపును ఇది పునరుద్ధరించేలా సృష్టించిన అద్భుతమైన పథకంఇంటింటికి కంటి వెలుగు. ●

# భారత్ సత్తా తెలుసుకున్న పాక్

కనుమ ఎల్లారెడ్డి

చాలా రోజులకు పాక్‌కు జ్ఞానోదయం అయింది. పాక్‌కు భారత్ సత్తా ఏమిటో తెలిసొచ్చినట్లు ఉంది. భారత్‌తో మూడు యుద్ధాలు, మొదటి యుద్ధం 1948లోను, తర్వాత 1965లోను, 1971లోనూ యుద్ధం చేసి తీవ్రంగా నష్టపోయామని ఇటీవల పాక్ ప్రధాని షెహబాజ్ చెప్పడం గమనార్హం. ప్రస్తుతం పాక్ పేదరికం, నిరుద్యోగంతో కుంగిపోయి ఉంది. పరిస్థితులు ఇబ్బందికరంగా మారాయి. యుద్ధాల వల్ల ప్రయోజనాల కంటే నష్టాలే ఎక్కువ అని, యుద్ధంతో దేశంలోని అన్ని వ్యవస్థలు నాశనమవుతాయని ముఖ్యంగా పౌరుల సంక్షేమం, దేశ భద్రత కరవవుతుందని చాలా ఆలస్యంగా తెలుసుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఉక్రెయిన్, రష్యా యుద్ధం ఎటువంటి కష్టాలు, అనర్థాలు తెచ్చిందో, తెస్తోందో తెలుస్తోందన్నారు. పేదరికం, నిరుద్యోగంతో తాము కూరుకుపోయామని, దేశాలను రుణం అడుగుతామని, ఏదేశాన్ని అర్థించాలన్నా మనసురావడం లేదని పాక్ ప్రధాని ఆవేదనతో అన్నారు. దక్షిణ ఆసియాలోనే భారత్ బలమైన దేశం. దానికంటే ముందు ఆసియాలోనే కాక ప్రపంచంలోనే ఓ మహత్తర శక్తి భారత్‌ది. భారత్‌తో మేము మూడుసార్లు యుద్ధం చేసి తగిన గుణపాఠం నేర్చుకున్నామని పాక్ ప్రధాని పశ్చాత్తాపం చెందారు. రెండు దేశాల మధ్య కశ్మీర్ సమస్య ఇప్పటికీ సమస్యగానే ఉందని, కశ్మీర్ సమస్య చర్చల ద్వారానే పరిష్కారం చేసుకోవాలనే తలంపుతో ఉన్నామని పాక్ ప్రధాని చెప్పడం చూస్తే, భారత్ అంటే ఓ మంచి అభిప్రాయం కలిగి ఉన్నాడని అర్థం అవుతోంది. రెండు దేశాలు వైషమ్యాలు వీడి కలిస్తే విశ్వయవనికలోనే అది ఓ నూతన శకం అవుతుందని, రెండు దేశాలలో వివిధ రంగాలలో అసమాన ప్రతిభ కలిగిన డాక్టర్లు, ఇంజినీర్లు, మేధావులు ఉన్నారు. దేశానికి వీరే అభివృద్ధి ప్రధాతలని అభిప్రాయపడ్డారు. భారత్‌తో మేము మిత్రత్వం కోరుకుంటున్నామని, కొన్ని పరిస్థితుల వల్ల భారత్‌ను దూరం చేసుకున్నాము కానీ భారత్‌ను ఏనాడూ నిధులు అడగలేదని, అడిగినా భారత్ ఇవ్వడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని, మాకే పొరుగుదేశాన్ని అడగాలంటే ఆత్మాభిమానం అడ్డువస్తోందని పాక్ ప్రధాని తీవ్ర ఆవేదనతో చెప్పారు. పాక్‌లో ఒకపక్క ఆకలి, గోధుమ పిండి కొరత, పేదరికం ఇవన్నీ చుట్టుముడుతుంటే, మరోపక్క నిషేధిత ఉగ్రసంస్థ తెహ్రిక్ -ఎ- తాలిబన్ పాకిస్థాన్ తలనొప్పి ఒకపక్క పాక్‌ను అతలాకుతలం చేస్తోంది. నిషేధిత ఉగ్రసంస్థ పేట్రేగిపోవడానికి కారణం పాక్ పాలకులే. వాళ్లను నెత్తిన పెట్టుకోవడంలో వాళ్ల సమాంతర ప్రభుత్వం నడుపుతున్నారు. పాక్‌లో మా మూలాలే ఉండాలనే వారి యోచన. ఇదే పాక్‌ను చాలాదెబ్బ



తీస్తోంది. పైగా ప్రపంచ దేశాలు కూడా పాక్‌ను ఓ ఉగ్రదేశంగా అభివర్ణించాయి. ఉగ్రవాద నిర్మూలనకు మేము కట్టుబడి ఉన్నామనే పాక్ మాటలు నీటి మూటలయ్యాయి. కరుడుగట్టిన ఉగ్రవాదులకు సైతం ఆశ్రయం కల్పించింది పాకిస్థానే. దాన్ని మొగ్గలోనే తుంచి వేస్తుంటే పరిస్థితి ఇంతవరకు రాదు. నేడు ఉగ్రవాద చర్యలు పాక్‌ను అగమ్యగోచరం వైపు నడిపిస్తున్నాయి. ఉగ్రవాదాన్ని ముందు పాక్ అంతం చేస్తేనే కాని తగిన వృద్ధి కనపడదు. నేడు పరిస్థితి అలా తయారుకావడానికి కారణం ఉగ్రవాదమే. పాక్‌లో ప్రస్తుత పరిస్థితులు భయానకం. గోధుమ పిండి కోసం పౌరులు కలియబడటం, ప్రాణాలు పోగొట్టుకోవడం చూస్తుంటే పరిస్థితి ఎంత దిగజారిందో అర్థం అవుతుంది. అందుకే దేశాలతో చక్కని సహకారం, మైత్రి ఉండాలి అని పాక్ అభిలషిస్తోంది. యుద్ధం వలన దేశాలు నష్టపోవడం, వనరులు దెబ్బతినడం, ముఖ్యంగా పౌరుల జీవన చిత్రం మారిపోవడం, ఆర్థిక పరిస్థితులు దిగజారడం చూసి పాక్‌కు తెలిసి వచ్చినట్లు ఉంది. అందుకే భారత్‌తో పోరు కాకుండా స్నేహాన్ని వాంఛిస్తున్నామని, యుద్ధం తాము కోరుకోవడం లేదని, శాంతికే మా ప్రథమ స్థానమని, గత మూడు యుద్ధాల వలన మేము తగిన మూల్యం చెల్లించుకున్నామని, మరి తెలిసి, తెలిసి భారత్‌తో వైరి పెంచుకోమని, కశ్మీర్ సమస్యను చర్యల ద్వారానే పరిష్కరించుకుంటామని చెప్పడం చూస్తే భారత్ అంటే ఏమిటో పాక్‌కు తెలిసి వచ్చినట్లు ఉంది. ఇప్పటికైనా పాక్ కళ్లు తెరవడం శుభపరిణామం. ఇంతవరకు పాక్‌ను పాలించిన ప్రధానులు ఎవరూ ఇలా మాట్లాడలేదు. చాలా వరకు అందరూ కశ్మీర్ విషయం భారత్‌తో అమీతుమీ తేల్చుకుంటామని చెప్పినవారే. ముఖ్యంగా పాక్ మాజీ ప్రధాని, రెండుసార్లు పాక్ ప్రధానిగా గద్దెనెక్కి బెనజీర్ భుట్టో కశ్మీర్‌ను సాధించుకోవడానికి భారత్‌తో వేయేళ్లు యుద్ధం చేస్తామని చెప్పారు. అయితే భారత్ వారికి తగట్లుగా కాశ్మీర్ ఎప్పుడు భారత్‌లో అంతర్భాగం అని ధీటుగా చెప్పడంతో పాక్ వెనుకంజ వేసింది. కానీ కాశ్మీర్‌లో ఉగ్రచర్యలు పెరగడంతో భారత్ జోక్యం చేసుకోవలసి వచ్చింది. అలా కాశ్మీర్ రెండుదేశాల మధ్య ఓ పరిష్కారం కాని సమస్యగా ఉంది. ఇప్పుడు పాక్‌ప్రధాని మేల్కొని కశ్మీర్ విషయంలో భారత్, పాక్ శాంతియుతంగా పరిష్కరించుకుంటామని, యుద్ధానికి తాము వ్యతిరేకమని, యుద్ధంవల్ల దేశం అస్థిరతతోపాటు, ఆర్థికంగా నష్టపోతుందని చాలా ఆలస్యంగా తెలుసుకుని భారత్‌వైపు శాంతి కోసం చేతులు చాచడం శుభప్రదం. భారత్, పాక్‌ల మధ్య కశ్మీర్ సమస్య ఒక కొలిక్కివచ్చి, కాల్పుల విరమణ జరిగి, ఉగ్రచర్యలు ఆగిపోతే రెండు దేశాలు అభివృద్ధి పథంలో నడుస్తాయి. చక్కని మైత్రి కూడా చిగురిస్తుంది. రెండు దేశాలు సహకారం, సౌభ్రాతృత్వంతో ముందుకు సాగుతాయని తద్వారా ఆసియా ఖండంలోనే కాక ప్రపంచంలోనే అత్యున్నత దేశాలుగా నిలబడతాయని ఆశిద్దాం. ●

# ‘ మేడమ్ మీరు పైకి రావద్దు’

## జంతర్ మంతర్ వద్ద బృందాకరత్‌ను అడ్డుకున్న రెజ్లర్లు

**న్యూఢిల్లీ, జనవరి 19:** సిపిఐ(ఎం)నేత, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకారత్‌కు చేదు అనుభవం ఎదురైంది. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసన వద్దకు గురువారం ఆమె చేరుకున్నారు. వేదిక ఎక్కి ప్రభుత్వ వ్యతిరేక గళం వినిపించాలన్న ఆమె ప్రయత్నానికి రెజ్లర్లు అడ్డు తగిలారు. రాజకీయ ఎజెండాగా ఈ వ్యవహారాన్ని మార్చేయడం సరికాదంటూ మైకులోనే చెబుతూ ఆమెను వేదికపైకి ఎక్కకుండా అడ్డుకున్నారు. ఒలింపిక్స్ మెడలిస్ట్ అయిన బజరంగ్‌పూనియా ఈ నిరసనలకు నేతృత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే స్టేజ్‌పైకి బృందాకారత్ ఎక్కేందుకు యత్నించగా తమ పోరాటాన్ని రాజకీయం చేయవద్దంటూ పూనియా ఆమెకు విజ్ఞప్తి చేశారు. దయచేసి అక్కడి నుంచి వెళ్లిపోవాలని కోరారు. అదే సమయంలో మరికొందరు రెజ్లర్లు కారత్‌ను ఉద్దేశిస్తూ ‘ భారత్ మాతా కీ జై’ నినాదాలు చేయడం గమనార్హం. కారత్‌తో పాటు మరికొందరు కమ్యూనిస్ట్ నేతలు ఆ సమయంలో వేదిక మీదకు వెళ్లకుండా నిలిచిపోయారు. ఆపై కాసేపటికే ఆమె అక్కడి నుండి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్, బిజెపి కైసర్ గంజ్ ఎంపి బ్రిజ్‌భూషన్ శరణ్‌సింగ్‌కు వ్యతిరేకంగా ఆరోపణలు వెల్లు వెత్తడంతో ఈ నిరసనలు మొదలయ్యాయి. అవి నీతి, మానసికంగా వేధింపులు, లైంగిక వేధింపుల పర్వం కొనసాగుతోందంటూ హస్తిన నడిబొడ్డున నిరసన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కామన్ వెల్త్ గోల్డ్ మెడలిస్ట్ వినేష్ ఫొగాట్, మరో ఛాంపియన్ సాక్షి మాలిక్‌లు స్వయంగా ఆరోపించిన నేపథ్యంలో వ్యవహారం మరింత ముదిరింది. బ్రిజ్‌భూషణ్, కోచ్‌లు మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించారంటూ వాళ్లు ఆరోపించారు. ఇక ఈ ఆరోపణలను తోసిపుచ్చిన బ్రిజ్ భూషణ్ తాను పదవి నుంచి దిగిపోవడానికి సిద్ధమంటూ ప్రకటించారు. ఆరోపణలు నిరూపిస్తే తల నరుక్కునేందుకు సిద్ధమంటూ ప్రకటించారు కూడా. బజరంగ్ పూనియా, సాక్షి మాలిక్‌లు వారం కిందట తనను కలిశారని, ఇద్దరూ ఎలాంటి సమస్యలు లేవని తనతో చెప్పారని, ఈ నిరసన వెనుక తనను దించేసే కుట్ర జరుగుతోందని ఓ బడా పారిశ్రామికవేత్త హస్తం ఉందని అనుమానం వ్యక్తం చేశారాయన. మరోవైపు ఈ వ్యవహారంలో గురువారం కీలక పరిణామం ఒకటి చోటు చేసుకుంది. శాస్త్రిభవన్‌లోని కేంద్ర క్రీడల శాఖల మంత్రిత్వ శాఖ కార్యాలయంలో రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధికారులతో చర్చించ డానికి రెజ్లర్లు ముందుకొచ్చారు. ఈ విషయాన్ని భజరంగ్ పూనియా సైతం ధృవీకరించారు. సమావేశం తర్వాత వివరాలను వెల్లడిస్తామని ఆయన అన్నారు. మరోవైపు కాంగ్రెస్ ఎమ్మెల్యే, మాజీ గోల్డ్‌మెడలిస్ట్ డాక్టర్ కృష్ణ పూనియా రెజ్లర్ల నిరసనకు మద్దతు ప్రకటించారు. రెజ్లర్లకు న్యాయం జరిగేలా చూడాలంటూ మోడీకి విజ్ఞప్తి చేశారు.

# ప్రత్యామ్నాయ వ్యవస్థ లేనంతవరకూ



# ‘సుప్రీం’ కొలీజియం!

## కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరెన్ రిజిజు

**న్యూఢిల్లీ, జనవరి 19:** సుప్రీంకోర్టులోను, ఉన్నతన్యాయస్థానాల్లో జడ్జిల నియామకాలు కొల్లిజియంద్వారానే జరుగుతాయని, కొల్లిజియం వ్యవస్థకొనసాగుతుందని కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరెన్ రిజిజు గురువారం స్పష్టంచేసారు. పార్లమెంటు ప్రత్యామ్నాయ విధానాలు, చట్టాలు తెచ్చేంతవరకూ కొల్లిజియం వ్యవస్థకొనసాగుతుందని అన్నారు. పుదుచ్చేరిలో గురువారం సమీకృత కోర్టు కాంప్లెక్స్ భవనాలకు శంకుస్థాపనచేసి అనంతరం ఆయన మాట్లాడుతూ కొంతమంది తనపై ఎక్కుపెట్టా వ్యాఖ్యలుచేసారని, ప్రతికూల వ్యాఖ్యలుచేసేముందు సరిచూసుకోవాలనిసూచించారు. కొల్లిజియం వ్యవస్థను రద్దుచేయడంప్రభుత్వ ఆలోచన ఎంతమాత్రం లేదని అన్నారు. సుప్రీంకోర్టుప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ వైవిచంద్ర చూడ్‌కు నిర్మాణాత్మక కొల్లిజియం వ్యవస్థను రాజానయంగ ధర్మాసనం పరిశీలన, మార్గదర్శ కాలను అనుసరించి మాత్రమే పని చేస్తుందని, రాజ్యాంగ ధర్మాసనం ప్రభుత్వం, కొల్లిజియం పరస్పరం పనిచేయాలని నియామకాల ప్రక్రియలో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం నొక్కి చెప్పిందన్నారు. న్యాయశాఖమంత్రిగా రాజ్యాంగధర్మాసనం ఉత్తర్వు లను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్య త తనకు ఉన్నదని అన్నారు. ప్రతి అంశంలోను వివాదాన్ని లేవనెత్తి సమస్యలు సృష్టించేందుకు కొందరు సిద్ధంగా ఉంటారన్నారు. కొల్లిజియం వ్యవస్థ ఉన్నంతకాలం ప్రత్యామ్నాయ వ్యవస్థ ఉండదని ఉండదని, పార్లమెంటు కొత్త వ్యవస్థను తీసుకువచ్చేంతవరకూ కొల్లిజియం వ్యవస్థకు ముప్పు అనేదే ఉండదని ఆయన స్పష్టంచేసారు. ప్రస్తుత వ్యవస్థను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందని రాజ్యాంగ ధర్మాసనం అభిమతంప్రకారం ముం దుకు వెళతామని అన్నారు. ప్రధాన న్యాయమూర్తితో చర్చించిన అనంతరం ఇప్పటికే కొన్ని సానుకూల చర్యలు తీసుకున్నట్లు న్యాయశాఖ మంత్రి వివరించారు. కార్యనిర్వాహక, శాసనవ్యవస్థ, న్యాయవ్యవస్థల్లో పరస్పర సహకారం ముఖ్యమని, ఏ ఒక్కవిభాగం విధిగాముందుకుపోలేదని అలాగే ఏ ఒక్కవిభాగాన్ని ఏకాకిని చేయలేదమని న్యాయశాఖమంత్రి వివరించారు. క్షేత్ర స్థాయికి న్యాయం చేకూరాలన్న లక్ష్యం తోనే వ్యవస్థలన్నీ సమిష్టి కృషిచేస్తున్నాయన్నారు. ఇవన్నీ అర్థంచేసుకోకుండా కొందరు వ్యక్తులు విమ ర్శల తుపాకులు ఎక్కుపెడుతుంటారని, వ్యాఖ్యలు చేస్తుంటారని అన్నారు.

# డిఎంకె కార్యకర్తపై గవర్నర్ రవి పరువునష్టం దావా



**చెన్నై,న్యూఢిల్లీ, జనవరి 19:** అధికారంలోని డిఎంకెపార్టీనుంచి సస్పెండ్ అయిన కార్యకర్తపై తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్‌రవి పరువునష్టం దావా దాఖలుచేసారు. కాశ్మీర్‌కువెళ్లిపోండి అని చేసిన వ్యాఖ్యలపై గవర్నర్ తీవ్రంగా స్పందించారు. డిఎంకె కార్యకర్త శివాజీ కృష్ణమూర్తిపై గవర్నర్ చెన్నై కోర్టులో బుధవారం ఈకేసును దాఖలుచేసారు. శివాజీ గవర్నర్‌ను అగౌరవపరిచేవిదంగా వ్యాఖ్యలుచేసారని ఆయన వాదించారు. ప్రభుత్వం ఆమోదించిన ప్రసంగంలో కొంతభాగాన్ని వదిలివేసారని గవర్నర్‌పై అధికార డిఎంకె తీవ్ర వ్యాఖ్యలుచేస్తున్న సంగతి తెలిసిందే. అంబేద్కర్‌పేరును పలకనిపక్షంలో రాష్ట్రగవర్నర్ కాశ్మీర్‌కు పోవాలని, దాంతో ఆయన్ను తీవ్రవాదులు కాల్చివేస్తారని కించపరుస్తూ వ్యాఖ్యలు చేసారు. రాజ్యాంగం పేరుతో ప్రమాణం చేయలేదని, రాజ్యాంగాన్ని రాసింది అంబేద్కర్‌కాదా, నా తాతగారా ఎవరు రాసారు. మీరు ఆయన పేరును పలకని పక్షంలో మీరు కాశ్మీర్‌కువెళ్లిపోవచ్చు. ఉగ్రవాదులు మిమ్మల్ని అణిచివేస్తారని శివాజీ పేర్కొన్నారు. అధికార డిఎంకె మాత్రం ఈ వ్యాఖ్యలకు దూరంగానే ఉంది. పార్టీకి సంబంధంలేదని, పేర్కొంటూ పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించినందున గతవారంలోనే పార్టీనుంచి సస్పెండ్‌చేసినట్లు వెల్లడించింది. బిజెపి ఆదేశాలతో రాష్ట్రగవర్నర్‌ఫనిచేస్తున్నారంటూ తమిళనాడులో అధికారడిఎంకె తీవ్రస్థాయిలో గవర్నర్ చర్యలను వ్యతిరేకించింది. అసెంబ్లీలో గవర్నర్‌ప్రసంగంలో ప్రభుత్వం ఇచ్చిన నివేదిక కాపీలో కొంతభాగాన్ని తప్పించి చదవడంపై ఈ వివాదం మరింత ముదిరింది. పెరియార్, బిఆర్ అంబేద్కర్; కెకామరాజ్; సిఎన్ అన్నాదురై కరుణానిధి వంటినేతలపేర్లను విస్మరించారనిడిఎంకెసభ్యులు పెద్ద ఎత్తున ధ్వజమెత్తారు. డిఎంకె ప్రతిపాదిస్తున్న ద్రవిడియన్ నమూనా అన్న పదాలను కూడా విడిచిపెట్టారు. ఆర్ ఎన్‌రవి సభనుంచి వెనువెంటనే నిష్క్రమించారు. జాతీయ గీతాలాపనకు సైతం వేచి ఉండకుండా వెళ్లిపోయారు. మంత్రులు,సభ్యులకు పంపిణీచేసిన ప్రసంగం కాపీని ఉదహరిస్తూ తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకెస్టాలిన్ గవర్నర్ ప్రసంగంపై తీర్మానాన్ని ప్రతిపాదించారు. అంతేకాకుండాసభ్యులకు పంపించిన ప్రసంగం కాపీలను కూడా ప్రస్తావించారు. అసెంబ్లీ సాంప్రదాయాలకు విరుద్ధంగా గవర్నర్ వ్యవహరించారని అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వెంటనే జోక్యంచేసుకుని గవర్నర్ రాజ్యాంగబద్ధులై ఉండేటట్లు ఆదేశించాలనలసూచించారు. డిఎంకెమిత్రపక్షం కాంగ్రెస్ వంటి పార్టీలుకూడా గవర్నర్‌ను వెంటనే రీకాల్‌చేయాలనిపట్టుబట్టాయి.

## టీచర్‌ను కత్తితో పొడిచిన విద్యార్థి

**న్యూఢిల్లీ, జనవరి 19:** ఢిల్లీప్రభుత్వ స్కూలులో ఒక విద్యార్థి పరీక్షలు జరుగుతున్న సమయంలోనే టీచర్‌ను పదేపదే కత్తితోపొడిచినట్లు పోలీసులు తెలిపారు. భూదేవ్ అనే టీచర్ ఈ స్కూలును సందర్శించి ప్రాక్టీకల్‌పరీక్షలను పరిశీలించడానికి ఇన్విజిలేటర్‌గా వచ్చారు. ఆయన్ను ఒక విద్యార్థి కత్తితో పదేపదే పొడిచినట్లు తేలింది. ప్రస్తుతం ఆతడిని బిఎల్‌కె కపూర్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు.

# శబరిమల ఆదాయం రూ.330 కోట్లు

**తిరువనంతపురం, జనవరి 19:** కేరళలోని శబరిమల ఆలయం గురించి తెలియని వారుండరు. ఏటేటా అయ్యప్ప దీక్ష తీసుకునే భక్తులు ఒక్కసారైనా వెళ్లాలనుకునే ప్రధాన పుణ్యక్షేత్రం శబరిమల. అందుకే యేటా కేవలం మూడు నెలలే అయ్యప్ప స్వాముల సీజన్ అయినప్పటికీ, శబరిమల వార్షిక ఆదాయం మాత్రం కోట్లల్లో ఉంటుంది. ఆ క్రమంలోనే ఈ యేడాది కూడా శబరిమల ఆలయానికి దాదాపు రూ.320 కోట్ల ఆదాయం వచ్చిందని ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు తెలిపింది. నేటితో వార్షిక తీర్థయాత్ర ముగియనుండడంతో ఆలయ ఆదాయాన్ని ప్రకటించింది ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు. జనవరి 14 నాటికి



శబరిమల కొండ ఆలయానికి మునుపెన్నడూ లేనంతగా గరిష్టస్థాయిలో రూ.320 కోట్ల ఆదాయం అందిందని ఆలయ బోర్డు సీనియర్ అధికారి తెలిపారు. ఇక 2018లో ఆలయానికి ఆదాయంగా వచ్చిన రూ.260 కోట్లు ఇప్పటివరకూ గరిష్ట ఆదాయంగా ఉండేది. అయితే రెండేళ్లపాటు వేధించిన మహమ్మారి విరామం తర్వాత పూర్తిస్థాయి తీర్థయాత్రకు అనుమతించింది ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు. ఆ కారణంగానే అన్ని ఆదాయ రికార్డులను, గణాంకాలను బద్దలుకొట్టింది ఈ యేడాది ఆదాయం. ఈ క్రమంలో ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు అధ్యక్షుడు కె.అనంతగోపాలన్ మాట్లాడుతూ, ఆలయానికి వస్తున్న భక్తుల సంఖ్య, ఆదాయం రెండూ చాలా ఎక్కువగా ఉన్నాయి. మేము ఇంకా లెక్కిస్తూనే ఉన్నాము. ఒకటి, రెండు రోజుల్లో పూర్తి స్థాయి ఆదాయం లెక్కలు రానున్నాయి. మకర సంక్రాంతి రోజున 2 లక్షల మదికిపైగా అయ్యప్ప భక్తులు ఆలయ సందర్శన చేశారు. వివిధ శాఖలు, యాత్రికుల సహకారంతో అంతా సజావుగా సాగింది. అయ్యప్ప ప్రసాదం నుంచే ఎక్కువ మొత్తంలో ఆదాయం వస్తుంది. దీని ద్వారా ఆలయానికి 60శాతానికిపైగా ఆదాయం సమకూరిందని తెలిపారు. కాగా శబరిమల ఆలయానికి అయ్యప్ప భక్తుల ఆగమనం ఈ యేడాది ఎక్కువగా ఉండడంతో ఆదాయం లెక్కల కోసం టిబిడి ఎక్కువ మంది సిబ్బందిని చేర్చుకోవాల్సి వచ్చింది. శబరిమల ఆదాయం నుంచే రాష్ట్రంలోని ట్రావెన్‌కోర్ ప్రాంతంలోని అనేక చిన్న దేవాలయాలకు, టిబిడి సిబ్బంది జీతాలను కూడా అందిస్తుంది బోర్డు. అయితే గత నెలలో కేరళ హైకోర్టు జోక్యం చేసుకుని రోజువారీ యాత్రికుల సంఖ్యను 90వేలకి పరిమితం చేసింది. కానీ పవిత్ర పర్వదినాలలో ఆ ఆదేశాలను రద్దుచేశారు. ఇక వార్షిక తీర్థయాత్ర సీజన్‌లో ఈ ఆలయం రెండుసార్లు తొక్కిసలాట వంటి పరిస్థితులను చూసింది. అంతేకాకుండా ఈ సీజన్‌లో ఆలయ సందర్శన కోసం దేశవ్యాప్తంగా ఉన్న భక్తులు లక్షలాది సంఖ్యలో వస్తుంటారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 134

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,81,505

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి18:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 134 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,81,505కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,48,815మంది కోలుకోగా 1962మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,728కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,992కి చేరగా,79,88,445 మంది వరకు కోలుకున్నారు.1,48,420మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,332కి చేరింది.అందులో 67,56,475మంది కోలుకున్నారు.71,570మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,577 చేరింది.అందులో 40,32,164మంది కోలుకున్నారు.40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,584కి చేరింది.అందులో 35,56,482 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# మిశ్రాకు బెయిలిస్తే సమాజానికి తప్పుడు సంకేతాలు

## లఖింపూర్‌ఖేరికేసులో సుప్రీంకు యుపి ప్రభుత్వం

**న్యూఢిల్లీ, జనవరి 19:** లఃంపూర్‌ఖేరి జిల్లాలోని టికునాలో జరిగిన రైతులపై మంత్రికాన్వాయ్ దూసుకుపోవడం ఆపై ఆరుగురు రైతులు సిబ్బంది జర్నలిస్టు సైతం చనిపోయిన సంగతి తెలిసిందే. ఈకేసులో సుప్రీంకోర్టు బెయిల్‌పిటిషన్ వాదనలు జరుగుతున్నాయి. మంత్రి కుమారునికి బెయిల్ ఇస్తే సమాజంలో తప్పుడు సంకేతాలు పోతాయని ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వివరించింది. అదనపు అడ్వకేట్‌జనరల్ ఉత్తరప్రదేశ్ గరిమా పరిషద్ తరపున వాదనలు వినిపిస్తూ ఇదొక హేయకరమైన చర్య అని, అత్యంత దారుణమైన నేరమని ఇలాంటికేసుల్లో బెయిల్ ఇస్తే



సమాజంలోకి తప్పుడు సంకేతాలుపోతాయని వాదించారు. సుప్రీం బెంచ్‌పై జస్టిస్ సూర్యకాంత్ జస్టిస్ జెకె మహేశ్వరిలు ఉన్న బెంచ్‌పైకి ఈ పిటిషన్ విచారణకు వచ్చింది. హేయకరమైన చర్య అని, అత్యంత దారుణమైననేరమన్న వెర్షన్లపై తాము వ్యాఖ్యానించబోమని సుప్రీం వెల్లడించింది. కేవలం ఈ నేరంలో మంత్రి కుమారడి పాత్ర ఉందని మాత్రమే పరిగణనలోనికి తీసుకుంటున్నట్లు తెలిపారు. మంత్రికుమారుడు ఏదైనా ఎక్కడయినా సాక్ష్యాలు తొక్కిపెట్టి, చెరిపివేసేందుకు ఏమైనా ప్రయత్నించారా అని సుప్రీం బెంచ్‌ప్రశ్నించింది. దీనికి ఎఎజి స్పందిస్తూ ఇప్పటివరకూ అలా జరగలేదని చెప్పారు. సీనియర్ న్యాయవాది దుష్యంత్‌దవే మాట్లాడుతూ ఇలాంటికేసుల్లో బెయిల్ మంజూరుచేస్తే సమాజానికి తీవ్రస్థాయి వ్యతిరేకసందేశం పోతుందని, ఇదొక కుట్రకేసు అని వ్యూహాత్మక హత్య అని ఛార్జిషీట్‌నుంచే తాను చూపిస్తానని ఆయనొక శక్తివంతమైన వ్యక్తికుమారుడని, అంతేకాకుండా ఒక ప్రభావశీల న్యాయవాది ఆయనకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు. సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి మిశ్రా తరపున వాదనలు వినిపిస్తూ దవే వాదనలను కొట్టిపారేసారు. ఏమిటిది? ఎవరుశక్తిమంతులు, మనం ప్రతిరోజూ హాజరవుతున్నాం. బెయిల్ మంజూరు చేయకుండా ఉండేందుకు ఇదొక షరతు అనుకోవాలా అని రోహత్గి తీవ్రస్వరంతో వాదనలు వినిపించారు. ఏడాదికిపైగా తన క్లయింటును కస్టడీలోనే ఉంచారని, ఏస్థాయిలో విచారణజరుగుతుందో మీకే తెలుస్తున్నదని బెంచ్‌దృష్టికి తెచ్చారు. ఈ విచారణ ఏడెనిమిదేళ్లపాటుకొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈకేసులో ఫిర్యాది జగ్‌జీత్‌సింగ్ ప్రస్తావిస్తూ ఆయన ఎంతమాత్రం ప్రత్యక్ష సాక్షికాదని, ఎవరోచెప్పినదాన్ని తీసుకని ఆయన ఫిర్యాదుచేసారని ఆయన ఫిర్యాదు పరిగణనలోకి తీసుకోకూడదన్నారు. ఆయన కేవలం ఫిర్యాది మాత్రమేనని ప్రత్యక్ష సాక్షి కాదని వాదించారు. భారీ ఎత్తున ప్రజలు ఆప్రాంతంలో ఉన్నారని, అత్యంత దారుణంగా మేం కారును వారిపైకి పోనిచ్చామని చెపుతున్నారని, ఎఫ్ఐఆర్‌ను కూడా ప్రత్యక్షసాక్షి కాని వ్యక్తి చెపితే ఫిర్యాదును నమోదుచేసారని రోహత్గి వెల్లడించారు. మొదటిదశలోనే తన క్లయింట్‌కు బెయిల్ ఒచ్చిందని, ఇది ఎంతమాత్రం కట్టుకథ కాదని, తన కథలో వాస్తవం ఉందని రోహత్గి వాదించారు. తన క్లయింట్ నేరగాడు కాదని, ఎలాంటి పాతచరిత్రకూడా లేదని అన్నారు. 2021 అక్టోబరు 3వ తేదీ లఃంపూర్‌ఖేరి జిల్లాలోని టికునా గ్రామంలో జరిగిన హింసదో ఎనిమిది మందిచనిపోయారు. యుపి డిప్యూటిసిఎం కేశవ్‌ప్రసాద్‌మౌర్య ఆ ప్రాంతానికి వస్తున్న సమాచారంపై ఆయన్ను నిలదీసేందుకు ఆప్రాంతంలో రైతులు నిరసనలె తెలిపారు. యుపి పోలీసుల ఎఫ్ఐఆర్‌ప్రకారం నలుగురురైతులమీదికి మంత్రి కుమారుడు ఆశిశ్‌మిశ్రాకూర్చున్న ఎస్‌యువి దూసుకపోయిందని, ఈ సంఘటనతో డ్రైవర్; మరో ఇద్దరు బిజెపి కార్యకర్తలను రైతులు ఆగ్రహంతో దాడులుచేసారని, ఒక జర్నలిస్టుకూడా ఈ హింసలో చనిపోయారన్నారు. గత ఏడాది డిసెంబరు ఆరవ తేదీ విచారణచేస్తున్న కోర్టు ఆశిష్‌మిశ్రాపై అభియోగాలునమోదుచేఇసంది. ఆయనతోపాటు మరో 12 మందిపైనా అభియోగాలునమోదుచేసి హత్య, నేరపూరిత కుట్రల వంటి సెక్షన్లు నమోదుచేసింది. ఆశిష్‌మిశ్రాతోపాటు మొత్తం 13 మందిని నిందితులుగాచేర్చిన పోలీసులు ఐపిసి 147, 149, చట్టవ్యతిరేక సమూహాం, హత్య 302, హత్యాయత్నం 307కింద కేసులునమోదుచేసింది. 427 ఐపిసి, 120బి మోటారు వాహనచట్టం 177 కిందకూడా కేసులునమోదుచేసింది. నిందితులు 12 మంది అంకిత్‌దాస్, నందన్‌సింగ్ బిస్త్, లతీఫ్‌కాలే, సత్యం అలియాస్ సత్యప్రకాష్ త్రిపాఠి, శేఖర్‌భర్తి, సుమిత్ జైస్వాల్, ఆశిష్ పాండే, లవ్‌కుశ్ రాణా, శిశుపాల్, ఉల్లాస్‌కుమార్ అలియాస్ మోహిత్‌త్రివేది, రింకు రాణా, ధర్మేంద్ర బంజారాలపై కేసులునమోదుచేసి అరెస్టుచేసింది. ప్రస్తుతం వారంతా జైలులో ఉన్నారు. గత ఏడాది డిసెంబరు 12వ తేదీ బెయిల్‌పటిషన్‌పై విచారణచేసిన సుప్రీం రాష్ట్రప్రభుత్వ స్పందనను కోరింది. ఆశిష్‌మిశ్రా బెయిల్ పిటిషన్‌ఖు మంజూరుచేస్తే సమాజానికి తప్పుడుసంకేతాలు పోతాయని, ఆయనపై నమోదుచేసిన అభియోగాలు తీవ్రస్థాయిలోఉన్నాయన్నారు.

# ప్రధాని మోడీకి జైకొట్టిన హైకమాండ్

**న్యూఢిల్లీ, జనవరి 19:** ప్రధాని నరేంద్ర మోడీపై బిజెపి జాతీయ కార్యవర్గం ప్రశంసల వర్షం కురిపించింది. దేశానికే కాదు మొత్తం ప్రపంచానికే ఆయన సుప్రీం నేత అని, అత్యంత



ప్రజాదరణ కలిగిన నేత అని చెప్పుకొచ్చింది. ప్రపంచ భవిష్యత్తుకు రక్షకుడిగా మోడీ నాయకత్వంలోని భారతదేశం అవతరించిందని పేర్కొంటూ రాజకీయ తీర్మానాన్ని పాస్ చేసింది. జి20, షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల సదస్సులకు మోడీ నాయకత్వంలోని భారతదేశం అధ్యక్షత వహిస్తోందని, దేశ చరిత్రలో కొత్త అధ్యాయాలు లిఃస్తోందని కొనియాడింది. మనదేశ బలం, సామర్థ్యాల గురించి మొత్తం ప్రపంచం తెలుసుకుందని, కరోనా సంక్షోభం, రష్యా, ఉక్రెయిన్ యుద్ధం వంటి సందర్భాల్లో ఇండియా సామర్థ్యం ఏంటో బయటపడిందని పేర్కొంది. పర్యావరణం, ప్రకృతి, మానవత్వాన్ని కాపాడే విషయంలో ప్రపంచానికి భారతదేశం నాయకత్వం వహిస్తుందని చెప్పుకొచ్చింది. దేశానికే కాదు ప్రపంచానికే సుప్రీం, అత్యంత ప్రజాదరణ కలిగిన నేత ప్రధాని మోడీని బిజెపి జాతీయ కార్యవర్గం అభినందిస్తోంది అని తీర్మానంలో బిజెపి పేర్కొంది. బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశాల్లో ఆమోదించచిన రాజకీయ తీర్మానాన్ని విడుదల చేసింది. ఒకే ఏడాదిలో జి20, ఎస్‌సివో, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి వంటి ప్రతిష్టాత్మక సంస్థల సదస్సులకు అధ్యక్షత వహించడం, మనదేశశక్తిని ప్రపంచ దేశాలు గుర్తిస్తున్నాయని చెప్పేందుకు నిదర్శనమని వివరించింది. నిరాధార ఆరోపణలు ఎక్కువ కాలం నిలబడవు. గుజరాత్ అల్లర్ల కేసులో 20 ఏళ్లపాటు మోడీని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రతిపక్షం ప్రయత్నించింది. కానీ ఈ అవమానాలను ప్రధాని మోడీ నీలకంఠుడిలా భరించారు. దేశ అభివృద్ధి కోసం పాటు పడ్డారు. అల్లర్ల కేసులో మోడీకి సుప్రీంకోర్టు క్లీన్ చిట్ ఇచ్చి ప్రతిపక్షాల తప్పుడు ప్రచారానికి ముగింపు పలికింది అని బిజెపి పేర్కొంది.



# రాహుల్ గాంధీ ‘ పప్పు’ కాదు

## వెరీ స్మార్ట్: ఆర్‌బిఐ మాజీ గవర్నర్

**న్యూఢిల్లీ, జనవరి 19:** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ ప్రశంసలు కురిపించారు. రాహుల్ గాంధీ పప్పు కాదని ఆయన నిజంగా చాలా స్మార్ట్ అంటూ కితాబిచ్చారు. దావోస్‌లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సుకు హాజరై రఘురామ్ రాజన్ ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ రాహుల్‌కు ప్రాధాన్యతలు ఏమిటన్న విషయంతో పాటు నష్టాలను అంచనా వేయగల సామర్థ్యం ఉందన్నారు. రాహుల్ గాంధీకి పప్పు అనే ఇమేజ్ రావడం దురదృష్టకరమని నిజానికి ఆయన తెలివైన వ్యక్తి అని అన్నారు. దాదాపు పదేళ్లపాటు వారితో కలిసి సన్నిహితంగా ఉన్నానని అనేక విషయాల్లో రాహుల్ సమర్థుడు అని ప్రశంసలు కురిపించాడు. రాజకీయాల్లోకి రాబోతున్నట్లు వస్తున్న వార్తలను ఈ సందర్భంగా రాఘురామ్ రాజన్ ఖండించారు. ఇటీవల రాజస్థాన్‌లో జరిగిన భారత్ జోడో యాత్రలో రాఘురామ్ రాజన్ రాహుల్ గాంధీతో కలిసి నడిచారు. భారత్ జోడో యాత్ర విలువల కోసం కట్టుబడి ఉండడంతోనే ఆ యాత్రలో తాను పాల్గొన్నట్లు వివరించారు. తాను ఏ రాజకీయ పార్టీలో చేయబోవడం లేదన్నారు.

## ఎన్నికలలో నకిలీ వార్తలకు చెక్!

### ఇకపై వాటికి స్టిక్కర్లు

**న్యూఢిల్లీ, జనవరి 19:** భారతదేశం లాంటి సువిశాల దేశంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించడం పెద్ద టాస్క్. ఎక్కడ తప్పులు దొర్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నప్పనటికీ, అనేక చోట్ల పొరపాట్లు బహిర్గతం అవుతూనే ఉన్నాయి. మరికొన్ని సందర్భాల్లో తప్పుడు కథనాలు ఓటర్లను మరింత కన్ఫ్యూజన్‌ను క్రియేట్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికలలో తప్పుడు ప్రచా రాలను అరికట్టేందుకు ఎన్నికల సంఘం వినూత్న ఆలోచన చేస్తోంది.

# ఢిల్లీ మహిళా కమిషన్ చీఫ్‌ను కారుతో లాక్కెళ్లిన క్యాబ్ డ్రైవర్

**న్యూఢిల్లీ, జనవరి 19:** మహిళల రక్షణను పరిరక్షించి, పర్యవేక్షించే మహిళా కమిషన్ చైర్ పర్సన్‌కే వేధింపులు ఎదుర య్యాయి. ఢిల్లీ మహిళా కమిషన్ చీఫ్ స్వాతి మలివాల్‌తో ఓ క్యాబ్ డ్రైవర్ అసభ్యంగా ప్రవర్తించాడు. అంతేకాకుండా కారుతో 10 నుంచి 15 మీటర్ల దూరం లాక్కెళ్లాడు. ఢిల్లీలోని ఎయిమ్స్ గేట్ 2 దగ్గర గురువారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది.కారు డ్రైవర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అతడిని హరీషన చంద్ర (47)గా గుర్తించారు. ఘటన సమయంలో అతడు మద్యం మత్తులో ఉన్నట్లు తేల్చారు. ఫుట్ పాత్‌పై స్వాతి తన టీమ్‌తో కలిసి నిలబడ్డారు. ఇంతలో అక్కడికి కారులో వచ్చిన హరీశ్



చంద్ర, తన కారులో కూర్చోవాలని స్వాతి మలివాల్‌ను అడిగాడు. దీంతో అతడిపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే స్వాతి చెయ్యి కారులో ఉండగానే విండో గ్లాస్‌నూ అతడు మూసేశాడు. అలాగే కొద్దిదూరం కారును నడిపి ఆమెను లాక్కెళ్లాడు అని పోలీసులు చెప్పారు. నిందితుడిపై 323, 341, 354, 509 సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని తెలిపారు. డిసెంబరు 31న రాత్రి స్కూటర్ వెళ్తున్న అంజలీ సింగ్ అనే మహిళను కొందరు కారుతో ఢీకొట్టారు. దాదాపు 12 కిలోమీటర్ల దూరం ఆమెను కారుతో ఈడ్చుకెళ్లారు. సంచలనం రేపిన ఈ కేసులో ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనను మరువకముందు స్వాతి మలివాల్‌కు అలాంటి పరిస్థితే ఎదురుకావడం ఆందోళనను కలిగిస్తోంది.

# కేరళలో ఎల్జేడి, జెడిఎస్ విలీనానికి ఉభయుల అంగీకారం

**కోజికోడ్, జనవరి 19:** కర్ణాటకలో కీలకరాజకీయ పార్టీగా ఉన్న జెడిఎస్ సెక్యూలర్‌పార్టీతో కేరళ ఎల్జేడి విలీనానికి అంతా సిద్ధం అయింది. జెడిఎస్‌కు మాత్యూ తామస్ రాష్ట్ర అధ్యక్షుడుగా కొనసాగుతారు. సెక్రటరీ జనరల్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్, పార్లమెంటరీబోర్డు ఛైర్మన్ పదవులు మాత్రం ఎల్జేడికి కేటాయించారు. పదమూదేళ్లపాటు ఉప్పునిప్పుగా కొనసాగిన లోక్‌తాంత్రిక్‌జనతాదళ్ చివరకు జెడిఎస్‌లో విలీనానికి ముందుకువచ్చింది. కేరళ రాష్ట్రయూనిట్‌కు మాథ్యూ థామస్ అధ్యక్షుడుగా వ్యవహరిస్తారు. ఇపుడు జెడిఎస్‌గా ఆపార్టీ కేరళలో ఉనికిలోకి వస్తోంది. అలాగే కేరళలోని అధికార కమ్యూనిస్టు మార్క్సిస్టుపార్టీ, వామపక్ష డెమొక్రాటిక్‌ఫ్రంట్‌లు రెండూ కూడా విలీనానికి ముందుకువచ్చాయి. రాష్ట్ర అధ్యక్షపదవిపై ఒక నిర్ణయానికి అవగాహనకు రావడం, కేబినెట్ బెర్త్ ఇవ్వడం జిల్లా, రాష్ట్రస్థాయిల్లో పార్టీ పదవుల పంపకం వంటివి కీలకంగా నడిచాయి. ఒకప్పుడు ఇదేపార్టీ జెడిఎస్‌కు అనుకూలంగా ఉండేది. తిరిగి వామపక్ష కూటమితోచేతులుకలిపింది.


**Municipal Corporation:Tirupati**

The Commissioner, Municipal Corporation, Tirupati invites Tender on e-Procurement platform from the "eligible contractors" for the following works.

| IFB No. | Name of the work | No.of works | ECV amount in Rupees in lakhs |
| --- | --- | --- | --- |
| IFB No. 276 to 301/GEN/22-23/ to, Date: -01-2023 | Formation of 80 feet Roads, 60 feet Roads and 40 feet Roads | 17 works | **2038.94** |
| Total | | 17 works | **2038.94** |

' For particulars please contact Municipal Engineer during office working hours (or) see e-Procurement market place : **https://tender.apeprocurement.gov.in.**

**Commissioner, Municipal Corporation, Tirupati**

# బర్డ్‌లో రోగులకు మరింత మెరుగైన వైద్యం

## - అన్నప్రసాదం నాణ్యతపై జెఇఒ సదాభార్గవి తనిఖీలు



**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న తిరుపతి బర్డ్‌ఆస్పత్రిలో రోగులకు మరింత మెరుగైన వసతులు, వైద్యం అందించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి జెఇఒ సదాభార్గవితెలిపారు. రోగులకు అందిస్తున్న పాలు, అన్నప్రసాదం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం ఉదయం జెఇఒ సదాభార్గవి బర్డ్ ఆస్పత్రికి చేరుకుని వైద్యం అందుకునేందుకు వేచి ఉన్న ఓపి రోగులను, వారి సహాయకులను, వార్డుల్లో వైద్యం అందుకుంటున్న రోగులను కలసి పలకరించారు. ఇక్కడ సదుపాయాలపై ఆమె అధికారులతో కలసి ఆరా తీశారు. బర్డ్ ఆస్పత్రిపై నమ్మకంతో రోగులు వైద్యం అందుకునేందుకు ఇక్కడకు వస్తుంటారని, వారికి మెరుగైన వసతులు, వైద్యం అందించే దిశగా అవసరమైన కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రి ముందు, వెనుక మొక్కలు పెంచి ఆహ్లాదకర వాతావరణం కల్పించాలన్నారు. ఆస్పత్రి కొత్తబ్లాక్‌లో కేఫ్తెరియా, పాతబ్లాక్ వద్ద ఖాళీస్థలంలో రోగులు వారి సహాయకులకు క్యాంటీన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆస్పత్రిలోని కారిడార్లు, వార్డుల ఆవరణ శుభ్రంగా ఉంచాలని, మరింత అందంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. కృత్రిమ అవయవాల తయారీ కేంద్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధంచేయాలని , రోగులు ఆస్పత్రిలోచేరినప్పటి నుంచి డిశ్చార్జి అయ్యే వరకు చేసిన వివిధ రకాల పరీక్షలు,అందించిన వైద్యం కంప్యూటరైజ్డ్ చేయాలని జెఇఒ ఆదేశించారు.

జెఇఒ వెంట బర్డ్ ఆస్పత్రి ప్రత్యేక అధికారి డాక్టర్ ఆర్.రెడ్డప్పరెడ్డి, అదనపు ఆరోగ్యఅధికారి డాక్టర్ సునీల్‌కుమార్,సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ కిశోర్ ,ఇఇ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# 28న ఉదయం నుంచి రాత్రి వరకు వాహనసేవలు!

## - సూర్యప్రభతో మొదలై చంద్రప్రభతో ముగింపు



**తిరుమల, జనవరి 19ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల కొండపై ఈనెల 28వతేదీ శనివారం రథసప్తమి,సూర్యజయంతి పర్వదినాన ఉదయం నుంచి రాత్రి వరకు నిరంతరాయంగా ఏడువాహనసేవలు ఊరేగనున్నాయి. సాధారణంగానే మాఘమాసంలో వచ్చే సప్తమి తిధిన సూర్యజయంతి జరుపుకోవడం విశేషం. ఆరోజు దేవదేవుడు ఏడు కొండల వెంకన్న ఏడువాహనాలపై భక్తులకు దర్శనమిస్తాడు. తొలి వాహనంగా సూర్యప్రభ, చిన్నశేష, గరుడ, చక్రస్నానం, హనుమంత, కల్పవృక్ష, సర్వభూపాల వాహనాలతో బాటు చివరగా రాత్రి 8గంటలకు చంద్రప్రభ వాహనంపై మలయప్ప స్వామి దర్శనమివ్వనున్నారు. బ్రహ్మోత్సవాల తరహాలోనే మినీబ్రహ్మోత్సవాన వాహనసేవల వీక్షణకు భక్తులు అశేషసంఖ్యలోతిరుమలకు చేరుకోనున్నారు. ఆలయ మాఢవీధుల్లో దాదాపు 1.50లక్షలమంది భక్తులు కూర్చుని వాహనసేవలువీక్షించేందుకు వీలుగా గ్యాలరీలు ఏర్పాటు, భక్తులకు ఉదయం నుంచి రాత్రి వరకు అల్పాహారం, అన్నప్రసాదాలు, తాగునీరు. కాఫీ, పాలు,టీ నిరంతరాయంగా పంపిణీ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఉదయం 5.30గంటలకే సూర్యవాహనం: సూర్యజయంతి పర్వదినం పురస్కరించుకుని 28వతేదీ ఉదయం 5.30గంటలకే మలయప్పస్వామి ఉభయ నాంచారులతో కలసి వాహనమండపం నుంచి తొలివాహనంగా సూర్యప్రభవాహనాన్ని అధిరోహించి ఊరేగుతారు. ఆ తరువాత వరుసగా ఉదయం 9గంటలకు చిన్న శేషవాహనం, ఉదయం 11గంటలకు గరుడ వాహనం , మధ్యాహ్నం 1గంటకు హను మంత వాహనం, మధ్యాహ్నం 2 గంటలకు చక్రస్నానం, సాయంత్రం 4 గంటలకు కల్పవృక్షవాహన, సాయంత్రం 6గంటలకు సర్వభూపాలవాహనం, రాత్రి 8గంటలకు చంద్రప్రభవాహన సేవలు జరుగుతాయి. ప్రతి వాహనంలోనూ శ్రీవేంకటేశ్వరుని ఉత్సవ మూర్తులు శ్రీదేవిభూదేవిసమేత శ్రీమలయప్పస్వామివారు ఒక్కో వాహనంపై ఒక్కో విశిష్టతతో ఊరేగి భక్తులను కటాక్షించనున్నారు. 28వతేదీశనివారం ఆలయంలో అన్ని సేవలు రద్దుచేశారు. విఐపి బ్రేక్ దర్శనాలు రద్ద య్యాయి. పూర్తిగా సర్వదర్శనంలోనే భక్తులు మూలవిరాట్టును దర్శించుకోవాల్సి ఉంది.



# సామాన్య భక్తుల గదుల అద్దె రూపాయి కూడా పెరగలేదు

## :టిటిడి బోర్డు సభ్యుడు పోకల

**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తిరుమలకు వచ్చే భక్తులకు వసతికోసం కేటాయించే అద్దె గదుల పై అపోహలు వద్దని, శ్రీవారి భక్తులు దుష్ప్రచారాన్ని నమ్మవద్దని టిటిడి పాలకమండలి సభ్యుడు పోకల అశోక్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. తిరుమలలో టిటిడి వసతి గదులకు సంబంధించిన వాస్తవాలను ఆయన వివరించారు. తిరుమలలో సామాన్యభక్తుల సౌకర్యార్థం 7వేల వరకు గదులు ఉన్నాయి. ఇందులో 5వేల గదులు 50 రూపాయలు, 100 రూపాయలు అద్దెతో భక్తులకు అందిస్తున్నారు. 75శాతం సామాన్యభక్తులకు అందుబాటులోనే టిటిడి యాజమాన్యం సౌకర్యవంతమైన వసతులను అందిస్తోంది. పలు చోట్ల ఉన్న ఈ ఐదువేల గదులను 120 కోట్ల రూపాయలు వెచ్చించి ఆధునీకరణ చేయడం జరిగింది. ఒక్కరూపాయి కూడా అదనంగా అద్దెను పెంచలేదన్నారు. అలాగే 1,250 గదులు వెయ్యి రూపాయలు(రూ.1,000/-)టారిఫ్‌తోనే ఉన్నవి ఆన్‌లైన్‌ద్వారా 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు బుక్‌చేసుకునే భక్తులు అడ్వాన్స్ అకామిడేషన్ ఆప్షన్ ద్వారా బుక్‌చేసుకునేందుకు 1,250 గదులు అందు బాటులో ఉన్నాయి. మిగిలిన 1,250 గదులు పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలో వివిఐపిల కేటాయింపులకు కేటా యించడం జరిగింది. వివిఐపిలకు కేటాయించే గదుల్లోనే 170 గదుల్లో ఆధునీకరణ, అత్యాధునిక సౌకర్యాలు గీజర్లు, ఏసిలు, నాణ్యమైన కొయ్య మంచాలు, దివాన్ ,టివి తదితర వసతులు కల్పించబడింది. ఈగదుల అద్దె మాత్రమే పెంచడం జరిగిందన్నారు. సామాన్యభక్తులు కోసం ఉన్న 50,100 రూపాయలు గదుల్లో అన్ని సౌకర్యాలు కల్పించడంతో విద్యుత్ ఛార్జీలు. ఇతర నిర్వహణ ఖర్చులు రోజుకు 250 రూపాయలు వ్యయం అవుతుందని అయినా సామాన్యభక్తులపై భారం వేయలేదన్నారు. ఇవిగాక తిరుమలలో సామాన్యభక్తులకు నాలుగు వసతి సము దాయల్లో దాదాపు 7,400 లాకర్లులో దాదాపు 15వేల మంది వరకు భక్తులకు ఉచితంగా బస కల్పిస్తోంది. ఇంకా రానున్న రోజుల్లో మరో 5వేలమంది భక్తులకు ఉచితంగా వసతి,లాకర్లు, మరుగుదొడ్లు, స్నానపగదులు కల్పించేందుకు పిఎసి 5కూడా నిర్మించనున్నట్లు సభ్యుడు పోకల అశోక్‌కుమార్ తెలిపారు.

# మహాశివరాత్రి లోపల అయిదు ఆలయాల కుంభాభిషేకానికి సన్నాహాలు

## చల్లేశ్వరస్వామి ఆలయ పనులను పరిశీలించిన చైర్మన్



**శ్రీకాళహస్తి,జనవరి 19 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తూ జీర్ణోద్ధారణ పనులు శరవేగంగా జరుగుతున్న ఐదు ఆలయాలకు కుంభాబిషేకం జరపటానికి సన్నాహాలు చేస్తున్నట్లు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు.గురువారం పట్టణంలోని పానగల్‌లో వెలసిన చల్లేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న జీర్ణోద్ధారణ పనులను ఆలయాధికారులతో కలసి పరిశీలించారు.పనులను పరిశీలించిన ఆయన ఇంజనీర్లు, కాంట్రాక్టర్లను పనులు యుద్ధ ప్రాతిపదికపై పూర్తి చేయాలని ఆదేశించారు.పురాణ ప్రసిద్ధి చెందిన చల్లేశ్వరస్వామి ఆలయం పనులను చేపట్టారు. అలాగే ఇక్కడ నందీశ్వర విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు రూ.14లక్షలతో చేపట్టారు. పురాతనమైన ఆలయం చుట్టూ గృహాలు ఏర్పడటంతో బయటకు ఆలయం కనబడటం లేదు.దాంతో ఇక్కడ చక్కటి ఆర్చి నిర్మాణాన్ని చేపట్టారు. ఆలయంలోపల ఫ్లోరింగ్ దెబ్బతినటంతో దానిని బాగు చేయటానికి ఆదేశించారు. ఇక్కడ కొత్తగా నందీశ్వరవిగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా తాను బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సుమారు 10 నెలలుగా పురాతనమైన ఆలయాల జీర్ణోద్ధారణకు ప్రాధాన్యత ఇచ్చినట్లు వివరించారు.అంతేకాక కనకాచలంపై వెలసిన కనక దుర్గమ్మ ఆలయ బాగు చేసి కుంభాభిషేకం నిర్వహించినట్లు వివరించారు. విజ్ఞాన గిరిపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం అబివృద్ధి చేపట్టి ఇక్కడ కుంభాభిషేకం జరిపించామన్నారు. ప్రస్తుతం చల్లేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. చల్లేశ్వరస్వామి ఆలయ కుంభాభిషేకానికి సంబంధించి వేదపండితులతో చర్చించారు. చల్లేశ్వరస్వామి ఆలయం శాండ్‌బ్లాస్టింగ్ పనులను రూ.16లక్షలతో చేపట్టారు. శాండ్‌బ్లాస్టింగ్ పనులు పూర్తి కావటంతో ఆలయానికి కొత్త శోభ చోటు చేసుకుంది.అనుబంధ ఆలయాల రూపు రేఖలు మార్చి రాబోవు తరాలకు ఆలయాల ప్రాశస్త్యం తెలియజేయు విధంగా చర్యలు తీసుకుంటున్నామని చైర్మెన్ వివరించారు.ఈ పరిశీలనల్లో పాలకమండలి సభ్యుడు సాధన మునస్వామి, ఇఇ మురళీధర్‌రెడ్డి, ఎఇఇ వేణుగోపాల్‌రెడ్డి, శోభారాణి, వర్క్ ఇన్స్పెక్టర్ సూర్యప్రకాష్, వైకాపా ప్రతినిధులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఏర్పాట్లపై 21న సమీక్ష: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఈ నెల 21న నిర్వహించనున్నట్లు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారకశ్రీనివాసులు తెలిపారు.సమావేశం దేవస్థానం పరిపాలనా భవనంలో శాసనసభ్యులు బియ్యపుమధుసూధనరెడ్డి పర్యవేక్షణలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ ఏడాది గతం కన్నా భిన్నంగా,ఘనంగా నిర్వహించుటకు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పలు సూచనలు చేసారన్నారు.ఆయన ఆదేశాల మేరకు ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికపై జరుగుతున్నాయని శ్రీనివాసులు వివరించారు.ఇప్పటికేశివరాత్రిబ్రహ్మోత్సవాలకు సంబంధించిన పనులను ఇంజనీరింగ్ విభాగం యుద్ధ ప్రాతిపదికపై చక చకా చేస్తున్నారన్నారు. ఈ ఏడాది శివరాత్రికి గతం కన్నా భక్తులు అత్యధికంగా హాజరయ్యే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు వచ్చిన భక్తులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా వచ్చిన భక్తులకు సత్వర, సుదర్శనం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయని వివరించారు.ఈ ఏడాది మహాశివరాత్రి పర్వదినాన స్వామి దివ్యసన్నిధిలో భక్తులకు సుదర్శనం, సత్వర దర్శనం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.ఈ మేరకు గతానుభవాలతో ఇంజనీరింగ్ అధికారులు క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇక శివరాత్రి పర్వదినాన ఆలయంలో స్వామి అమ్మవార్ల దర్శనాలు, లింగోద్భవ అభిషేకాలు, దర్శనాలకు సంబంధించి ఎలాంటి ఇబ్బంది లేకుండా సామాన్య భక్తులకు సైతం లింగోద్భవ అభిషేక దర్శనం కల్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని శ్రీనివాసులు వివరించారు.

అధికారుల మధ్య సమన్వయం కోసమే : శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి, వార్షిక బ్రహ్మోత్సవాల్లో అన్ని ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం అవసరమని శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు. బ్రహ్మోత్సవాలు 13 రోజులు నిర్వహిస్తారని అయితే ఆలయం లోపల ఒకే ఒక రోజు ఉత్సవాలు ఉంటాయని మిగిలిన 9రోజులు ఉత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలకే ప్రాధాన్యత ఉంటుందన్నారు.కాబట్టి గ్రామంలో జరుగు ఉత్సవాలకు సంబంధించి దేవస్థానం సిబ్బంది, అధికారులు, పోలీసు,మున్సిపల్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్అండ్‌బి శాఖల మధ్య సమన్వయం ఎంతో అవసరమని శ్రీనివాసులు తెలిపారు.వారిని సమన్వయ పరచటానికి ఈ నెల 21న ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఉదయం 11 గంటలకు పరిపాలనాభవనంలో సమావేశం ఏర్పాటు చేసినట్లు శ్రీనివాసులు వివరించారు.

# అల్పులే ఆడంబరంగా పలుకుతారు సజ్జనుడు చల్లగా పలుకుతారు

## కంచు మోగినట్లు.. కనకంబు మోగునా అన్న నానుడిని ప్రతిపక్షపార్టీలు గుర్తెరిగి మననం చేసుకోవాలి

## - స్పష్టం చేసిన మంత్రి ఆర్‌కె రోజా

**కదిరి, జనవరి 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ నేతల అరుపులు ఆడంభరంగా పలుకుతున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి సజ్జనుడుగా నిండుకుండలా చల్లగా ఉన్నాడని, రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి ఆర్‌కె.రోజా స్పష్టం చేశారు. ఈ సందర్భంలో గురువారం కటారు పల్లిలో యోగి వేమన ఉత్సవాలకు మంత్రి రోజా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జడ్పి చైర్ పర్సన్ గిరిజమ్మ, ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ, సిద్దారెడ్డి, ఎమ్మెల్సీ ఇక్బాల్‌లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజలు మెచ్చిన ప్రజానాయకుడైన జగన్‌మోహన్‌రెడ్డిని అనవసరంగా విమర్శిస్తూనోరు పారేసుకుంటు న్నారని అలంటి తాటాకు చప్పుళ్లకు బెదిరేవారు ఎవరూ లేరంటే ఆమె విమర్శించారు. ముఖ్య మంత్రిజగన్ సారధ్యంలో రాష్ట్రం పురోగమన దిశగా దూసుకెళ్తోందన్నారు. పాదయాత్రలో ప్రజలకష్టాలను చూసిజగన్ చలించిపోయి ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం నడుం బిగించారన్నారు. ప్రజా కవి వేమన రచించిన పద్యాలు ప్రపంచ దేశాలకు మార్గ దర్శకంగా నిలిచాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర యంలో వేమన జయంతి ఉత్సవాలు నిర్వహించడం ఎంతో గర్వించ దగ్గ విషయం న్నారు. వేమన్న కలం నుంచి పురుడు పోసుకున్న పద్యాలు 350 సంవత్సరాలు



పూర్తి అయినా ఇప్పటి కాలమానపరిస్థితులకు అనుగుణంగా ఉన్నాయంటే వేమన గొప్పతనం ఎంత ఘనంగాఉందో అర్థం చేసుకోవాలన్నారు. వేమన పుట్టిన తెలుగు గడ్డపై మనం పుట్టడం అధృష్టంగా భావించాలన్నారు. పండితులతో పాటు పామరులు కూడా అర్థం చేసుకునే వేమన పద్యాలకు ఎన్ని యుగాలైె నామరణమే లేదన్నారు. 17 శతాబ్దం నుంచి ఇప్పటి వరకు ఆయన పద్యాలను పాడని వారు ఎవరూ ఉండరని తెలిపారు. అనంతరం వేమన సమాధిపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# తెలంగాణ సర్కార్ నిర్లక్ష్యంతో కాచిగూడ-బెంగళూరు వందేభారత్ రైలుకు బ్రేక్

## - రైల్వే నిర్వహించిన విభాగాల అభిప్రాయాల సేకరణలో వెల్లడైన వాస్తవం

**గుంతకల్లు రైల్వే, జనవరి 19 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సర్కారు నిర్లక్ష్యం కారణంగా కాచిగూడ-బెంగుళూరుల మధ్య ప్రారంభం కావాల్సిన వందేభారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు బ్రేక్ పడింది. రైల్వే మంత్రిత్వ శాఖ దేశ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న వందేభారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను తాజాగా ఉభయ తెలుగు రాష్ట్రాల మీదుగా, హైదరాబాద్ కాచిగూడ నుంచి బెంగుళూరుల మధ్య ప్రవేశ పెట్టాలనుకుంది. ఇందులో భాగంగా రైల్వేకు సంబంధించిన కీలక విభాగాల భిప్రాయాలు కోరింది. అఇయతే ఈమార్గంలో 56 కిలోమీటర్ల గద్వాల-కర్నూలు సెక్షన్‌లో మనోపాడు రైల్వే స్టేషన్ వద్ద రైల్వే విద్యదీకరణ విభాగం నిర్మించిన ట్రాక్షన్ సబ్ స్టేషన్ పూర్తి అయినప్పటికీ, తెలంగాణ రాష్ట్ర సర్కారు విద్యుత్ సరఫరా పనులు పూర్తి చేసే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ఈ మార్గంలో పనులు నత్తనడకన సాగుతున్నాయి. మనోపాడు రైల్వే ట్రాక్షన్, సబ్ స్టేషన్‌కు విద్యుత్ సరఫరాకానంత వరకు ఈ మార్గంలో విద్యుత్ రైల్లు పూర్తి స్థాయిలో తిరిగే అవకాశం లేదు. దీంతో ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లకు కర్నూలు-గద్వాల-మహబూబ్ నగర్ మధ్య డీజిల్ ఇంజిన్లతో రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాల సమాచారం. మనోపాడు రైల్వే ట్రాక్షన్ సబ్ స్టేషన్‌కు విద్యుత్ సరఫరా పూర్తి స్థాయిలో వచ్చాకే రాయలసీమజిల్లాల మీదుగా కాచిగూడ-బెంగుళూరుల మధ్య వందే భారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసుల నిర్వహణకు లైన్‌క్లియర్ లభించినట్లే.

# కుట్రలకు కేరాఫ్ చంద్రబాబు

## - మంచి మనసున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్

## - దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు

## - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ

## - 41వ డివిజన్‌లో గడపగడపకు మన ప్రభుత్వం



**అనంతపురం, జనవరి 19 ప్రభాతవార్త బ్యూరో** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు కుట్రలకు కేరాఫ్ అడ్రస్ అని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. వైసీపీ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కుట్రలు, కుయుక్తులు పన్నుతున్నారని అన్నారు. గురువారం ఉదయం నగరంలోని 41వ డివిజన్‌లో కార్పోరేటర్ గోగుల లక్ష్మిదేవి, డివిజన్ కన్వీనర్ రాధాకృష్ణతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని ప్రతి ఒక్కరికీ వివరించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను ప్రజలతో అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్ నాయకత్వంలోని ప్రభుత్వం సంక్షేమాన్ని ప్రతి గడపకు అందిస్తోందన్నారు. ఏ ఇంటికి వెళ్లినా ఏదో ఒక పథకం అందిస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే సాధ్యమైందని చెప్పారు. మనసున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని చేతల్లో నిరూపిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వానికి, సీఎం జగన్‌కు ప్రజల్లో గతం కంటే ఆదరణ పెరిగిందని, ఈ నేపథ్యంలోనే ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయన్నారు. చంద్రబాబు అంటేనే కుట్రలకు కేరాఫ్ అని, గతంలో ఎన్టీఆర్‌ను గద్దెదింపిన చరిత్ర ఆయనదని విమర్శించారు. అప్పట్లో ఎన్టీఆర్ రూ.2కి కిలో బియ్యం అందిస్తే చంద్రబాబు కిలో బియ్యాన్ని 5.50 చేశారని గుర్తు చేశారు. ఇప్పటికీ ఎన్టీఆర్ పేరుతో చంద్రబాబు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఇక లోకేష్ పాదయాత్రపై ఎమ్మెల్యే అనంత స్పందించారు. ఆయన పాదయాత్రను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. అనంతపురం నియోజకవర్గంలో టిడిపి హయాంలో అభివృద్ధి శూన్యమని, అప్పటి ఎంపి, ఎమ్మెల్యే, మేయర్లు ఆదిపథ్యపోరుతో కాలం వెళ్లదీశారన్నారు. తాము ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామన్నారు.

# శ్రీకాళహస్తిలో స్వర్గధామం ప్రారంభానికి సిద్ధం

**శ్రీకాళహస్తి,జనవరి 19 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో హిందూశ్మశానంలో సరైన సదుపాయాల్లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ శ్మశానం అభివృద్ధికి కొందరు కోర్టులను కూడా ఆశ్రయించి డైరెక్షన్స్ ఇప్పించుకున్నారు. కానీ గత ప్రభుత్వ హయాంలో ఈ సమస్య ఓ కొలిక్కి రాలేదు. అయితే 2019లో జరిగిన ఎన్నికల్లో వైకాపా తరపున పోటీ చేసిన శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి హిందూశ్మశానం అభివృద్ధికి హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటను తప్పని మధుసూధనరెడ్డి రూ.29కోట్లతో అత్యాధునిక సదుపాయాలతో నిర్మాణానికి రూపకల్పన చేసారు.ఈ మేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని పలు మార్లు కలసి అభ్యర్థించారు. మొదటి దశలో రూ.2.5కోట్ల నిధులతో మున్సిపాలిటి పనులు చేపట్టారు.స్వర్గధామం మొదటి దశ పనులు పూర్తి అయ్యాయి. ప్రభుత్వం రూ.9కోట్లతో ప్రతిపాదనలుకోరారు.



నిధులు వస్తాయని మున్సిపల్ అధికారులు ఆశిస్తున్నారు. శ్రీకాళహస్తికి తలమానికంగా హిందూశ్మశానికి కొత్త రూపును తీర్చి దిద్దటంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పట్టుబట్టి పనులు చేసారు.స్వర్ణముః నదిలో సుమారు 11 ఎకరాల స్థలాన్ని అధికారికంగా కేటాయించారు.ఇక్కడ నిర్మాణాలను చేపట్టారు.అయితే కొందరు నదిలో నిర్మాణాలు ప్రమాదకరమని విమర్శించారు.కానీ జీవనదిలో అస్తికలు నిమజ్జనం చేసినపుడు నదిలో నిర్మిస్తే తప్పేమిటని ముందుకు సాగారు.ఇక్కడ మూడు బర్నింగ్ యూనిట్లను ఏర్పాటుకు ప్రతిపాదించారు. అయితే ఇప్పటికే ఒక బర్నింగ్ యూనిట్ సిద్ధం చేసారు.ఇక్కడ నిర్మాణాలు నత్తనడకన సాగుటకు చెల్లింపులు' అడ్డంకిగా మారింది. పనులు చేసిన కాంట్రాక్టర్‌కు ఇంకా రూ.8లక్షలు బకాయి ఉండటంతో పనులు చేయటంలో కాంట్రాక్టర్‌చొరవ చూపలేదు.దాంతో పనులు చివరిస్థాయికి చేరింది.మరో నెలలో పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని భావిస్తున్నారు. శ్రీకాళహస్తిలోని స్వర్ణముః నదిలో నిర్మించిన ' స్వర్గధామం' పనులు నత్తనడకకు సంబంధించి మున్సిపల్ కమిషనర్ బి.బాలాజి నాయక్‌ను వివరణ కోరగా ఆయన ఇలా తెలిపారు.ఈ భవనాల నిర్మాణానికి సంబంధించి ఒరెండో దశ పనులకు ప్రభుత్వం ప్రతిపాదనలు కోరారని రూ.9కోట్లతో ప్రతిపాదనలు పంపామని వివరించారు. ఒక బర్నింగ్‌యూనిట్ సిద్ధమైందని తెలిపారు.దానిని ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.భారతదేశంలో ఎక్కడా లేని విధంగా రూపొందించుటకు శాసనసభ్యులు డిజైనింగ్ చేయించారని తెలిపారు.

# బంగారుపాళ్యంలో దక్షిణ భారత వాలీబాల్ పోటీలు

**బంగారుపాళ్యం, జనవరి 19 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శుక్రవారం నుండి 3 రోజుల పాటు దక్షిణ భారత వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు తులసీరెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం



వాలీబాల్ పోటీల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు తులసీరెడ్డి

స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెన్నై బ్లిట్జ్ ఆధ్వర్యంలో రూపే ప్రైమ్ వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దక్షిణ భారత దేశంలోని కేరళ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి ఆహ్వానిత క్రీడాకరులచే పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పురుషుల విభాగంలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీ జట్టు, కర్నాటక జట్టు, తమిళనాడు పోలీస్ జట్టు, మద్రాస్ యూనివర్సిటీ జట్టు పోటీ పడుతాయన్నారు. అలాగే మహిళా విభాగంలో కేరళ పోలీస్ జట్టు, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ జట్టు, ఈరోడ్ జట్టు, భారతీయ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జట్టు పోటీలో వుంటాయని వివరించారు. గెలుపొందిన జట్లకు వరుసగా రూ.40 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు ప్రోత్సాహక నగదు బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. మాజీ జడ్పీ ఛైర్మన్, జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు కుమార్‌రాజా మాట్లాడుతూ వాలీబాల్ క్రీడకు బంగారుపాళ్యం పెట్టింది పేరని గుర్తు చేశారు. ఈ క్రీడా మైదానం నుండి అంతర్జాతీయ వాలీబాల్ జట్టుకు తులసీరెడ్డి, అజయ్‌కుమార్‌రెడ్డి, జయప్రకాష్, కుమార్‌నాయుడులు ఎంపికైన విషయం గుర్తు చేశారు. ఈ పోటీల కోసం ప్రత్యేకంగా గ్యాలరీలు, ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేశామన్నారు. శుక్రవారం జరిగే ఈ పోటీలను టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ప్రారంభిస్తారని, ఆదివారం ముగింపు కార్యక్రమంకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీలు రెడ్డప్ప, మిధున్‌రెడ్డిలు, ఎమ్మెల్యే ఎంఎస్ బాబులు హాజరు అవుతారని పేర్కొన్నారు. ఆసక్తి గల వాలీబాల్ క్రీడాకారుల ఈ పోటీలను తిలకించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా వాలీబాల్ కోచ్ సుదర్శన్‌నాయుడు, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కోశాధికారి మురారి, బంగారుపాళ్యం సర్పంచ్ కృష్ణమూర్తి, ఉప సర్పంచ్ కామరాజు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు. చివరగా దక్షిణ భారత వాలీబాల్ పోటీల బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

# ఆర్థిక సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

## పోలీస్, రిజర్వ్ బ్యాంక్ అధికారులతో సిఎస్ శాంతికుమారి సమీక్ష



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 18:** ఆర్థికపరమైన సైబర్ నేరాల నియంత్రణ కోసం పోలీసు అధికారులు, రిజర్వ్ బ్యాంక్ అధికారులు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పేర్కొన్నారు. గురువారం బిఆర్‌కె భవన్‌లో ఆర్థికపరమైన సైబర్ నేరాల నియంత్రణపై ఏర్పాటైన రాష్ట్ర స్థాయి సమన్వయ సమావేశం (ఎస్ఎల్‌సిసి) ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కార్యకలాపాలు, ఆర్థిక మోసాలు, రియల్ ఎస్టేట్, చిట్ ఫండ్, డిపాజిట్‌ల సేకరణ తదతర అంశాలలో ప్రజల నుంచి అందిన ఆర్థిక లావాదేవీల ఫిర్యాదులు, వాటిపై న్యాయ స్థానాలలో నమోదైన కేసులను సమీక్షించారు. ఈ సమావేశంలో సిఎస్ శాంతికుమారి మాట్లాడుతూ, నాన్ బ్యాంకింగ్ తరహా లోన్ యాప్‌ల ద్వారా మోసపూరిత కార్యకలాపాలు గణనీయంగా పెరుగుతున్నందున, ఈ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తత చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆర్థికపరమైన నేరాలకు సంబంధించిన ఫిర్యాదులు పోలీస్ యంత్రాంగం దృష్టికి వచ్చిన వెంటనే, వాటిపై చర్యలకు తక్షణమే ఉపక్రమించాలని సిఎస్ పేర్కొన్నారు. సైబర్ నేరాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఈ సైబర్ ఆధారిత నేరాల నిరోధంపై ప్రజలను చైతన్య పరచడంతో పాటు అవగాహన చేపట్టాలని శాంతికుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌బిఐ రీజినల్ డైరెక్టర్ కె.నిఃల, ఆర్‌బిఐ జనరల్ మేనేజర్ రుచి, స్టాంపులు, రిజిస్ట్రేషన్ ఐజి రాహుల్ బొజ్జా, ఆర్థిక శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, హోం శాఖ ముఖ్యకార్యదర్శి జితేందర్, రాష్ట్ర సిఐడి విభాగం డైరెక్టర్ జనరల్ మహేశ్ భగవత్, సహకార శాఖ అదనపు రిజిస్ట్రార్ సుమిత్ర తదితర అధికారులు పాల్గొన్నారు.

## గ్రూప్-4కు 5.31 లక్షల దరఖాస్తులు

### గ్రూప్-2కు 42,100 ..

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లోని ఖాళీల కోసం తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) వివిధ నోటిఫికేషన్లను జారీ చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఇప్పటికే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 9168 గ్రూప్-4 ఉద్యోగాల భర్తీకి డిసెంబర్ 30 ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. గురువారం సాయంత్రం వరకు 5,31,498 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తులను ఈ నెల 30 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. డిసెంబర్ 30న ఒక దరఖాస్తు మాత్రమే రాగా.. డిసెంబర్ 31 నుంచి దరఖాస్తుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. రాష్ట్రంలోని 9168 గ్రూప్-4 పోస్టుల భర్తీకి టీఎస్ పీఎస్ సీ డిసెంబర్ 1న నోటిఫికేషన్ నంబర్ 19/2022ను జారీ చేసిన విషయం తెలిసిందే. గ్రూప్-4 ఉద్యోగాల్లో 6859 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, 1862 వార్డ్ ఆఫీసర్ పోస్టులు, 429 జూనియర్ అకౌంటెంట్ పోస్టులు, మరో 18 జూనియర్ ఆడిటర్ పోస్టులు ఉన్నాయి. ఇక రాష్ట్రంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న 783 పోస్టుల భర్తీ కోసం గ్రూప్-2 నోటిఫికేషన్‌ను జారీ చేసిన సంగతి తెలిసిందే. గ్రూప్-2 దరఖాస్తులను ఈ నెల 18 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. మొదటి రోజు సాయంత్రం వరకు 19,518 దరఖాస్తులు రాగా.. గురువారం 22,582 మంది దరఖాస్తు చేశారు. మొత్తంగా ఇప్పటి వరకు 42,100 మంది గ్రూప్-2 పోస్టులకు దరఖాస్తులు వచ్చినట్టు టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది.

## జర్నలిస్టుల రైల్వే పాసులను పునరుద్ధరించాలి

### 50 శాతం రాయితీని కొనసాగించాలి

### రైల్వే జిఎం ఆఫీసు ముందు టిడబ్ల్యుజెఎఫ్ ధర్నా

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** జర్నలిస్టుల రైల్వే పాసులను వెంటనే పున రుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సికింద్రాబాద్‌లోని సౌత్‌సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజ౦ ్(జీఎం)ఆఫీసు ముందు ధర్నా జర్నలిస్టు సంఘాలు గురువారం ధర్నా చేశాయి. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్), హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్సు(హెచ్‌యూజే), తెలంగాణ బ్రాడ్‌కాస్టింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్స్ అధ్వర్యంలో జర్నలిస్టులకు రైల్వేపాసులను పునరుద్దరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేయడం జరిగింది. అనంతరం రైల్వే జీఎం అరుణ్‌కుమర్ జైన్‌కు వినతిపత్రం సమర్పించినట్టు సంఘాల నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు బసవపున్నయ్య, జగదీష్, అరుణ్‌కుమార్, రఘు, సలీమా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టు యూనియన్ల నాయకులు మాట్లాడుతూ కరోనా కంటే ముందు వరకు జర్నలిస్టులకు రైల్వే పాసులు కొనసాగాయని గుర్తు చేశారు. కరోనా తరువాత జర్నలిస్టులకు ఇస్తున్న రాయితీ రైల్వే పాసులను ఎత్తివేశారని గుర్తు చేశారు. గతంలో మాదిరి గానే జర్నలిస్టులకు రైల్వే పాసులను తిరిగి పునరుద్దరించి కొనసాగించాలని డిమాండ్ చేశారు. రైల్వే పాసుల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలన్నారు. జర్నలిస్టులకు ఇచ్చే రైల్వే పాసులను కేంద్రం పునరుద్దరించకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. రైల్వే పాసుల రాయితీ విషయంలో కేంద్రం తీరు సరైంది కాదని నాయకులు మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఇవ్వడం లేదని.. ఎన్నో ఏళ్లుగా రాయితీతో కూడిన రైల్వే పాసులను ఇస్తున్నారని గత రెండు, మూడు ఏళ్ల నుంచే ఇవ్వడం లేదన్నారు. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో ఈ అంశంపై రాష్ట్రానికి చెందిన ఎంపీలు ప్రస్తావించాలని కోరారు.

## సచివాలయం కొత్త భవనం కింద మినీ రిజర్వాయర్

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సచివాలయ నూతన భవనం కింద మినీ రిజర్వాయరును ఏర్పాటు చేశారు. సచివాలయంలో పనిచేసే వేలాది మంది ఉద్యోగులు, సందర్శకుల అసరాలు, ప్రాంగణంలోని చెట్లు, పచ్చిక బయళ్లు తదితర వాటి నిమిత్తం కొత్త భవనం కింద ఈ మినీ రిజర్వాయర్‌ను నిర్మింప చేశారు. ఈ మినీ రిజర్వాయర్ సామర్థ్యం 2.50 లక్షల లీటర్ల నీటిని నిల్వ చేయవచ్చు. ?ఇందుకు అనుగుణంగా స్టోరేజీ ట్యాంక్‌ను సిద్ధం చేశారు. ఇది దాదాపు ఒక మినీ రిజర్వాయరులా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా ఈ మినీ రిజర్వాయరుకు మరో ప్రత్యేకత కూడా ఉంది. వర్షపు నీటిని ఒడిసి పట్టేలా దీన్ని నిర్మించారు. వర్షాలు కురిసే సమయంలో సచివాలయ భవనం నలువైపుల నుండి వచ్చే నీటిని ఈ మినీ రిజర్వాయర్‌లో చేరేలా ప్రత్యేక పైప్ లైన్ వ్యవస్థను సైతం ఏర్పాటు చేయడం విశేషం.

## ఉపాధ్యాయులకు జీరో స్టేషన్ సర్వీస్ ప్రాతిపదికన బదలీలు కల్పించాలి

### పాఠశాల డైరెక్టర్‌కు టిఎజెఎసి విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** త్వరలో ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులు చేపడుతున్న నేపథ్యంలో బదలీలకు సంబంధించి జీరో స్టేషన్ సర్వీస్ ప్రాతిపదికన ఉపాధ్యాయుల బదలీలకు అవకాశం కల్పించాలని టీచర్స్ అసోసియేషన్స్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీఏజేఏసీ) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అలాగే అప్‌గ్రేడ్ అయిన పండిట్, పీఈటీ(10479) పోస్టులపై హైకోర్టులో ఉన్న స్టే వెకేట్ చేయించి వారికి కూడా పదోన్నతులు కల్పించాలని కోరారు. టీఏజేఏసీ ఛైర్మన్ మణిపాల్‌రెడ్డి, కోఛైర్మన్లు సి జగదీష్, ఎం చెన్నయ్యలు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేనకు గురువారం విజ్ఞప్తి చేశారు. బదలీల్లో భాగంగా 317 జీవో బాధితులకు న్యాయం చేయడానికి జీరో స్టేషన్ సర్వీస్ ప్రాతిపదికన ఉపాధ్యాయులకు బదలీలకు అవకాశం కల్పించాలని.. గత బదలీల్లోని 2 సంవత్సరాల నిబంధనను తొలగించాలని కోరారు. అంతర్‌జిల్లా బదలీలు, మ్యూచువల్ బదలీలకు మరోసారి అవకాశం కల్పించాలన్నారు. బ్లాక్‌చేసిన 13 జిల్లాల్లోని స్పౌజ్ అప్పీల్స్ అన్నింటిని బదలీల షెడ్యూల్ కంటే ముందుగానే పరిష్కరించాలని కోరారు. బదలీలను ఆన్‌లైన్‌లో నిర్వహించాలని.. జిల్లాలు. మల్టీజోన్స్‌లోని అన్ని ఖాళీలను చూపించాలని కోరారు. 2018 బదలీల్లో వచ్చిన సమస్యలు రాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు ప్రకటించిన 10వేల పీఎస్‌హెచ్‌ఎం పోస్టులను కూడా పదోన్నతుల్లోనే భర్తీ చేయాలని కోరారు. ప్రమోషన్లు పొందిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేసి కొత్త స్టేషన్ నుంచి జీతభత్యాలు తీసుకునేవిధంగా ఆదేశాలు ఇవ్వాలని టీఏజేఏసీ నేతలు విజ్ఞప్తి చేశారు. పదోన్నతుల సీనియారిటీ లిస్టులో లోపాలు లేకుండా తయారు చేయించాలని కోరారు.

## విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ ఆదేశాలను ఉపసంహరించుకోవాలి

● వినియోగదారులపై భారాలు మోపొద్దు: సిపిఎం

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** ప్రతి నెలా ఇంధన సర్దుబాటు ఛార్జీలను పెంచుకోవచ్చుని.. ఇందుకోసం రెగ్యులేటరీ కమిషన్ అనుమతులు అవసరం లేదని విద్యుత్ నియంత్రణ మండలి.. డిస్ట్రిబ్యూటరీ కమిటీ(డిస్కాంలు)లకు స్వేచ్ఛ కల్పిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను తక్షణమే ఉపసంహారించుకోవాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. విద్యుత్ వినియోగదారులపై భారాలు మోపే ఈ ఆదేశాలను తీవ్రంగా ఖండిసు న్నామని.. వెంటనే ఉపసంహారించుకోవాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. 2018 నుంచి 2022 వరకు రెగ్యులేటరీ కమషన్ టారిఫ్ నిర్ణయించలేదని.. డిస్కాంలు ఎలాంటి టారిఫ్‌లు ప్రతిపాదనలు ఇవ్వలేదని.. ఈ నాలుగేళ్ల బాకీలు రూ. 33వేల కోట్ల వసూళ్లకు 2022-23లో టారిఫ్ ప్రతిపాదనలో ఎలాంటి సూచనలు లేవన్నారు. రెగ్యులేటరీ కమిషన్ అనుమతులు లేకుండానే డిస్కాంలు గత ఏడాది డెవలప్‌మెంట్ ఛార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై భారాలు వేసి వేల కోట్ల రూపాయలను అక్రమంగా వసూలు చేశాయన్నారు. డిస్కాంలు అంతర్గత సామర్థ్యం పెంచుకోకుండా వినియోగదారులపై భారాలు వేస్తున్నాయన్నారు. నేటికి కూడా డిస్ట్రిబ్యూషన్ నష్టాలు 12 శాతం కొనసాగుతూనే ఉన్నాయన్నారు. చట్టప్రకారం బొగ్గు, గ్యాస్, నీరు తదితర ముడి సరుకుల ధరలు పెరిగినప్పుడు వాటికి అనుగుణంగా ఛార్జీలను నిర్ణయించాలని తమ్మినేని డిమాండ్ చేశారు. కానీ ముడిసరుకు ధరలు పెరుగుతున్నాయని డిస్కాంలు తప్పుడు లెక్కలు చూపించి వినియోగదారుల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేస్తున్నాయని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ సలహా మేరకు డిస్కాంలు ఫ్యూయల్ సర్ ఛార్జీలు ఎప్పటికప్పుడు వసూలు చేసుకోవాలని గత నాలుగు రోజుల క్రితం విద్యుత్ నియంత్రణ మండలి ప్రకటించడం అత్యంత దుర్మార్గమని తమ్మినేని వీరభద్రం అన్నారు. 2023 ఫిబ్రవరిలో విద్యుత్ ఛార్జీల పెంపుపై బహిరంగ విచారణ ఉన్నందున, జనవరి 30లోపు విద్యుత్ ఛార్జీల పెంపుపై డిస్కాంల ప్రతిపాదనలపై అభ్యంతరాలను తెలియజేయాలని రెగ్యులేటరీ కమిషన్ ప్రకటించిందని గుర్తు చేశారు. ఫిబ్రవరిలో టారిఫ్‌లు నిర్ణయించే వరకు వినియోగదారుల నుంచి ఎలాంటి అదనపు ఛార్జీలు వసూలు చేయవద్దని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు.

## పూచీకత్తు రుణాల్లో మొదటి స్థానంలో రాష్ట్రం

> దేశంలోనే అత్యధికంగా రూ.1,35,282 కోట్లు
> రూ.1,17,503 కోట్లతో రెండో స్థానంలో ఎపి
> రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులపై రిజర్వ్ బ్యాంక్ నివేదిక వెల్లడి

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ పూచీకత్తుపై వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు తీసుకునే రుణాల్లో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర సర్కార్ పూచికత్తుపై ప్రభుత్వ రంగ సంస్థలు 1,35,282.50 కోట్ల రూపాయల మేర రుణాలు తీసుకున్నాయి. అలాగే 1,17,503.1 కోట్ల రూపాయల పూచీకత్తు రుణాల్లో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలోను, 91,975 కోట్ల రూపాయలతో మూడో స్థానంలో తమిళనాడు నిలిచింది. ఈ మేరకు వీటికి సంబంధించి గురువారం విడుదల చేసిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) తాజా నివేదికలో వెల్లడించింది. దేశంలోని వివిధ రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు, నేరుగా తీసుకున్న అప్పులు, రుణాలకు పూచీకత్తు ఇచ్చిన వివరాలను ఈ నివేదికలో వివరించింది. అలాగే పూచీకత్తు రుణాలు కాకుండా నేరుగా రాష్ట్ర ప్రభుత్వాలు మార్కెట్ల నుండి తీసుకున్న అప్పులకు సంబంధించి దేశంలోనే అత్యధికంగా 87 వేల కోట్ల రూపాయలతో తమిళనాడు అగ్రస్థానంలో ఉండగా, రెండో స్థానంలో 68,750 కోట్ల రూపాయలతో మహారాష్ట్ర, 67,390 కోట్ల రూపాయలతో మూడో స్థానంలో పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు ఉన్నాయి.

ఇక మార్కెట్‌లో నేరుగా తీసుకున్న అప్పులకు సంబంధించి తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే ఆంధ్రప్రదేశ్ 46,443 కోట్ల రూపాయలను, తెలంగాణ 45,716 కోట్ల రూపాయలను సేకరించింది. గత మూడేళ్లలో తెలంగాణ ప్రభుత్వం బహిరంగ మార్కెట్ల నుండి నేరుగా తీసుకున్న అప్పులు వాటి చెల్లింపులకు సంబంధించిన వివరాలను పరిశీలిస్తే 2019-20 ఆర్థిక సంవత్సరంలో 37,109 కోట్ల రూపాయలు తీసుకోగా, ఇందులో 6,411 కోట్ల రూపాయలను చెల్లించింది. అలాగే 2020-21 ఆర్థిక సంవత్సరంలో 43,784 కోట్ల రూపాయల అప్పులకు 5,001 కోట్ల రూపాయలు, 2021-22 ఆర్థిక సంవత్సరంలో 45,716 కోట్ల రూపాయల మేర అప్పులు చేయగా, ఇందులో 6,460 కోట్ల రూపాయలను చెల్లించింది. తెలంగాణ ప్రభుత్వ వ్యయానికి సంబంధించి 2020-21 ఆర్థిక సంవత్సరంలో 1,23,212 కోట్ల రూపాయలు కాగా, 2021-22 ఆర్థిక సంవత్సరంలో 1,51,731 కోట్ల రూపాయల మేర వ్యయం చేసింది. రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి (జీఎస్ డిపి)లో ఆంధ్ర ప్రదేశ్‌కు 33 శాతం, తెలంగాణకు 28.2 శాతం అప్పులు ఉన్నట్లు తేల్చింది. జీఎస్‌డిపిలో దేశంలోనే అత్యధికంగా పంజాబ్ రాష్ట్రానికి 47.9 శాతం మేర అప్పులు ఉన్నట్లు స్పష్టం చేసింది. తెలంగాణకు 28.2 శాతం, కాగా దేశ వ్యాప్తంగా 2021-22 ఆర్థిక సంవత్సరంలో అన్ని రాష్ట్రాలు కలిపి మొత్తం 7.1 లక్షల కోట్ల రూపాయలకు పైగా అప్పులు తీసుకురాగా, వాటిలో 2.09 లక్షల కోట్ల రూపాయలను తిరిగి చెల్లించాయి. ఇందులో భాగంగా ప్రస్తుత మార్చి 31వ తేదీతో ముగిసే 2022-23 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న మొత్తం అప్పు 4,42,442 కోట్ల రూపాయలు, తెలంగాణ ప్రభుత్వం చేసిన అప్పులు 3,66,306 కోట్ల రూపాయలకు చేరతాయని రిజర్వ్ బ్యాంక్ నివేదిక వెల్లడించింది. అదేవిధంగా ఇప్పటి వరకూ ఉన్నమొత్తం అప్పుల విషయానికి వస్తే దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలూ కలిపి మొత్తం 76.09 లక్షల కోట్ల రూపాయలు చొప్పున అప్పులు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా 7.53 లక్షల కోట్ల రూపాయలతో తమిళనాడు మొదటి స్థానంలో ఉండగా, 7.10 లక్షల కోటన రూపాయలతో ఉత్తరప్రదేశ్ రెండో స్థానంలో, 6.90 లక్షల కోట్ల రూపాయలతో మహారాష్ట్ర మూడో స్థానాలో ఉన్నాయి.

## కర్నూలులోనూ కామినేని ఆసుపత్రి వైద్యసేవలు

● 150 పడకలతో నూతన హాస్పిటల్ ప్రారంభం

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** వైద్య రంగంలో కొనసాగుతున్న కామినేని ఆసుపత్రి ఇప్పుడు కర్నూల్‌లోనూ తన సేవలను ప్రారంభించింది. కర్నూల్‌లో జెమ్‌కేర్ కామినేని హాస్పిటల్ పేరుతో 150 పడకల ఆసుపత్రిని ప్రారంభించింది. రూ.150 కోట్లతో ఆసుపత్రిని ప్రారంభించగా.. ఈ ఏడాది అదనంగా 75 పడకల సామర్థ్యంతో క్యాన్సర్ చికిత్సను సైతం ప్రారంభించనున్నట్టు సంస్థ ప్రకటించింది. మెరుగైన సౌకర్యాలు, మౌలిక సదుపాయాలతో వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా ఈ కేంద్రాన్ని నెలకొల్పినట్టు సంస్థ తెలిపింది. కార్డియాక్, న్యూరో, అనస్థీషియా, క్రిటికల్ కేర్, జనరల్ మెడిసిన్, మెడికల్, సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజీ, ఈఎన్‌టీ, మినిమల్ యాక్సెస్ సర్జరీ, ప్లాస్టిక్, కాస్మోటిక్ సర్జరీ, రెనల్ ట్రాన్స్‌ప్లాంటేషన్, యూరాలజీ, జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీస్, డయాలసిస్, ఎండోక్రినాలజీ, నెఫ్రాలజీ, పల్మనాలజీ, రుమటాలజీ వంటి విభాగాల్లో నిపుణులైన వైద్యులతో వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు కామినేని సంస్థ ప్రకటించింది. పారదర్శకత, ప్రతిస్పందన, నైతికత అనే మూడు స్తంబాలకు కట్టుబడి కామినేని హాస్పిటల్స్ ఆరోగ్య సంరక్షణ రంగంలో 30 సంవత్సరాలకు పైగా సమాజ అవసరాలకు అవిశ్రాంతంగా పనిచేస్తున్నట్టు ప్రతినిదులు చెప్పారు. నాణ్యమైన వైద్య సేవలతో కోట్లాది మందికి చేరువైన కామినేని హాస్పిటల్స్ మొత్తం 3,000లకుపైగా పడకలతో హైదరాబాద్, నార్కట్‌పల్లి, విజయవాడల్లో ఆసుపత్రులను నిర్వహిస్తోందని ప్రకటించింది. తెలంగాణతోపాటు.. ఆంధ్రప్రదేశ్‌లోనూ మెడికల్ మరియు డెంటల్ కాలేజీలు ఉన్నట్టు సంస్థ తెలిపింది.

## దేశం గురించి కెసిఆర్ మాట్లాడడం చాలా ఆశ్చర్యకరం

● ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో రాష్ట్రం

● మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య



గురువారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఖమ్మం బహరంగ సభలో దేశం గురించి మాట్లాడటం చాలా ఆశ్చర్యంగా ఉందని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సిఎం కెసిఆర్ మాటలు సంక్రాంతి రోజు ఆధునిక తుపాకి రాముడు మాదిరి ఉన్నాయన్నారు. కూట్లో రాయి తీయలేనోడు ఏట్లో రాయి తీశాడు అన్న విధంగా ఉందన్నారు. ఎవరు ఎక్కడికి పోయినా కెసిఆర్ మాత్రం చంచల్‌గూడ జైలుకు పోవడం ఖాయం రాసిపెట్టుకోవాలన్నారు. దేశ విషయాలపై ఏనాడైన కెసిఆర్ మాట్లాడారా అంటూ ప్రశ్నించారు. కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు, ఇప్పుడు సిఎంగా ఎప్పుడైనామాట్లాడారా అన్నారు. సిఎం మాట్లాడిన ప్రతిదానికి సమాధానం చెప్తామి, దమ్ముంటే చర్చకు వస్తారా అంటూ ప్రశ్నించారు. ఫిరాయింపు చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న సిఎం కెసిఆర్, ప్రధాని మోడిలు గురివింద నీతులు చెప్పున్నారన్నారు. సుమారు ఐదు లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని దివాళా తీసిన సిఎం దేశం గురించి మాట్లాడుతున్నారని, రాష్ట్రంలో 17లక్షల మంది ఉంటే ఇప్పటికే ఎంత మందికి దళిత బంధు ఇచ్చావని ప్రశ్నించారు. 30వేల మందికి ఇచ్చారన్నారు. ఎన్నికల ముందు మాట్లాడిన మూడు ఎకరాలు ఎంత మందికి ఇచ్చావంటూ ప్రశ్నించారు. దేశాన్ని ఉద్దరిస్తానంటూ కెసిఆర్ గారడి మాటలు మాట్లాడుతున్నారన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ ఆహార ధాన్యాలను ఎగుమతి చేస్తున్నామన్నారు. 24గంటలు కాదు, 11 నుంచి 12 గంటలు మాత్రమే విద్యుత్ వస్తుందన్నారు. మిషన్ భగీథర నీళ్ల 20 నుంచి 30 నిమిషాలు కూడా రావడం లేదన్నారు. భగీరథ కోసం రూ.40వేల కోట్లు ఖర్చు పెట్టినా తాగలేని దుస్థితి ఉందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఏమైనా నెరవేర్చారా అంటూ ప్రశ్నించారు. ఖాళీలను భర్తీచేస్తే కొత్త ఉద్యోగాలు ఇచ్చినట్లా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉద్యోగులకు సరిగా జీతాలు ఇవ్వడానికి దిక్కులేదని, కానీ దేశం, ప్రపంచ బ్యాంకు గురించి మాట్లాడుతున్నావన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉండగా ప్రజలు తొమ్మిది రకాల సరులు ఇచ్చారని, ఇప్పుడు బియ్యం తప్ప ఇంకేమైనా ఇచ్చావా అన్నారు. అధికారంలోకి వచ్చే వాళ్లని రానీయకుండా అడ్డుకోవడం ఒక పని, ఎవరిని అయితే విమర్శిస్తావో వాళ్లకే తెరవెనుక మద్దతు ఇవ్వడం కెసిఆర్ బిఆర్ఎస్ పని అన్నారు.

## ఉపాధ్యాయుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

### ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్- తెలం గాణ (ఆర్‌యూపీపీ-టీ) రూపొందించిన 2023 క్యాలెండర్‌ను గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్లా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుల్లపల్లి తిరుమల కాంతి క్రిష్ట, కోశానికి సీఎస్ఆర్ శర్మ, దేవేందర్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ఉపాధ్యాయుల చైతన్యంతోనే విద్యార్థుల భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందన్నారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఉపాధ్యాయుల కోసం రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. తెలుగు, హిందీ, ఉర్థూ పండితులు భాషా బోధన ద్వారా విద్యార్థులను సృజన శీలురుగా తీర్చిదిద్దుతారని కొనియాడారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో ఏ వర్గానికి సమస్యలు లేకుండా ప్రభుత్వం అనిన వర్గాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు.

## వచ్చే యేడాది నుంచి సైబర్ సెక్యూరిటీ అండ్ సేఫ్టీ కోర్సు

### డిగ్రీ స్థాయిలో ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం

### సిలబస్, క్రెడిట్స్ రూపకల్పనకు కమిటీ ఏర్పాటు

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వచ్చే యేడాది మరో కొత్త కోర్సును ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని యూనివర్సిటీ కాలేజీలతో పాటు.. డిగ్రీ కాలేజీల్లో కూడా సైబర్ సెక్యూరిటీ అండ్ సేఫ్టీ కోర్సును ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కోర్సులను రాష్ట్రంలో కొత్తగా ప్రవేశ పెట్టనున్న నేపథ్యంలో కోర్సుకు సంబంధించిన సిలబస్, క్రెడిట్స్ సిస్టంను రూపొందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కమిటీని నియమించింది. కమిటీ సమావేశం గురువారం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో జరిగింది. సమావేశంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, కార్యదర్శి డాక్టర్ ఎన్ శ్రీని వాసరావుతోపాటు ఉస్మానియా యూనివర్సిటీ, జేఎన్‌టీయూ, నల్సార్ లా యూనివర్సిటీ, ఐఐటీ హైదరాబాద్, సైబర్ సెక్యూరిటీ విభాగానికి చెం దిన పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీలతో పాటు యూనివర్సిటీ కాలేజీల్లో కూడా వచ్చే విద్యా సంవత్సరం 2023-24 నుంచి సైబర్ సెక్యూరిటీ అండ్ సేఫ్టీ కోర్సును ప్రారంభిం చనున్నారు. ఇప్పటికే ఇంజనీరింగ్ కాలేజీల్లో సైబర్ సెక్యూరిటీ, డాటా సైన్స్ కోర్సులను ప్రారంభించిన నేపథ్యంలో డిగ్రీ స్థాయిలోన కూడా సైబర్ సెక్యూరిటీ అండ్ సేఫ్టీ కోర్సును ప్రారంభించేలా చర్యలు తీసు కుంటున్నారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 3

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 19:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు బాగా తగ్గాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో మూడు పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,462పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 4343 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,83,55,301 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,334మంది కోలుకోగా (99.51శాతం)గురువారం ఐదు మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 17కు చేరింది. గురువారం జిహెచ్ఎంసి పరిధిలో ఒక్క పాజిటీవ్ కేసు నమోదైంది.

## తాండూరు కందికి భౌగోళిక గుర్తింపు

### వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** నాణ్యతాపరంగా విశిష్ట లక్షణాలు కలిగిన తాండూరు కందికి భౌగోళిక గుర్తింపు రావడం హర్షించదగ్గ విషయమని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి అన్నారు. రుచి, సువాసన, పోషకాలలో దేశవ్యాప్తంగా డిమాండ్ ఉందని చెప్పారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో ఢిల్లీ, ముంబాయి, కోల్‌కత్తాలలో తాం డూరు కంది బ్రాండ్‌కు డిమాండ్ ఉందని తెలిపారు. తాండూరు నేల స్వభావం, అనుకూల వాతావరణం, సంప్రదాయ, ఆధునిక యాజమాన్య పద్దతుల మూలంగా ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. తాండూరు ప్రాంతంలోని సున్నపు రాయి నిక్షేపాల వల్ల వచ్చే పోషక నాణ్యతలతో కంది పప్పు ఎక్కువ కాలం నిల్వ ఉండటం, తొందరగా ఉడకడం, మంచి రుచి, వాసన ఈ కంది ప్రత్యేకతగా పేర్కొన్నారు. మొత్తంగా తెలంగాణ ప్రాంతానికి ఇప్పటి వరకూ 16 ఉత్పత్తులకు గుర్తింపు లభించిందని చెప్పారు.

## బిసి స్టడీ సర్కిళ్లలో గ్రూప్ మెయిన్స్ పరీక్షల కోసం కోచింగ్

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** గ్రూప్ (మెయిన్స్) పరీక్ష కోసం శిక్షణ తేదీని ఖరారు చేస్తూ బిసి స్టడీ సర్కిల్ అధికారులు నిర్ణయించారు. ఈ నెల 25వ తేదీ నుండి రాష్ట్రంలోని ఖమ్మం, ఆదిలాబాద్, వరంగల్, హైదరాబాద్‌లోని స్టడీ సర్కిళ్లలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు డైరక్టర్ అలోక్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు దీనికి సంబంధించి గురువారం ఒక ప్రకటనలో ఈ శిక్షణ మూడు నెలల పాటు కొనసాగుతుందన్నారు. బిసి స్టడీ సర్కిల్, సెంటర్లలో గ్రూప్ 1 ప్రిలిమ్స్ కోచింగ్ తీసుకున్న అభ్యర్థులు నేరుగా ప్రవేశం పొందుతారని చెప్పారు. బిసి స్టడీ సర్కిళ్లలో మెయిన్స్ అర్హత సాధించి, కోచింగ్ తీసుకోని అభ్యర్తులు కూడా గ్రూప్ మెయిన్స్ కోచింగ్ కోసం దర ఖాస్తు చేసుకోవచ్చుని, మెరిట్ ప్రాతిపదికన ఎంపిక జరుగుతుందని పేర్కొన్నారు.

## కెపిటి ఫలితాల్లో శ్రీచైతన్య ప్రభంజనం

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా కేపీటీ ఒలంపియాడ్ వారు 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు మ్యాథ్స్, ఫిజిక్స్ మరియు కెమిస్ట్రీ ఒలింపియాడ్ పరీక్షలు నిర్వహించగా వారు ప్రకటించిన ఫలితాల్లో 4500 మంది విద్యార్థులకు క్యాఫ్ అవార్డులను ప్రకటించగా అందులో అత్యధికంగా 2311 మంది క్యాష్ అవార్డులను(51 శాతం) మరియు మొత్తం 25000 మెడల్స్‌ను ప్రకటించగా అందులో 12,860 (51శాతం) మెడల్స్‌ను శ్రీచైతన్య విద్యార్థులే సాధించారని శ్రీచైతన్య స్కూల్ డైరక్టర్ సీమ తెలిపారు. అదేవిధంగా మొత్తం రూ. 50,00,000 ప్రైజ్ మనీని ప్రకటించగా అందులో రూ. 26,06,000(52శాతం) ప్రైజ్ మనీని తమ విద్యార్థులే గెలుపొందారని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. దేశవ్యాప్తంగా మరే ఇతర విద్యాసంస్థ ఇంతటి ఫలితాలను సాధించలేదని, ఈ ఫలితాలు ద్వారా భారతదేశంలో శ్రీచైతన్యయే నంబర్ 1 అని మరోమారు నిరూపించిందని శ్రీచైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ బీఎస్‌రావు తెలిపారు. ఈ ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఆయన అభినందనలు తెలిపారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, రీసెర్చ్ ఒరియంటెడ్ టీచింగ్ మెథడాలజీ, సీ-ఐపీఎల్, ఎంపీఎల్, ఐకాన్, సీ-బ్యాచ్ మరియు మెడికాన్ వంటి పటిష్టమైన అకడమిక్ ప్రోగ్రామ్స్ వలన మాత్రమే ఇలాంటి అద్భుత ఫలితాలు సాధ్యమవుతాయని శ్రీచైతన్య స్కూల్ డైరక్టర్ సీమ తెలిపారు.

# మెగాస్టార్‌కు 'భోళాశంకర్' టీం గ్రాండ్‌వెల్కమ్

మెగాస్టార్ చిరంజీవి తాజాగా వాల్తేరు వీరయ్య సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా అజిత్ వేదాళం అదికారిక రీమేక్ అయిన భోళాశంకరన షూటింగ్‌ను తిరిగి ప్రారంభించారు.. భోళాశంకర్ యూనిట్ సినిమా సెట్‌లో మెగాస్టార్‌కు గ్రాండ్ వెల్కమ్ చెప్పింది.. భోళాశంకర్ వెల్‌కమ్స్ వాల్తేరు వీరయ్య అంటూ యూనిట్ జోష్‌ను నింపింది.. అంతేకాకుండా ఈ




రెండు చిత్రాలకు సంబంధించిన గెటప్‌లతోకూడినప కేక్‌ను మెగాస్టార్ చిరంజీవి కట్ చేశారు. మరింత జోష్‌తో ఈచిత్రాన్ని షురూ చేశారు.. ఈచిత్రంలో చిరంజీవికి సోదరిగా కీర్తిసురేష్ నటిస్తోంది. దర్శకుడు మెహర్ రమేష్, నిర్మాత అనిల్ సుంకర , ఇతర తారాగణం సిబ్బంది చిరంజీవికి బొకే ఇచ్చి స్వాగతం పలికారు. వాల్తేరు వీరయ్య విజయం అభినందనలు తెలిపారు.

# డబ్బింగ్ పూర్తిచేసిన అల్లు అర్హ



స్టార్ హీరోయిన్ సమంత పాన్‌ఇండియన్‌మూవీ శాకుంతలం.. ఫిబ్రవరి 17న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఇటీవల ట్రైలర్‌ను విడుదల చశారు.. దీనికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది.. టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ గుణశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కుమార్తె అల్లు అర్హ ఈ పౌరాణిక చిత్రంతో సినీరంగ ప్రవేశం చేస్తోంది. అల్లు అర్హ తన డబ్బింగ్ ఫార్మాలిటీస్‌ను పూర్తిచేసినట్టు మేకర్స్ తెలిపారు. ఒక చిన్న వీడియోను యూనిట్‌విడుదల చేసింది.. అల్లు అర్హ ఈ వీడియోలో తన డబ్బింగ్ గురించి చూపించటం జరిగింది. కాళిదాసు రచించిన ప్రముఖ నాటకం శాకుంతలం ఆధారంగా తెరకెక్కిస్తున్నారు. ఈచిత్రంలో అర్హ అర్హ యువరాజు భరతుడిగా నటిస్తోంది. గుణ టీం వర్క్స్ పతాకంపై నీలిమ గుణ నిర్మిస్తున్నారు. మణిశర్మసంగీతం అందిస్తున్నారు.

# వరుణ్‌తేజ్ 'గాండీవధారి అర్జున'

డిఫరెంట్ కాన్సెప్ట్ చిత్రాలను చేసే యువ హీరో మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ హీరోగా బ్రిలియంట్ ఫిల్మ్ మేకర్ ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రానికి 'గాండీవధారి అర్జున' అనే టైటిల్‌ను ఖరారుచేశారు.విటి 12గా గత ఏడాది అక్టోబర్‌లో ఈసినిమా షూటింగ్ ప్రారంభ మైంది.. గురువారం వరుణ్‌తేజ్ పుట్టినరోజు సందర్భంగా ఈసినిమా మోషన్ పోస్టర్‌ను చిత్ర



యూనిట్ విడుదల చేసింది.. మోషన్ పోస్టర్‌ను పరిశీలిస్తే మాస్క్ ధరించిన మనుషులు కొందరు ఓ రాజ భవనంలోకి ప్రవేశించటానికి ప్రయత్నిస్తుంటారు.. అలాంటి సందర్భంలో బాంబుల మోత, గన్‌ఫైరింగ్ నడుమ వరుణ్‌తజ్ యాక్షన్ మోడ్‌లో కన్పిస్తున్నారు.. ఈ మోషన్ పోస్టర్ గ్లింప్స్‌లో నే గాండీవధారి అర్జున అనే టైటిల్‌ను రివీల్ చేశారు.. ఇందులో మెగా ప్రిన్స్ సెక్యూరిటీ ఎక్స్‌పర్ట్‌గా నటిస్తున్నారు. ఎదుటివారిని ప్రమాదాల నుంచి కాపాడే రోల్‌లో వరుణ్‌తేజ్ నటించటం వల్ల ఈ టైటిల్‌ను ఎంచుకున్నట్టు తెలుస్తోంది.. సక్సెస్‌ఫుల్ చిత్రాలకు సంగీతం అందించిన మిక్కీ జే. మేయర్ సంగీతం అందిస్తున్నారు. ఈ యాక్షన్ థ్రిల్లర్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బివిఎస్ఎన్‌ప్రసాద్ నిర్మిస్తున్నారు.


# 'ధమ్కీ' నుంచి సాంగ్ ప్రోమో

విశ్వక్‌సేన్ హీరోగా నటిస్తూ స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహిస్తున్న తాజా చిత్రం ధమ్కీ.. వన్మయే క్రియేషన్స్, విశ్వక్‌సేన్ సినిమాస్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో నివేధా పేతురాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం నుంచి విడుదలైన ప్రచారచిత్రాలకు మంచి స్పందన వస్తోంది..




ట్రైలర్, ఫస్ట్ సింగిల్‌కు అదిరిపోయే స్పందన వస్తోంది.. తాజాగా ఈచిత్రం నుంచి రెండో సింగిల్‌కు సంబంధించిన ప్రోమోను యూనిట్ విడుదల చేసింది.. 'ఈ మావా బ్రో' ప్రోమో ఫన్‌అండ్ ఎంటం టైనింగ్‌గా ఉంది.. ఈపాటకు కాసర్ల శ్యామ్ లిరిక్స్ అందించారు. రామ్ మిరియాల ఆలపించారు. పూర్తిపాటను శుక్రవారం విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించారు. లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నారు.

# రజనీ 'జైలర్'లో తమన్నా క్యారెక్టర్



సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'జైలర్'.. ఈచిత్రం ప్రతిరోజు వార్తల్లో నిలుస్తోంది. ప్రొడక్షన్‌హౌస్ సన్ పిక్చర్స్ ఈచిత్రం తారా గణం గురించి లేటెస్ట్ అప్‌డేట్స్ ఇస్తోంది. ఇవి సినిమాపై అంచనాలను పెంచేస్తున్నాయి.. స్టార్ నటి తమన్నా భాటియా జైలర్ సెట్స్‌లో చేరినట్టు గురువారం అధికారికంగా ప్రకటిం చారు. ట్రెండీ దుస్తుల్లో మెరిసిపోతున్న తమన్నా పోస్టర్ ఆకట్టుకుంటోంది.. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తు న్నారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొం దుతోంది.. నటుడు సునీల్ కీలకపాత్రలో నటిస్తున్నారు. అనిరుధ్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

**ఎన్నో విజయవంతమైన చిత్రాలను అందించిన ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి బుట్టబొమ్మ అనే మరో ఆసక్తికరమైన చిత్రం రాబోతోంది.. ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఫీల్‌గుడ్ డ్రామా ఫిల్మ్‌కి సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య, నిర్మాతలు.. అనిక సురేంద్రన్, సూర్య వశిష్ట, అర్జున్‌దాస్ ప్రధానపాత్రలు పోషిస్తున్న ఈచిత్రంతో శౌరి చంద్రశేఖర్ రమేష్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు పాటలు ఆకట్టుకున్నాయి. ఈసినిమా జనవరి 26న భారీస్థాయిలో థియేటర్లలో విడుదల కానుంది.. ఈప్రచార కార్యక్రమాల్లో భాగంగా నటి అనిక సురేంద్రన్ మీడియాతో మాట్లాడారు.**




# తెలుగులో సినిమాలు చేయటానికి రెడీ

**బుట్టబొమ్మలో హీరోయిన్‌గా నటించే అవకాశం వచ్చినపుడు ఏమన్పించింది?**

ఎన్నో ఏళ్లుగా బాలనటిగా సినిమాల్లో నటిస్తూ వచ్చాను.. ఇపుడిలా హీరోయిన్‌గా నటించే అవకాశం రావటం సంతోషంగా ఉంది.. కప్పెల మలయాళ వెర్షన్ చూశాను.. చాలా నచ్చింది.. ఇంతలోనే ఆ ఫిల్మ్ రీమేక్ లో హీరోయిన్‌గా నటించే అవకాశం రావటం ఆనందం కల్గించింది.. ఆ పాత్రలో ఎన్నో ఎమోషన్స్ ఉంటాయి... నటనకు ఆస్కారం ఉంది.

**ఈసినిమా ఒప్పుకోవటానికి ప్రధాన కారణం?**

అప్పటికీ ఈసినిమా మాతృక చూసి ఉన్నాను.. నాకు ఎంతో నచ్చిన ఆ సినిమా రీమేక్‌లో నటించే అవకాశం వచ్చింది . పైగా సితార వంటి ప్రముఖ సంస్థ రూపొందిస్తుంది.. అందకే ఏమాత్రం ఆలోచించకుండా వెంటనే అంగీకరించాను.

**సినిమాలో ఏమైనా మార్పులు చేశారా?**

మూల కథ అలాగే ఉంటుంది. కానీ తెలుగు ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా కొన్ని మార్పులు చేశారు. ఒరిజినల్ ఫిల్మ్‌కంటే కూడ ఇది ఇంకా కలర్‌ఫుల్‌గా ఉంటుంది.

**మొదటిసారి హీరోయిన్‌గా నటించటం వల్ల ఏమైనా ఒత్తిడికి లోనయ్యారా?**

హీరోయిన్‌గా నటించటం ఎంతో కొంత ఒత్తిడి ఉంటుంది.. పైగా నాది సినిమాలో ప్రధానపాత్ర అయితే దర్శకుడు రమేష్‌గారు మిగతా యూనిట్ మద్దతుతో ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా సినిమాను పూర్తిచేయగలిగాను.

**మీకు తెలుగు రాదు కదా.. షూటంగ్‌లో ఏమైనా ఇబ్బంది పడ్డారా?**

తెలుగులో నాకు సంభాషణలకు అర్థం తెలీదు.. కానీ సన్నివేశాలను అర్థం చేసుకుని నటించాను.. దర్శకుడు ఆ సన్నివేశాల తాలూకు ఎమోషన్‌సను వివరించి నటన రాబట్టుకున్నారు.

**అర్జున్‌దాస్ వాయిస్ విని భయపడిన సందర్భాలు ఉన్నాయా?**

అవును. ఆయన వాయిస్‌లోచాలా బేస్ ఉంటుంది.. ఆయన వాయిస్ విని చాలా సీరియస్‌గా ఉంటారేమో అనుకున్నాను. కానీ ఆయన చాలా స్వీట్ పర్సన్.

**రీమేక్ చేసినపుడు సహజంగానే మాతృకతో పోలుస్తుంటారు కదా.. నటించేటపుడు దాని గురించి ఏమైనా ఆలోచించారా?**

ముందే చెప్పినట్టుగా ఇక్కడి ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా సినిమాలో కొన్ని మార్పులు చేశారు. అలాగే నేను కూడా ఒరిజినల్ ఫిల్మ్‌లోని నటిని కాపీ కొట్టే ప్రయత్నం చేయలేదు.. పాత్రను అర్థం చేసుకుని ఆ సన్నివేశాలకు తగ్గట్టుగా నటించాను.

**సినిమా చూశారా?**

ఇంకా చూడలేదు.. కొన్నికొన్ని సన్నివేశాలు చూశాను.. నచ్చాయి. మీతోపాటు సినిమా చూడటానికి ఎంతో ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నాను.

**ఈసినిమా ద్వారా ఏమైనా నేర్చుకున్నారా?**

ఎంతో నేర్చుకున్నాను. దర్శకత్వ విభాగంలో అనుభవం ఉన్న రమేష్‌గారు నటన పరంగా ఎన్నో మెలకువలు నేర్పించారు.

**నిర్మాణ సంస్థ గురించి చెప్పండి?**

నేను ఇప్పటిదాకా పనిచేసిన ఉత్తమ నిర్మాణ సంస్థల్లోసితార ఒకటి.. వంశీగారు ఈచిత్రం కోసం ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు.. సితార లాంటి పెద్ద బ్యానర్‌లో హీరోయిన్‌గా మొదటిసినిమా చేయటం చాలా ఆనందంగా ఉంది.

**తెలుగులో సినిమాలు చేస్తారా?**

మొదటి సినిమానే సితారలో చేయటం ఎంతో ఆనందంగా ఉంది..సినిమా విడుదలకు ముందే తెలుగులో ఇంకా అవకాశాలు వస్తున్నాయి.. తెలుగులో సినిమాలు చేయటానికి సిద్ధంగా ఉన్నాను.


**మీ తదుపరి చిత్రాలు గురించి చెప్పండి?**

మలయాళంలో ఓ మై డార్లింగ్. అనే మూవీలో హీరోయిన్‌గా నటిస్తున్నాను. తమిళ్‌లో ఒక మూవీ చేస్తున్నాను. అలాగే కొన్ని తెలుగు సినిమాలు చర్చల దశలో ఉన్నాయి.

# 'ఏటిఎం' టెన్షన్ పెడుతూ ఉంటుంది

## ప్రీరిలీజ్ ఈవెంట్‌లో నిర్మాత దిల్ రాజు

టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ హరీశ్‌శంకర్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది.. సినిమాలను డైరెక్టు చేయటంతోపాటు ఆయన తన రూట్‌ను మార్చారు.. కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి సిద్ధమయ్యారు.. అందులో భాగంగా ప్రముఖ ఓటిటి జీ5తో కలిశారు.. ఆయనకు సపోర్ట్‌గా టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు జాయిన్ అయ్యారు. వీరిద్దరూ కలిసి ఏటిఎం అనే వెబ్‌సిరీస్‌ను రూపొందించారు.. బిగ్ బాస్ విన్నర్ వీజే సన్నీ , కృష్ణ, రవిరాజ్, రాయల్‌శ్రీ, దివి తదితరులు కీలకపాత్రల్లో నటించారు.. సి.చంద్రమోహన్ దర్శకత్వం వహించారు.. జనవరి 20న ఈ వెబ్‌సిరీస్ ప్రీమియర్ అవుతోంది.. ఈసందర్భంగా మీడియా సమావేశం నిర్వహించారు. హరీశ్




శంకర్ మాట్లాడుతూ, కొత్త కథలను చెప్పటానికి ఓటిటి ఫ్లాట్‌ఫామ్ బావుంటుందని ఆలోచన వచ్చిందన్నారు. అపుడు జీ5 టీమ్‌తో కలిశానని అన్నారు. తాను, రాజుగారు జీ5 టీమ్ ఈ కథను నేను రాశాను అన్నారు. డైరెక్టర్‌గా నా కంటే చంద్రమోహన్ బాగా తీశాడని అన్పించిందన్నారు.. పోస్ట్‌ప్రొడక్షన్ టైమ్‌లో సినిమా చూశానని తెలిపారు. కంటెంట్‌ను ప్యూర్‌గా చెప్పొచ్చు అనే ప్యాషన్‌తో ఓటిటిల్లోకి వచ్చామన్నారు. సినిమా అనేది శాశ్వతం అన్నారు. దిల్ రాజు మాట్లాడుతూ, 25 ఏళ్లుగా డిస్ట్రిబ్యూటర్‌గా, 20ఏళ్లు నిర్మాతగా ఉన్నానని, హరీష్‌శంకర్ వెబ్‌సిరీస్ చేద్దామని నాతో చెప్పినపుడు ఇపుడు వెబ్‌సిరీస్‌లు ఏంటని అన్నానని, కానీ ముందు తను కథ వినమంటే విన్నానని, నచ్చిందన్నారు. మా అబ్బాయి, అమ్మాయిలను నిర్మాతలుగా మార్చి ఈ వెబ్‌సిరీస్‌ను చేయించామని తెలిపారు. దర్శకుడు చంద్మోహన్, ప్రముఖ దర్శకుడు క్రిష్, వీకే సన్నీ, సుబ్బరాజు, నిర్మాత హర్షిత్‌రెడ్డి, నిర్మాత హన్షిత, హను రాఘవపూడి, రోయల్‌శ్రీ, క్రియేటివ్ ప్రొడ్యూసర్ కెఆర్‌కె , నిర్మాత శరత్ చంద్ర, యాక్టర్ రవి రాజ్,. సంగీత దర్శకుడు ప్రశాంత్ విహారి, దిల్‌రాజు ప్రొడక్షన్స్ సిఇఒ మెహర్ కిలారి, మోనిక్, దివి, కృష్ణ, దివ్యవాణి తదితరులు మాట్లాడారు.

# 'హన్సికాస్ లవ్ షాదీ డ్రామా'

ఇండియన్ సినిమాల్లో అందానికి, అభినయానికి గుర్తొచ్చే ఒక పేరు హన్సిక మోత్వానీ.. గత ఏడాది డిసెంబర్ 4న తన స్నేహితుడు సోహల్ ఖటూరియాను పెళ్లి చేసుకుంటున్నట్టు నిర్ణయం తీసుకుని కోట్ల యువహృదయాలను బద్దలు కొట్టింది. జైపూర్‌లో ముందోట పోర్ట్ అండ్ పాలస్‌లో ఆ పెళ్లి వైభవంగా జరిగింది. వీళ్లిద్దరి పెళ్లి అప్పట్లో పెద్ద సంచలనం రేపింది.ఇపుడు తొలిసారిగా డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ ఆ సందడికి సంబంధించిన కొన్ని నేపథ్య దృశ్యాలను



అభిమానుల కోసం అందిస్తోంది. పండుగలు, డ్రామా, ఎక్స్‌యిట్‌మెంట్‌ల సమ్మేళనంగా డిస్నీప్లస్ హాట్‌స్టార్ ప్రయత్నం చేస్తోంది.. హాట్‌స్టార్ స్పెషల్ షో హన్సికాస్ లవ్ షాదీ డ్రామా.. అభిమానులకు కనువిందు చేయనుంది.. హన్సిక తన పెళజ్ఞ గురించి నిర్ణయం తీసుకోవటం నుంచి కేవలం ఆరువారాల్లో అద్భుతంగా పెళ్లి జరగటానికి కష్టపడ్డ వెడ్డింగ్ ప్లానరన్స, డిజైనర్లు, కుటుంబ సభ్యులు కావాలని ఎదురీది ఎంత కష్టపడ్డారో ఎలాంటి సవాళ్లను ఎదుర్కొన్నారో అన్నీ నిజంగా అద్భుతమైన కథలా రాబోతున్నాయి.. హన్సిక పెళ్లి సంతోషాన్ని ఆవిరి చేసేప్రయత్నంలో పెళ్లికి ముందు విన్పించిన ఒక స్కాండల్ గురించి హన్సిక తన కుటుంబ సభ్యులు కూడ మాట్లాడారు.. హన్సికతో కలిసి డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ ఈ హోస్ట్ స్టార్ స్పెషల్ షో గురించి ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేశారు. ఎపుడు స్ట్రీమింగ్ మొదలయ్యేది త్వరలో వెల్లడించనున్నారు.

# 'వినరో భాగ్యము విష్ణు కథ'

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న చిత్రం వినరోభాగ్యము విష్ణు కథ.. ప్రముఖ నిర్మాత బన్నీవాసు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌లో వస్తున్న ఈసినిమా ఇది.. తిరుమల తిరుపతి నేపథ్యంలో తెరకెక్కుతోంది.. మురళీ కిషోర్ అబ్బురు దర్శకుడిగా పరిచయం అవుతు




న్నారు. యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా నటిస్తున్నారు.. ఈసినిమాలో కిరణ్ సరసన కశ్మీర పర్దేశీ నటిస్తోంది.. ఇదివరకే చిత్రం నుంచి రిలీజైన పాటు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రం సెకండ్ సింగిల్‌ను రిలీజ్ చేయటంలో భాగంగా వివిఐటి గుంటూరు కళాశాల క్రికెట్ టీంతో మ్యాచ్ నిర్వహించి ఆ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ ప్లేయర్‌తో ఓ బంగారం.. అనే సెకంల్ సింగిల్‌ను విడుదల చేయటానికి మేకర్స్ ప్లాన్ చేశారు.. ఈ మ్యాచ్‌లో వివిఐటి గుంటూరు కాలేజ్ క్రికెట్ టీం 123 పరుగులు చేసింది. దానిలో కె.సైదులు అనే ప్లేయర్ హాఫ్ సెంచరీ చేయటంతో మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ప్రకటించి అతనిచే బంగారం..పాటను రిలీజ్ చేయించారు.. కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, కచ్చితంగా ఈ మూవీ అందరికీ నచ్చుతుం దన్నారు.. ఈసినిమా టెక్నీషియన్లు అందరికీ థాంక్స్ అని అన్నారు. ఈ సాంగ్ నాకు చాలా స్పెషల్ అన్నారు.

# పోషకాల దోశ !



పెసరపప్పు, అటుకులు (పోహా),, పోషక విలువలు పుష్కలంగా ఉన్న వీటిని ఆహారంలో చేర్చుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తుంటారు. అందుకు తగ్గట్టే వీటితో వివిధ రకాల వంటలు చేస్తుంటారు చాలామంది. అయితే రెండింటినీ కలిపి ఏదైనా కొత్త రెసిపీ తయారు చేసుకోవలను కుంటే 'పోహా-మూంగ్ దాల్ దోశ ట్రై చేయచ్చు.

**శ్రమ లేకుండా...** సాధారణంగా దోశలు తయారుచేసుకోవాలంటే ముందు రోజే రాత్రి పిండిని పులియబెట్టుకోవాలి. అయితే ఈ దోశలకు ఆ అవసరం లేదు. అటుకులు, పెసరపప్పును గంటన్నర పాటు నీటిలో నానబెట్టుకుంటే చాలు. సులభంగా తయారుచేసుకునే ఈ దోశలను బ్రేక్‌ఫాస్ట్‌గానే కాదు ఈవెనింగ్ స్నాక్స్, పార్టీ స్నాక్స్‌లలో కూడా భాగం చేసుకోవచ్చు. మరి ఈ సూపర్ హెల్దీ రెసిపీని ఎలా తయారుచేసుకోవాలో తెలుసుకుందాం రండి..

### పోహా-మూంగ్ దాల్ దోశ

**కావాల్సిన పదార్థాలు..** . అటుకులు (పోహా) - ఒక కప్పు, పెసర పప్పు (మూంగ్ దాల్)- ముప్పావు కప్పు, మెంతులు- ఒక టీస్పూన్, తురిమిన కొబ్బరి-అర కప్పు, సన్నగా తరిగిన పిచ్చి మిర్చి- ఒక టీ స్పూన్, అల్లం- అరటీస్పూన్, కొత్తిఈర-పావు కప్పు, జీలకర్ర - అరటీస్పూన్, ఉప్పు- రుచికి సరిపడా, నెయి, తగినంత.



**తయారీ విధానం ....** ఒక బౌల్ నీటిలో అటుకులు, పెసరపప్పు, మెంతులు వేసి గంటన్నర పాటు నానబెట్టండి. గంటన్నర తర్వాత ఈ మిశ్రమాన్ని మిక్సీలోకి వడగట్టి తురిమిన కొబ్బరి వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మరో బౌల్‌లోకి తీసుకుని అల్లం, పచ్చిమిర్చి, కొత్తిమీర, జీలకర్ర, ఉప్పు కూడా జత చేసి దోశ పిండిలా తయారు చేసుకోవాలి. ఇప్పుడు ప్యాన్ వేడి చేసి కొద్దిగా నీళ్ల చల్లాలి. అనంతరం ముందుగా రెడీ చేసుకున్న బాటర్‌ను ప్యాన్‌పై పోయాలి. గరిట సహాయంతో దోశ రౌండ్ షేప్ వచ్చేలా చేసుకోవాలి. దోశ అంచుల చుట్టూ నెయ్యి వేసి మీడియం సైజు మంటపై కాల్చుకోవాలి.

దోశ గోధుమ రంగులోకి మారిన తర్వాత తిరగేసి కాల్చాలి. మిగిలిన పిండిని కూడా ఇలాగే చేసుకోవాలి. కొబ్బరి చట్నీ/సాంబార్‌తో కలిపి ఈ దోశలను తీసుకుంటే మరింత టేస్టీగా ఉంటాయి. **పోషకాలెన్నో !......** ప్రొటీన్లతో నిండి ఉండే పెసరపప్పును ఆహారంలో చేర్చుకోవడం వల్ల జీర్ణక్రియ రేటు పెరుగుతుంది. ఇందులో క్యాలరీలు కూడా తక్కువగా ఉంటాయి. ఫైబర్‌తో పాటు పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, ఫోలేట్, విటమిన్ బి6 కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇక తక్కువ క్యాలరీలు, కొవ్వులుండే పోహాను కూడా చాలామంది బ్రేక్‌ఫాస్ట్‌గా



తీసుకుంటారు. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఇవి మహిళల్లో ముఖ్యంగా గర్భిణులలో రక్తహీనత సమస్యలను బాగా తగ్గిస్తాయి. ❑



# కల నెరవేర్చుకోనేలోపే కాలి బుడిదైంది

చీఫ్ పైలట్ కావాలనేది ఆమె 16 ఏళ్ల కల.. పైలట్‌గా భర్త అడుగుజాడల్లో నడుస్తూ ఆ కలను నెరవేర్చుకోవడానికి ఇంకా కేవలం పది సెకన్ల సమయమే మిగిలి ఉంది. సాధారణంగా ఇలాంటి సమయంలో మనసులో కలిగే సంతోషం అంత ఇంతా కాదు. ఇలా తన కలను నిజం చేసుకునే ఆనందంలో ఉన్నారు అంజు ఖతివాడా. అంతలోనే విధి వక్రించి తన కలతో పాటు తానూ కాలి బూడిదయ్యారు. తన ఒక్కగానొక్క కొడుకును అనాథను చేసి వెళ్లిపోయారామె. 16 ఏళ్ల క్రితం అంజు తన భర్తను కూడా సరిగ్గా ఇలాంటి ప్రమాదంలోనే పోగొట్టుకోవడం యాదృచ్ఛికం. నేపాల్‌లో జరిగిన విమాన దుర్ఘటనలో కో-పైలట్‌గా వ్యహరించిన అంజు విషాద కథ తెలుసుకుందాం..

అంజు ఖతివాడాది నేపాల్‌లోని బిరాట్‌నగర్. అక్కడి యతి ఎయిర్‌లైన్స్‌లో కో-ఫైట్ అయిన దీపక్ పోఖ్రెల్‌ను వివాహం చేసుకున్నారామె. వృత్తి పట్ల అంకితభావం చూపే తన భర్తను చూసి అనుక్షణం స్ఫూర్తి పొందేవారు అంజు. అయితే ఆయన మరణంతో తానూ ఇదే రంగంలోకి వస్తానని అప్పుడు అనుకోలేదామె.

**భర్త మరణంతో...** దురదృష్టవశాత్తూ అంజు భర్త దీపక్ 2006లో యతి ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఓ విమాన ప్రమాదంలో మరణించారు. అప్పుడు ఆయన ఆ విమానానికి కో-పైలట్‌గా వ్యవహరించారు. అయితే భర్త మరణాన్ని జీర్ణించుకోలేకపోయిన అంజు.. బాధను దిగమింగుకొని.. తానూ భర్త అడుగుజాడల్లో నడవాలని నిర్ణయించుకున్నారు. విమానాన్ని నడుపుతూ విధుల్లోనే భర్త ప్రాణాలు కోల్పోయినా.. ఏ మాత్రం అధైర్యపడక తాను సైతం అదే రంగంలోకి అడుగుపెట్టారామె. ఈ క్రమంలో ఆయన మరణానంతరం వచ్చిన బీమా డబ్బుతో పైలట్ శిక్షణ తీసుకున్నారు అంజు. అలా భర్త చనిపోయిన నాలుగేళ్ల తర్వాత యతి ఎయిర్‌లైన్స్‌లో కో-పైలట్‌గా చేరారామె. విధి నిర్వహణలో ఎంతో ధైర్యంగా వ్యవహరించే ఆమె.. నేపాల్ రాజధాని ఖాట్మండూ నుంచి పోఖరా మార్గంలో తరచూ విమానాలు నడిపేవారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా విధి నిర్వహణలో చురుగ్గా పాల్గొనే ఆమె.. ఎన్నో విమానల్ని సురక్షితంగా దించిన ఘనతను సొంతం చేసుకున్నారు.

**పైలట్ కల నెరవేరకుండానే.. !** విధి నిర్వహణలో ఎన్నో కలలు కంటాం.. మరెన్నో లక్ష్యాల్ని ఏర్పరచుకుంటాం. 16 ఏళ్ల క్రితం కో-పైలట్‌గానే కన్నుమూసిన తన భర్త పైలట్ కావాలన్న ఆశయాన్ని తాను నెరవేర్చాలని కలలు కన్నారు అంజు. ఖాట్మండూ నుంచి బయల్దేరిన విమానం మరో పది సెకన్లలో పోఖరాలో దిగగానే.. నిర్ణీత పని గంటలు పూర్తి చేసి కో-పైలట్ నుంచి పైలట్‌గా లైసెన్స్ అందుకునవీవారు అంజు. కానీ ఆ పది సెకన్లలోనే అంతా తారుమారైంది. చూస్తుండగానే విమానం అదుపు తప్పి కుప్పకూలింది. తన కల నెరవేరకముందే కనుమరుగైపోయారు అంజు. భార్యాభర్తలిద్దరూ యతి విమానయాన సంస్థకు చెందిన విమాన ప్రమాదంలోనే, అదీ కో-పైలట్లుగా ఉన్నప్పుడే చనిపోవడం విషాదకరం! ఇలా అంజు తన ఒక్కగానొక్క కొడుకును అనాథగా మిగిల్చి వెళ్లిపోవడం అందరినీ కలచివేస్తోంది. ❑

# ఒత్తిడిని అధిగమించేందుకు..

ఇదేంటి పని చేయకుండా ఉత్పాదకత ఎలా పెరుగుతుంది అంటారా? మన శక్తికి మించిన పనులు తలకెత్తుకోవడం, ఒకేసారి బోలెడన్ని విధులు నిర్వర్తించడం వంటివన్నీ ఇందుకు కారణాలంటారు కెరియర్ నిపుణులు. ముఖ్యంగా మహిళలు.. ఎక్కువ పని ఒత్తిడితో సతమతమవుతున్నారంటూ.. ఈ ఇబ్బందిని అధిగమించేందుకు సూచనలు చేస్తున్నారు.



- మహిళలు ఇటు ఇంటిపనులు చక్కదిద్ది, భర్త, పిల్లల అవసరాలు తీర్చి.. ఇతరత్రా కుటుంబ బాధ్యతలు చూసుకుంటూ కాస్త ఒత్తిడికీ, అంతకు మించి అలసటకూ గురవు తుంటారు. దీనివల్ల చేసే పనిలో నాణ్యత దెబ్బతింటుంది.
- ఏకకాలంలో వేర్వేరు పనులు పూర్తి చేద్దాం అనుకుంటే.. వాటి నాణ్యత ఎలా ఉంటుందన్నది సందేహమే. ఒకవేళ అందులో ఏ ఒక్క దాంట్లో విఫలం అయినా ఒత్తిడి మరింత పెరుగుతుంది. మల్టీ టాస్కింగ్ వల్ల కొన్ని సార్లు చేస్తోన్న పనులు మీద పట్టు కోల్పోయే ప్రమాదం ఉంది. ఒత్తిడితో ఏకాగ్రతా దెబ్బ తింటుంది. అలా కాక ఒకదాని తర్వాత మరొకటి ప్రాధాన్యతా క్రమంలో చేయగలిగితే సకాలంలో అన్నీ చక్కగా పూర్తవుతాయి. అయితే ఇందుకోసం కచ్చితమైన ప్రణాళిక వేసుకోవాలి.
- కొందరు మొహమాటానికి పోయి.. ఇతరుల పనులూ నెత్తిన వేసుకుని చేస్తుంటారు. తరచూ ఇలాంటి అదనపు బాధ్యతల వల్ల కూడా తెలియకుండానే ఒత్తిడి పెరుగుతుంది. ఏదైనా సరే. సొంత పనులు పూర్తయ్యాకే.. కొన్ని నియమం పెట్టుకోండి. ఇక, ప్రతి పనికీ గుర్తింపు మన ముద్ర కనిపించాలనుకోవడం మంచిదే. అలాగని అన్నీ మీరొక్కరే చూసుకోవడం కష్టం కావొచ్చు. ఎవరి బాధ్యతల్ని వారు సక్రమంగా నిర్వర్తిం చేలా చేయడమే అసలైన విజయం. అప్పుడు మీకూ ఒత్తడి ఉండదు. ❑


# పాల సీసాల శుభ్రతకోసం..

పిల్లలకు పాలూ, నీళ్లూ పట్టే సీసాలు.. ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండాలి. వాటిని శుభ్రంగా కడగకపోయినా, ఆరబెట్టకపోయినా బుజ్జాయిలు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉంది. ఈ ఇబ్బందికి ఇప్పుడు చెక్ పెడుతోంది బేబీ బాటిల్ డ్రెయింగ్ ర్యాక్. కడిగిన సీసాల్నీ, వాటి మూతల్నీ ఆరబెట్టుకోవడానికి చేసిన ఏర్పాటుతో పాటు సిలికాన్‌తో చేసిన స్క్రాచ్‌ఫ్రీ బ్రష్‌లు కూడా జతచేసి ఉంటాయి.



# పసి పిల్లల ఏడుపు..

అయిదేళ్ల చిన్నారులు బొమ్మ కావాలంటూ చాల ఏడుస్తుంటారు. తల్లిలు చేయని ప్రయత్నం లేదు. అయినా లాభం లేక, ఒతవ్తడికి గురై, చేయి చేసుకొనేసరికి పిల్లలు ఏడుపు తారస్థాయికి చేరు తుంది. ఏం చేయాలో తెలియని తల్లులు మరింత ఒత్తిడితో తలపట్టుకొని కూర్చుంటారు. దీన్నే బర్న్ అవుట్ అంటున్నారు నిపుణులు. దీన్నుంచి ఎలా బయటపడాలో చెబుతున్నారు.



ఉదయం నుంచి పిల్లలు రాత్రి వరకు అమ్మ కొంగుపట్టుకొనే తిరుగుతారు. ఓవైపు ఇంటి పని, మరోవైపు అందరికీ ఆహారాన్ని సిద్ధం చేసే హడావిడిలో ఆ ఇల్లాలు మునిగి పోతుంది. సమయంలోపు పని పూర్త వుతుందో లేదో అనే ఒత్తిడి. తాను తీసు కోవాల్సిన ఆహారాన్ని కూడా మర్చిపోయేలా చేస్తుంది. తీరా పనయ్యేసరికి నీరసం ఆవహి స్తుంది. అంతోలనే చంటి పిల్లలు మారాం చేస్తుం టారు. ఆ సమయంలో సరైన ఆహారం, విశ్రాంతి లేక ఒత్తిడి మొదలై, దాడి చేయనున్న బర్న్ అవుట్‌ను గుర్తించలేరు. ఇది తెలియకుండానే కోపంగా మారుతుంది. ఆ తర్వాత అది దుఃఖంగానూ మారొచ్చు. ఆకస్మాత్తుగా అమ్మ ఎందుకిలా ప్రవర్తిస్తోందో తెలియక పిల్లలూ అయోమయానికి గురవుతారు.

**గుర్తించాలి..** ఇంటి పని, పిల్లలు పెంపకం, సరైన ఆహారం తీసుకోకపోవడం, నిద్రలేమి వంటి అంశాలు మహిళలకు విశ్రాంతిని దూరం చేస్తాయి. దీంతో శారీరక, మానసిక ఒత్తిడికి గురవు తారు. శరీరానికి తగిన పోషకాలు అందవు. అనారోగ్యం మదలవు తుంది. ఇందుకోసం వాడే మందుల ప్రభావం. వీటన్నింటికీ తోడవుతుంది. ఇవన్నీ ఒత్తిడి ఆందోళనను దరిచేస్తాయి. ఏ పనిపైనా ఆసక్తి లేకపోవడం, కారణం లేకుండానే కోపం రావడం, ఏదీ గుర్తు ఉండకపోవడం వంటివన్నీ బర్న్‌అవుట్‌కు సంకేతాలని ప్రారంభదశలోనే గుర్తించగలగాలి. ముందస్తు చర్యలు తీసుకొని దీన్ని నిరోధించకపోతే ఆత్మన్యూనతకు దారి తీసే ప్రమాదం ఉంది.

**హద్దులు ....** ప్రతి పనికీ హద్దులు గీసుకోవాలి. ఒకేసారి పనంతా పూర్తిచేయాలన్న హైరానా వద్దు. మధ్య మధ్య కాస్త విశ్రాంతి తీసుకొంటూ పని చేస్తే అలసట త్వరగా రాదు. ఉదయం అందరికన్నా అరగంట ముందే నిద్రలేచి మీ కోసం ఆ సమయాన్ని వినియోగించుకోవాలి. యోగా, ధ్యానం, వ్యాయామం, మనసుకు నచ్చినట్లుగా వేడివేడి కాఫీ లేదా టీ తాగుతూ ప్రకృతిని చూస్తూ గడపడం నేర్చుకోవాలి. ఇది శరీరానికీ, మనసుకీ రోజంతా కావాల్సిన శక్తిని అందిస్తుంది. పిల్లలతో కలిసిపోయి సరదాగా ఆటపాటలతో గడపాలి. పనిలో కొంత ఇంట్లో మిగతా వారకీ వాటా వేయాలి. ఇవన్నీ ఒత్తిడి, ఆందోళనను దరిచేరకుండా చేస్తాయి. అప్పుడు బర్న్‌అవుట్‌కు ఆస్కారం ఉండదు. ❑

## చెలి చిట్కా

ఉల్లిపాయల్ని డీప్ ఫ్రై చేసి ఫ్రిజ్‌లో ఉంచుకుంటే హడావుడిగా కూరలు చేయాల్సి వచ్చినప్పుడు చక్కగా ఉపయోగపడతాయి.



# దుర్గాదేవి స్తోత్రం

**కురుక్షేత్రంలో** కురుపాండసేనలు యుద్ధానికి సిద్ధంగా ఉన్నాయి. శ్రీకృష్ణుడు అర్జునునితో, 'నీవిపుడు శూరివై శత్రువు నోడించటానికి దుర్గాదేవిని సుత్తించు', అన్నాడు. అర్జునుడు 'నమస్తే సిద్ధసేనాని, ఆర్యేమం దారవాసినీ.. అంటూ దుర్గాదేవిని సుత్తించాడు. యుద్ధంలో విజయాన్ని సాధించాడు. (పుట 51-భీష్మపర్వము)

మహాభారతంలోని ఈ భాగాన్ని చదివినప్పుడు మనకు సందేహం కల్గుతుంది. వ్యాసమహర్షి ఇచ్చిన వరప్రభావం వల్ల సంజయుడు కూడా దీన్ని విన్నాడు. ఒక వేళ తనను ఇన్నాళ్ళు పోషించిన ధృతరాష్ట్రుని పట్ల తన కృతజ్ఞత తెలియ చేయటానికి సంజయుడు దుర్యోధనునికి చెప్పి దుర్గాదేవి స్తోత్రం చేయించి ఉంటే అప్పుడు ఏమయ్యేది? విజయం ఎవరికి దక్కేది? మరి, ఇప్పుడు, విజయం దక్కాలంటే దుర్గాదేవి స్తోత్రం చేయాలని భారతం ద్వారా అందరికీ తెలుసుకదా, ఇప్పుడు ఇద్దరి మధ్య కోర్టు కేసు నడుస్తుంటే, ఆ ఇద్దరూ దుర్గాదేవి స్తోత్రం చేస్తే ఎవరు గెలుస్తారు? ఈ ప్రశ్నలకు సమాధానం అదే మహాభారంలోనే ఉంది. ధృతరాష్ట్రునితో సంజయుడు చెబుతాడు. 'ఎక్కడ ధర్మముంటుందో అక్కడే శ్రీకృష్ణుడుంటాడు. ఎక్కడ కృష్ణుడుం టాడో అక్కడే జయము కల్గుతుంది. శ్రీకృష్ణుడు పాండవుల పక్షంలో ఉన్నాడు. కాబట్టి ధర్మం పాండవుల్లో ఉందని, విజయం వారినే వరించిందని అర్థమవుతుంది. విజయం సాధజంచటానికి దుర్గాదేవి స్తోత్రం ఒక్కటి చేస్తే సరిపోదు, దానితోపాటు ధర్మాన్ని ఆచరించి తీరాలి. దేవీస్తోత్రం చేసి అన్యాయంగా, అక్రమంగా, అధర్మంగా జీవిస్తే దుర్గాదేవిని ఎంతస్తోత్రం చేసినా, ఆమె మెడలో ఎన్ని పూలమాలలువేసినా, ఆమెను పట్టుచీరలతో బంగారు నగలతో ఎంత అలంకరించినా ఆ దేవి పొంగిపోదు, జయాన్ని చేకూర్చి పెట్టదు. ధర్మాచరణ మాత్రమే ఆమెను మెప్పించగలదు దాన్ని తెలుసుకుంటే మహాభారత పఠనం సద్వినియోగ మయినట్టే.

- రాచమడుగు శ్రీనివాసులు

ఆధ్యాత్మికం

# ముఖానికి 'దోనట్'

దోనట్‌ని ముఖానికి పూయాలేమోనని కంగారొద్దు. ఈ ఏడాది ఎక్కువమంది అనుసరించిన వాటిల్లో దోనట్ ట్రెండ్ ఒకటి. అంటే.. దోనట్ తరహా మృదువైన, మెరిసే చర్మాన్ని పొందడం. ఎలాగంటారా.. ఇదిగో ఇలా.

❖ గాఢత తక్కువున్న ఫోమ్ ఫేస్‌వాష్‌తో ముఖాన్ని శుభ్రం చేయాలి. డబుల్ క్లెన్సింగ్ చేశాక కాస్త తడిగా ఉన్నప్పుడే చర్మతీరుకు తగ్గ స్క్రబ్‌తో అయిదు నిమిషాలు ముఖమంతా వృత్తాకారంలో రుద్దాలి. సహజ కాంతి రావాలంటే ముఖంపై పేరుకుపోయిన మృత కణాలు, మేకప్, దుమ్మూధూళి అవశేషాలు పోగొట్టాలన్నది దీని ఉద్దేశం.

❖ ఇప్పుడు ఆల్కహాల్ లేని టోనర్‌ను వేళ్లపై వేసుకొని ముఖమంతా అద్దడమో, కాటన్‌పై వేసి తుడవడమో చేయాలి. ఇది చర్మ కణాల్లోకి చొచ్చుకొని పోయి, వాటిని తాజాగా చేస్తుంది. టోనర్ ఇంకింది అనుకున్నాక హైడ్రేటింగ్ సీరమ్‌ను రాయాలి. దానిలో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు ఎ,ఇ, డి విటమిన్లు ఉండేలా చేసుకుంటే మంచిది.

❖ ఆపై తేమ ఎక్కువగా ఉండే మాయిశ్చరైజర్ పూయాలి. ఇది ఫ్రీరాడికల్స్‌తో పోరాడి, చర్మాన్ని తేమగా ఉండేలా చేస్తుంది. ఇప్పుడు ఏదైనా ఫేస్ ఆయిల్ 2-3 చుక్కలు తీసుకొని ముఖమంతా పట్టించేయండి. ఇది పోషకాలు చర్మ కణాలకు అందేలా చేయడమే కాఉ. జిడ్డు చర్మం, మొటిమల సమస్య ఉన్నవారికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటుందట. ❖ పగలు, రాత్రి రెండు పూటలూ దీన్ని ప్రయత్నించొచ్చు. వేడకల్లాంటివి ఉంటే ఫేస్ ఆయిల్ రాశాక ఎస్‌పిఎఫ్ ఉన్న బిబి క్రీమ్ కొద్దిగా రాస్తే చర్మం



మెరుస్తూ కనిపిస్తుంది. అలాగే స్క్రబ్‌ని రోజూ చేయాల్సి పనిలేదు. వారానికి రెండుసార్లు చేస్తే సరిపోతుంది. దోనట్‌లా మెరిసిపోవడానికి సిద్ధమేనా మరి? ❑

# చలికాలంలో వెచ్చదనాన్ని పెంచేలా..



సీజన్ బట్టి ఇంటి అలంకరణలో చిన్న చిన్న మార్పులు చేర్పులు చేసుకోవడం సర్వసాధారణం. ఇది చలికాలానికీ వర్తిస్తుంది. ఈ కాలంలో చల్లదనాన్ని తట్టుకుని నిలబడాలంటే ఇంట్లో వెచ్చదనాన్నిచ్చేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలి. ఈ క్రమంలో చలికాలంలో వెచ్చగా ఉండేలా ఇంటిని ఎలా అలంకరించుకోవాలో తెలుసుకుందాం...

**ఫ్యాబ్రిక్ విషయంలోనూ....** చలికాలంలో ఇంట్లో తలుపులు, కిటికీలు మూసేసి ఉన్నా సరే.. చల్లగా ఉంటుంది. దీనికి తోడు ఇంట్లో ఏ వస్తువు ముట్టు కున్నా చల్లగానే తగులుతుంది. ఆఖరికి కూర్చునే సోఫా, పడుకునే మంచం కూడా! మరి అవి చల్లగా ఉన్నాయని.. కూర్చోకుండా, పడుకోకుండా ఉండ లేం కదా.. అందుకే అవి వెచ్చదనం పంచేలా తగిన ఏర్పాట్లు చేయాలి. ఇందుకోసం సోఫా



కవర్లు, పిల్లల్లో కవర్లు, బెడ్‌షీట్లు. వంటివన్నీ మందంగా, ఉన్నితో తయారుచేసినవి ఉపయోగిం చాలి. అలాగే కప్పుకోవడానికి రగ్గులైతే బెటర్. ఈ జాగ్రత్తలన్నీ తీసుకోవడం వల్ల అటు కూర్చున్నా.. ఇటు పడుకున్నా వెచ్చగా ఉంటుంది. ఫర్నిచర్ కూడా ఆకర్షణీయంగా, వెరైటీగా కనిపిస్తుంది.

**వెచ్చదనం ఇలా....** ఇంట్లో వెచ్చగా ఉండాలంటే కాసేపు లైట్లు వేసి ఉంచడం, క్యాండిల్స్ వెలిగించడం.. వంటివి కూడా చేయచ్చు. అలాగే ఉదయం పూట ఇంట్లోకి ఎండ పడే అవకాశం ఉన్నట్లయితే తలుపులు, కిటికీలు కాసేపు తెరిచి ఉంచాలి. ఇలాంటి చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ఇంట్లో వేడిని పుట్టించవచ్చు.

**సువాసనభరితంగా...** పర్యావరణహితమైన క్యాండిల్స్, అగరుబత్తీ.. వంటివి వెలిగించడం వల్ల ఇంట్లోకి రాగానే చక్కటి సువాసనలు వెదజల్లడంతో పాటు, కొంచెం వెచ్చగా కూడా అనిపిస్తుంది.

**మందపాటి కర్టెన్లు....** చలికాలంలో ఇంట్లో వెచ్చగా



ఉండాలంటే మనం ఉపయోగించే కర్టెన్ల పాత్ర కూడా కీలకమే. కాబట్టి శీతాకాలంలో తలుపులు, కిటికీలకు ఉపయోగించే కర్టెన్లు మందంగా ఉన్నవి ఎంచుకోవాలి. అలాగే తలుపులు, కిటికీలు మాటిమాటికీ తెరవకుండా మూసి ఉంచడం మంచిది. ఇలా చేయడం వల్ల బయటి చల్లదనం లోపలికి ప్రవేశించకుండా ఇల్లంతా వెచ్చగా ఉంటుంది. అలాగే హాల్, బెడ్‌రూమ్, ఇతర గదుల్లో నేలపై పరిచే కార్పెట్లు కూడా మందంగా ఉండేలా చేసుకోవాలి. ❑

## చూడు ఎలా ఆడాడో.. ఇంకెప్పుడు నేర్చుకుంటాడు!

### నెట్టింట శుభ్‌మన్‌గిల్ తండ్రివ్యాఖ్యలు వైరల్

**ముంబయి:** హైదరాబాద్‌లో జరిగిన న్యూజిలాండ్ తొలివన్డేలో టీమిండియా యువ ఓపెనర్ శుభ్‌మన్‌గిల్ డబుల్‌సెంచరీతో విధ్వంసం సృష్టించాడు. ఈ మ్యాచ్‌కుముందు గిల్ శ్రీలంకపై మూడో వన్డేలో సెంచరీసాధించిన తర్వాత ఆతని తండ్రి లఖ్విందర్‌గిల్‌చేసిన వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. గిల్ సహచరుడు, పంజాబ్ ఆటగాడు గురుకీరత్‌సింగ్‌మాన్‌కథనంమేరకు శ్రీలంకపై గిల్‌సెంచరీ సాధించాక ఔటైన విధానంపై లఖ్విందర్ అసంతృప్తివ్యక్తం



చేసాడు. లఖ్విందర్‌గురుకీరత్‌తో మాట్లాడుతూమంచి ఆరంభం లభించాక సెంచరీచేసాడు. ఒకే డబుల్‌సెంచరీచేసే అవకాశంఉన్నా ఎలా ఔట్ అయ్యాడో చూడు. ఇలాంటి అవకాశాలుప్రతిసారి రావు. ఇంకెప్పుడు నేర్చుకుంటాడని అన్నట్లు సమాచారం. లఖ్విందర్ వ్యాఖ్యలు గిల్ కివీస్‌పై డబుల్‌సెంచరీచేసాకా నెట్టింట వైరల్ అయ్యాయి. తండ్రి మందలింపును సవాల్‌గాతీసుకుని గిల్ డబుల్‌సెంచరీ చేసాడంటూ ఫ్యాన్స్ పోస్టులు వెల్లువెత్తించారు. 2021 ఆస్ట్రేలియా పర్యటనలో గిల్ 91 పరుగులవద్ద ఔట్ అయ్యాక కూడా లక్విందర్ ఇలాగే అన్నాడట.

వన్డేల్లో జింబాబ్వేపై తన తొలిసెంచరీచేసినపుడు గిల్ స్వయంగా ఈ విషయాలు వెల్లడించాడు. 33 పరుగులవద్ద అంతకుముందు ఔట్ అయితే తన తండ్రి కొట్టినంతపనిచేసాడని, అందుకే నా సెంచరీ నాతండ్రకే అంకితం అంటూ తొలివన్డేసెంచరీ అనంతరం గిల్‌పేర్కొన్నాడు.




## హార్ధిక్‌ఔట్‌పై ఫైర్ అయిన భార్య నటాషా

**ముంబయి:** క్రికెట్‌లో అంపైర్ల నిర్ణయాలు చాలా పెద్ద వివాదాలకు దారితీస్తుంటాయి. భారత్ కివీస్‌జట్లమధ్యజరిగిన తొలివన్డేలోకూడా అదేజరిగింది.ఇ మ్యాచ్‌లో కివీస్‌ఎప్టెన్ టామ్‌లాథమ్‌చేసిన ఒక దొంగపని నెట్టింట వైరల్‌గా మారింది. వీటికితోడు అంపైర్‌కూడా జట్టుకే అనుకూలంగ ఆనిర్ణయం ఇవ్వడంతో మరింత దుమారంరేగింది. భారత్ జట్టు భారీ స్కోరుదిశగా వెళుతున్న సమయంలోక్రీజులో హార్ధిక్ పాండ్యా ఉన్నాడు. 40వ ఓవర్‌లో రూం తీసుకుని ఆడే యత్నంచేసాడు. ఆతడు ఆడిన కట్‌షాట్ బంతికి కనెక్ట్‌కాలేదు. ఆతడు ఆ డెలివరీని మిస్‌చేసాడు. ఆ బంతి వికెట్లమీదుగా వెనక్కువెళుతోందని స్పష్టంగా కనిపించింది. కానీ కివీస్ ఆటగాళ్లు అప్పీల్‌చేసారు. దీనంతో నిర్ణయంథర్డ్ అంపైర్‌వద్దకువెళ్లింది. అప్పటికి హార్ధిక్ 38 బంతుల్లో 28 పరుగులతో మంచి టచ్‌లో ఉన్నాడు. భారత స్కోరు చేసే లక్ష్యంతో ఉన్నాడు. బంతి వికెట్లమీదుగా వెళుతోందని స్పష్టంగా కనిపించినా అంపైర్‌షాకింగ్‌నిర్ణయానికి అటు ఫ్యాన్స్ ఇటు పాండ్యా సతీమణికూడా ఫైర్ అయింది. ఆతని భార్య నటాషా కూడా విస్తుపోయింది. తనభర్త షాట్ స్క్రీన్‌షాట్లను సోషల్‌మీడియాలోపోస్టుచేసింది. అక్కడ బ్యాట్ ఇన్వాల్వ్ కాలేదు. బౌల్డ్ అవలేదు. అప్పుడు అసలు ఔట్‌గా ఎలా నిర్ణయిస్తారనిప్రశ్నించింది. పాండ్యాను అసలు ఏబేసిస్‌పై ఔట్‌నిర్ణయించారని నిలదీసింది. అంపైర్ల నుంచి వీటిపై వివరణమాత్రం రాలేదు. కివీస్‌కెప్టెన్ టామ్ లాథమ్ ఇదేమ్యాచ్‌లో అంతకుముందూడా ఇలాగే చీటింగ్‌చేయాలనుకున్నాడు. గిల్ ఆడుతుండగా బంతి తగలకుండానే వికెట్లనుకూల్చాడు. అయితే గిల్ విషయంలో బయట పడటంతో ఆతడు తప్పించుకున్నాడు. కానీ పాండ్యామాత్రం ఈ మోసానికి క్రీజును వీడాల్సివచ్చింది. ఆ తర్వాత భారత్ కీపర్ ఇషాన్‌కిషన్‌కూడా కావాలనే టామ్ లాథమ్ బ్యాటింగ్‌లో వికెట్లను కూల్చి ప్రాంక్‌చేసాడు.

## షూటింగ్‌కోసం మణికొండకువచ్చిన కోహ్లీ

**హైదరాబాద్:** కివీస్‌తో తొలివన్డే మ్యాచ్‌కోసం హైదరాబాద్ వచ్చిన భారత క్రికెటర్లు నగరంలో సందడిచేస్తున్నారు. శుభ్‌మన్‌గిల్, చాహల్, సూర్య, ఇషాన్‌కిషన్ తదితరులు మ్యాచ్‌కుముందు ఎన్టీఆర్‌తోకలిసి దిగిన ఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. తాజాగా స్టార్‌క్రికెటర్‌కోహ్లీ మణికొండ ఏరియాలోకనిపించాడు. ఓయాడ్‌షూటింగ్‌కోసం కోహ్లీ కారులో ఈప్రాంతానికి వచ్చాడు. కారులోనుంచి దిగిన కోహ్లీ షూటింగ్‌కోసం జిమ్‌లోకి వెళుతున్న దృశ్యాలను స్థానికులు విడియోలుతీసి వైరల్‌చేసారు. గ్రీన్‌లివింగ్ అపార్టుమెంట్‌లోని హైకీ జిమ్‌లో కోహ్లీ యాడ్‌షూట్‌లో పాల్గొన్నాడు. దీనితో విరాట్‌నుచూసేందుకు పెద్ద ఎత్తున అభిమానులు జిమ్‌వద్దగుమికూడారు. వైట్ అండ్‌వైట్‌డ్రెస్‌లోమెట్లుదిగుతూ వచ్చిన క్రికెటర్‌నుచూసిన అభిమానులు కోహ్లీ..కోహ్లీ అంటూ నినాదాలుచేసారు. నాలుగు వన్డేల్లోమూడు సెంచరీలుబాది మునుపటి ఫామ్ అందుకున్న కోహ్లీ హైదరాబాద్ వన్డేలో ఆకట్టుకోలేకపోయాడు. 8 పరుగులుచేసిన విరాట్ శాంట్నర్ బౌలింగ్‌లో కీన్‌బౌల్డ్ అయ్యాడు. కానీశుబ్‌మన్‌గిల్ డబుల్‌సెంచరీ బాది భారత్ విజయానికి బీజంవేసాడు. బిసిసిఐ ఏప్లస్‌గ్రేడ్‌లో ఉన్న కోహ్లీకి ఏటా రూ.ఏడు కోటులన బోర్డు వేతనంగా ఇస్తుంది. ఐపిఎల్‌ఫ్రాంచైజీ రాయల్‌ఛాలెంజర్స్ 17 కోట్ల ప్యాఏజిని కోహ్లీకి అందిస్తుంది. వాణిజ్యప్రకటనల రూపంలో దాదాపు వందలకోట్ల రూపాయలు ఆర్జిస్తున్నాడు. పూమా సహా దాదాపు 30 బ్రాండ్లకు కోహ్లీప్రచారకర్తగా ఉన్నాడు. ప్రస్తుతంప్రపంచక్రికెట్‌లోనే అత్యధిక బ్రాండ్ వాల్యూ ఉన్న క్రికెటర్‌గా కోహ్లీ ఉన్నాడు.



## కిడ్నాప్‌కేసులో టీమిండియా మాజీకెప్టెన్ అరెస్ట్!

**ఔరంగాబాద్:** భారత్ అండర్19 క్రికెట్‌జట్టు మాజీ కెప్టెన్ విజయ్‌జోల్ కిడ్నాప్‌కేసులో అరెస్టు అయ్యాడు. జోల్‌తోపాటు ఆతని సోదరుడు విక్రమ్‌జోల్, మరో 18 మంది తనను కిడ్నాప్ చేసి బెదిరింపులకు పాల్పడి దోపిడీచేసినట్లుక్రిప్టోకరెన్సీ ఇన్వెస్ట్‌మెంట్‌మేనేజర్ ఒకరు మహారాష్ట్రలోని ఔరంగాబాద్ పోలీసులకు ఫిర్యాదుచేసారు. ఈకేసులో విజయ్‌జోల్, విక్రమ్‌జోల్‌లను అరెస్టుచేసినట్లు సమాచారం. మరోవైపు ఈ క్రిప్టోకరెన్సీ ఇన్వెస్ట్‌మెంట్‌మేనేజర్‌పైకూడా ఒక వ్యక్తి ఫిర్యాదుచేసారు. పెట్టుబడులపేరిట ఈమేనేజర్ తమను లక్షలరూపాయలు మోసంచేసారని ఫిర్యాదులో వివరించాడు. ఆతనిపైనా పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు. 2014లో భారత అండర్19 టీమ్ కెప్టెన్‌గా ఎంపికైన 28 ఏళ్ల విజయ్‌జోల్ మహారాష్ట్ర, ఐపిఎల్‌లో రాయల్‌ఛాలంఎజర్స్ బెంగళూరు యూత్‌కాంట్రాక్ట్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. 2011లో జరిగిన అండర్19 ఫస్ట్‌క్లాస్‌మ్యాచయ్‌లోజోల్ 467 బంతులోన 53ఫోర్లు, రెండు సిక్స్ర్లసాయంతో 451పరుగులుచేసాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో ఇదే అత్యధికస్కోర్‌గా ఉంది. జోల్2010 విజయ్‌మర్చంట్ టోర్నీలోనూ డబుల్‌సెంచరీచేసాడు. శ్రేయస్ అయ్యర్‌సహచరుడైన జోల్ అంతర్జాతీయంగా సరైనఛాన్స్‌లురాక దేశవాళీ టోర్నీలకే పరిమితం అయ్యాడు. ఫస్ట్‌క్లాస్‌క్రికెట్‌లో 11 మ్యాచ్‌లు ఆడిన జోల్ 2 సెంచరీలు, 2 అర్ధసెంచరీలసాయంతో 47.50 సగటున 965 పరుగులుచేసాడు. వ్యక్తిగత స్కోరు 200 నాటౌట్‌గా ఉంది.

## 54 పరుగులకే కుప్పకూలిన గుజరాత్ రంజీ టీమ్

**నాగ్‌పూర్, జనవరి 19:** గుజరాత్‌తోజరిగిన నాగ్‌పూర్‌రంజీమ్యాచ్‌లో విదర్భ సంచలన విక్టరీ నమోదుచేసింది. 72 పరుగుల స్వల్పలక్ష్యం కాపాడుకునే క్రమంలోప్రత్యర్థిని 54 పరుగులకే ఆలౌట్‌చేసింది. టాస్‌గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న విదర్భ తొలి ఇన్నింగ్స్‌లో 30.3 ఓవర్లలోనే 74 పరుగులకు ఆలౌట్ అయింది. చింతన్‌గజా, తేజస్ పటేల్‌తలో ఐదు వికెట్లుతీసారు. స్వల్పలక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్ ఆర్యాదేశాయ్ 88 పరుగులు, భార్గవ్ మెరాయ్ 40 పరుగులు రాణించడంతో 256 పరుగులకే ఆలౌట్ అయింది. తొలి ఇన్నింగ్స్‌లో తక్కువ స్కోరుకే కుప్పకూలిన విదర్భ రెండో ఇన్నింగ్స్ రాణించింది.జితేష్‌శర్మ 69, అధర్వ్‌టైడే 44, నచికేత్‌బూటే 42తో రాణించడంతో 65.5 ఓవర్లలో 254పరుగులకు ఆలౌట్ అయింది. తొలి ఇన్నింగ్స్‌లో రెండుపరుగుల ఆధిక్యంఉన్న గుజరాత్ విజయానికి కేవలం 73 పరుగులే అవసరం అయ్యాయి. దీనితో ఆజట్టు గెలుపుపై ధీమాతో ఉంది. కానీ ఆదిత్య సర్వతే ఆరువికెట్లు, హర్ష్‌దూబే మూడు వికెట్లు తీయడంతో గుజరాత్ 33.3 ఓవర్లలో 54పరుగులకే కుప్పకూలింది. 47 బంతుల్లో 18 పరుగులుచేసిన సిద్ధార్ధ్‌దేశాయ్ ప్రతిఘటించినా ఫలితం లేకపోయింది. విదర్భ 18 పరుగుల తేడాతో చిరస్మరణీయ విజయం అందుకుంది. మొదటిసెషన్‌లో గుజరాత్ బైలర్లు, చివరి సెషన్‌లో విదర్భ బౌలర్లు విజృంభించడంతో మూడో రోజు తొలిసెషన్‌లోనే ఆతముగిసింది. 19 పాయింట్లతో విదర్భ రంజీ ట్రోఫీ ఎలైట్‌గ్రూప్‌సిలో గుజరాత్‌రైల్వేస్‌ను వెనక్కినెట్టింది. రెండోస్థానంలో ఉన్న పంజాబ్‌ను సమంచేసింది. రంజీట్రోఫీ చరిత్రలోనే అతితక్కువ లక్ష్యం కాపాడుకున్న జట్టుదా విదర్భ రికార్డునమోదుచేసింది. 1948:49లో బీహార్‌జట్టు ఢిల్లీపై 78 పరుగుల లక్ష్యాన్ని రక్షించుకుంది. ఆమ్యాచ్‌లో ఢిల్లీని బీహార్‌జట్టు 48 పరుగులకే ఆలౌట్ చేఇంది.



## మిత్రమా! మళ్లీ నీతో ఆడాలనుంది.. డివిలియర్స్

**కేప్‌కానర్వాల్:** దక్షిణాఫ్రికా దిగ్గజ బ్యాటర్ హాషీమ్ ఆమ్లా క్రికెట్‌నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. అన్ని ఫార్మాట్లనుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించాడు. 2019లోనే అంతర్జాతీయ క్రికెట్‌నుంచి రిటైర్ అయిన ఆమ్లా సర్రే తరపున ఆడాక ఇపుడు కౌంటీలనుంచి కూడా తప్పుకున్నాడు. హాషీమ్ ఆమ్లాప్రకటన నేపథ్యంలో ఆతడితో సుదీర్ఘకాలం దక్షిణాఫ్రికా తరపున ఆడిన ఎబి డివిలియన్స్ స్పందించాడు. మిత్రుడికోసం అక్షరరూపంలో భావాలు వెల్లడించాడు. మిత్రమా మళ్లీ నీతో ఆడాలని ఉంది అన్నాడు. 2012 జులైలో ది ఓవల్ వేదికగా ఇంగ్లండ్‌తోజరిగిన టెస్టులో 311 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన ఆమ్లా టెస్టుల్లో సౌతాఫ్రికా తరపున ఇప్పటికీ అత్యధిక పరుగుల బ్యాటర్‌గా నిలిచాడు. 181 వన్డేలు ఆడిన ఆమ్లా 27 సెంచరీలతో 8113 రన్స్‌చేసాడు. 44 అంతర్జాతీయ టి20లు ఆడిన హాషీమ్ 1277 పరుగులుచేసాడు. 2019లో వరల్డ్‌కప్‌లో దక్షిణాఫ్రికా పోరాటంముగిసిన తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలుపలికాడు. రెండేళ్లపాటు ఓవర్సీస్ ప్లేయర్‌గా సర్రే కౌంటీకి ప్రాతినిధ్యం వహించాడు. దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లో ఎంఐ కేప్‌టౌన్‌కు బ్యాటింగ్‌కోచ్‌గా వస్తున్నాడు. 2015 డిసెంబరులో ఢిల్లీలోజరిగిన భారత్ వర్సెస్ ఆఫ్రికా మ్యాచ్‌లో హాసీమ్ ఆమ్లా డివిలియర్స్ అసాధారణంగా రాణించారు. ఇది గుర్తుచేస్తూ మిత్రమా మళ్లీ నీతో ఆడాలనుంది అంటూ డివిలియర్స్ తన స్టోరీని పోస్టుచేసాడు.

## కళతగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, జనవరి 19:** కొత్త సంవత్సరం నుంచి విపరీతంగా పెరుగుతూ పోయిన బంగారం ధరలు గత రెండు రోజులుగా క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. వరుసగా రెండో రోజైన గురువారం కూడా బంగారం ధరలు క్షీణించాయి. అంతర్జాతీయంగానూ, దేశీయంగానూ బంగారం ధరలు తగ్గడం బంగారం కొనుగోలుదారులకు కాస్త ఊరటనిస్తున్న విషయం. ప్రస్తుతం అంతర్జాతీయంగా స్పాట్ గోల్డ్ రేట్ ఔన్స్‌కు 1900 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇక స్పాట్ సిల్వర్ రేట్ ఔన్స్‌కు 23.38 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అంతర్జాతీయంగా బంగారం ధరలు పడిపోవడంతో దేశీయంగానూ బంగారం ధరలపై ప్రభావం కనిపిస్తుంది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.200 తగ్గి రూ.52వేల వద్ద



ట్రేడవుతుండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.210 తగ్గి రూ.56,370 వద్ద ట్రేడవుతోంది. ఇకపోతే గత 10 రోజుల్లో 1000 రూపాయలకుపైగానే బంగారం ధర పెరిగింది. దేశ రాజధాని ఢిల్లీలో బంగారం ధర 22 క్యారెట్లు రూ.52,150గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,890గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.52వేల వద్ద ట్రేడవుతుండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.56,730 వద్ద ట్రేడవుతోంది. ఇక వెండి కూడా బంగారం బాటలోనే పయనిస్తూ గురువారం కిలో వెండి ధర రూ.500 తగ్గి రూ.74,800లుగా ట్రేడవుతోంది.

## భారత్ బ్యాంకులకు రాజన్ హెచ్చరిక..

**న్యూఢిల్లీ, జనవరి 19:** భారత్ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ రఘు రామ్ రాజన్ సమయానుకూలంగా ఆర్థిక వ్యవస్థకు సూచనలు, హెచ్చరికలు చేస్తూనే ఉంటారు. అయితే ప్రస్తుతం అంతర్జాతీయంగా పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నందున దావోస్ 2023 కార్యక్రమానికి వచ్చిన ఆయన ఇంటర్వ్యూలో భారత బ్యాంకింగ్ రంగం తీసుకోవాల్సి జాగ్రత్త గురించి మాట్లాడారు. గతంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగానికి భారీగా లోన్స్ ఇవ్వడం వల్ల ఉన్న సమస్యల గురించి రాజన్ హెచ్చరించారు. అందులో ఉండే నష్టాలను బ్యాంకులు తనిఖీ చేసేలా చూడాలన్నారు. అయితే ప్రస్తుతం దేశంలోని బ్యాంకులు రిటైల్ రుణాల విషయంలో చాలా దూకుడుగా ముందుకు సాగడం గురించి కూడా హెచ్చరించారు. ఆర్థిక వ్యవస్థలో డౌన్ సైకిల్ నడుస్తున్నందున రాబోయే ప్రమాదాలను గమనించి ముందుకు సాగాలని సూచించారు. ప్రస్తుతం భారత బ్యాంకులు రిటైల్ రుణాల వైపు భారీగా మొగ్గచూపుతున్నాయి. అయితే ఈ క్రమంలో వాటి ధర సరిగా ఉందా? దీనిలో ఉండే నష్టాలను బ్యాంకులు గమనిస్తున్నాయా? అనే విషయాలపై ప్రశ్నలు సంధించారు. ఇటీవల రిటైల్ లోన్స్



మార్కెట్‌పై దృష్టి పెరగడంతో ఇప్పుడు ఆర్‌బిఐ మాజీ గవర్నర్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. తప్పుడు అంచనాలతో ముందుకు వెళితే బ్యాంకులు భారీగా నష్టాలను చవిచూడాల్సి ఉంటుందని రాజన్ వ్యాఖ్యల ద్వారా తెలుస్తోంది. కరోనా సమయంలో చిన్న, మధ్యతరహా వ్యాపారులు చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నారు. అయితే ఆ సమయంలో బ్యాంకులకు నిరర్ధక ఆస్తులు పెరగలేదు. చిన్న వ్యాపారులు వారి లోన్స్ తిరిగి చెల్లించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు గుర్తించడం జరిగింది. అయితే ప్రస్తుతం గత కొంతకాలంగా పరిస్థితులు చెడ్డగా ఉన్నందున కొంత జాగ్రత్త తప్పనిసరని రాజన్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బ్యాంకులతో ఉన్న ప్రధాన సమస్య ఏమిటంటే, వారు ఎప్పటికప్పుడు ఇబ్బందుల్లో పడేందుకు కొత్త మార్గాలను వెతుకుతుంటారని రాజన్ అన్నారు. సమస్యలను సృష్టించకుండా ఉండేందుకు బ్యాంకులు పనిచేయగలిగిన వాటిలో ఒకటి రుణాలు ఇచ్చే విషయంలో జాగ్రత్తగా ఉండడమేనని అభిప్రాయపడ్డారు.

## వాణిజ్యం

### ట్విట్టర్ వేలంలో లోగో ప్రతిమకు రూ.81 లక్షలు

**వాషింగ్టన్, జనవరి 19:** మరింత మంది ఉద్యోగులను తొలగించేందుకు ట్విట్టర్ సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇప్పటికే సంస్థ అధిపతి ఎలాన్ మస్క్ దాదాపు సగం మంది ఉద్యోగులను ఇంటికి పంపిన విషయం విదితమే. అప్పట్లో తొలగింపుల ప్రక్రియ పూర్తయిన తర్వాత ఇకపై ఎలాంటి ఉద్యోగుల కోతలు ఉండబోవని మస్క్ ప్రకటించారు. సరిగ్గా ఆరు వారాల తర్వాత మరింత మందిని తొలగించాలని ఆయన ప్రణాళికలు రచిస్తున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు తెలిపారు. తాజా కోతలు కూడా అమల్లోకి వస్తే ట్విట్టర్ ఉద్యోగుల సంఖ్య 2వేల దిగువకు రానుంది. అంటే



75శాతం మందికి ఉద్వాసన పలికినట్లవుతుంది. మరోవైపు ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కేందుకు ఉన్న అన్ని మార్గాలను మస్క్ వాడుకుంటున్నారు. తాజాగా శాన్‌ఫ్రాన్సిస్కోలోని ప్రధాన కార్యాలయంలోని వస్తువులను వేలానికి పెట్టారు. ట్విట్టర్ లోగో అయిన పక్షి ప్రతిమతో పాటు కాఫీ మెషిన్లు, ఫర్నీచర్, చివరకు కిచెక్ సామగ్రిని కూడా విక్రయానికి ఉంచారు. ఈ వేలాన్ని హెరిటేజ్ గ్లోబల్ పార్ట్‌నర్స్ కంపెనీ నిర్వహించింది. ఈ వేలంలో ట్విట్టర్ లోగో ప్రతిమకు అత్యధిక డబ్బు వచ్చినట్లు హెరిటేజ్ గ్లోబల్ వెల్లడించింది. నాలుగు అడుగుల ఈ ప్రతిమను 1,00,000 డాలర్లకు అంటే దాదాపు రూ.81,25,000 ఒకరు సొంతం చేసుకున్నట్లు తెలిపింది. కొనుగోలు చేసిన వారి వివరాలను మాత్రం బహిర్గతం చేయలేదు. తర్వాత 10 అడుగుల నియాన్ ట్విట్టర్ బర్డ్ డిస్‌ప్లేను వేలంలో 40వేల డాలర్లు అంటే రూ.32,18,240 లభించినట్లు తెలిపింది. మరోవైపు బీర్లను స్టోర్ చేసుకునే మూడు కెగేటర్లు, ఫుడ్ డీహైడ్రేటర్, పిజ్జా ఓవెన్ ఒక్కోదానికి 10వేల డాలర్లు అంటే దాదాపు రూ.8,15,233 లభించినట్లు ఫోర్బ్స్ పేర్కొంది.

## స్విగ్గీలో 10% ఉద్యోగుల తొలగింపు !

**న్యూఢిల్లీ, జనవరి 19:** దేశవ్యాప్తంగా కొత్త యేడాదిలోనూ ఉద్యోగాల తొలగింపులు కొనసాగుతున్నాయి. ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ తాజాగా మరోసారి తొలగింపుల ప్రక్రియ చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. నిధుల సేకరణ కష్టమైన నేపథ్యంలో ఖర్చులను తగ్గించేందుకు తన మొత్తం ఉద్యోగుల్లో 8-10శాతం మందిని ఇంటికి పంపే అంశాన్ని పిరశీలిస్తోందని గురువారం ఓ నివేదిక తెలిపింది. తాజా నిర్ణయంతో స్విగ్గీలోని ప్రోడక్ట్, ఇంజినీరింగ్, కార్యకలాపాల విభాగాల్లోని ఉద్యోగులపై ఎక్కువ ప్రభావం ఉండనుంది. గత కొంతకాలంగా ఐపిఒకు వచ్చిన టెక్ ఆధారిత కంపెనీలు బలహీనమైన పనితీరుతో స్టాక్ మార్కెట్లలో నష్టాలను చూస్తున్నాయి. ఈ క్రమంలో స్విగ్గీ ఐపిఒకు రావడానికి మరికొంత సమయం తీసుకుంది. ఈ క్రమంలోనే స్టాక్ మార్కెట్లలో అడుగుపెట్టే సమయంలో వీలైనంత లాభదాయకంగా ఉండాలనే లక్ష్యంలో భాగంగా తొలగింపులకు మొగ్గుచూపుతున్నట్లు పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడ్డాయి.





## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. దీంతో రెండు రోజుల లాభాలను బ్రేక్ పడింది. బడ్జెట్, త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. మరోవైపు గురువారం వీక్లీ ఎక్స్‌పైరీ కూడా సూచీలపై ప్రభావం చూపింది. దీనికి విదేశీ ఇన్వెస్టర్ల విక్రయాలు తోడవడంతో మార్కెట్లు నష్టాలను చవిచూశాయి. చివరికి సెన్సెక్స్ 187.31 పాయింట్లు నష్టపోయి 60,858.43 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 57.50 పాయింట్ల వద్ద నిలిచింది. టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎల్‌అండ్‌టి, హెచ్‌డిఎఫ్‌సి, బజాజ్ ఫైనాన్స్, మారుతి సుజుకి, విప్రో వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, టాటా మోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టైటాన్ కంపెనీ, హిందుస్థాన్ యూనిలీవర్, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, నెస్లే ఇండియా, ఐటిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




## ఫోన్‌పేకు రూ.2,847 కోట్ల నిధులు

**న్యూఢిల్లీ, జనవరి 19:** వాల్‌మార్ట్ నేతృత్వంలోని ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే 350 మిలియన్ డాలర్లు సమీకరించింది. 12 బిలియన్ డాలర్ల కంపెనీ విలువ వద్ద జనరల్ అట్లాంటిక్ ఈ పెట్టుబడులను సమకూర్చేందుకు ముందుకు వచ్చింది. ఈ నెలలో మొత్తం ఒక బిలియన్ డాలర్లు సమీకరించాలని ఫోన్‌పే లక్ష్యంగా పెట్టుకుంది. ఫోన్‌పే ఇటీవలే ఫ్లిప్‌కార్ట్ నుంచి పూర్తిగా వేరుపడింది. అలాగే సింగపూర్ నుంచి ప్రధాన కార్యాలయాన్ని భారత్‌కు తరలించింది. ఫలితంగా పూర్తిస్థాయి దేశీయ సంస్థగా అవతరించింది. తాజాగా సమీకరించే నిధులతో మౌలిక వసతులను ఏర్పాటు చేసుకోవాలని ఫోన్‌పే ప్రణాళికలు రచిస్తోంది. డేటా సెంటర్ల నిర్మాణం, ఆర్థిక సేవల విస్తరణ, ఇన్సూరెన్స్, వెల్త్ మేనేజ్‌మెంట్, రుణ వితరణ వంటి వ్యాపారాల ప్రారంభానికి ఈ నిధులను వెచ్చించనున్నట్లు సమాచారం. 2015 డిసెంబరులో ఫోన్‌పే ప్రారంభమైంది. తాజా నిధులతో డిజిటల్ చెల్లింపులు ఊపందుకునేలా చర్యలు తీసుకుంటామని కంపెనీ తెలిపింది. తద్వారా డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో మరింత మందిని మిళితం చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొంది. ప్రస్తుతం 400 మిలియన్ యూజర్లు ఫోన్‌పేలో రిజిస్టర్ అయ్యారు.అంటే ప్రతి నలుగురు భారతీయుల్లో ఒకరు ఫోన్‌పే సేవల్ని వినియోగించుకుంటున్నారు.




## అమెజాన్‌లో మరో 2300 మందికి ఉద్వాసన!

**వాషింగ్టన్, జనవరి 19:** ప్రముఖ అంతర్జాతీయ సంస్థ అమెజాన్ మరోసారి ఉద్యోగాల కోతకు సిద్ధమైంది. తమ కంపెనీలతో ప్రపంచవ్యాప్తంగా 18వేల ఉద్యోగాలను తొలగిస్తామని అమెజాన్ సిఇఒ ఆండీ జాస్సీ ఇది వరకే ప్రకటించారు. ఇప్పుడు మరికొంత మందికి ఉద్వాసన పలకాలని నిర్ణయించింది. ఈ నెల తొలివారంలో దాదాపు 8వేల మందిని ఉద్యోగాల నుంచి తొలగించిన కంపెనీ, ఇప్పుడు మరో 2,300 మంది ఉద్యోగులకు హెచ్చరిక నోటీసును పంపింది. అమెరికా కార్మిక చట్టాల ప్రకారం కంపెనీలో భారీ తొలగింపుల వల్ల ప్రభావితమైన ఉద్యోగులకు 60 రోజుల ముందే దీన్ని తెలియచేయాల్సి ఉంది. అమెరికా, కెనడా, కోస్టారికా దేశాల్లో తమ ఉద్యోగులకు అమెజాన్ నోటీసులు ఇచ్చింది. వాటిని అందుకున్న ఉద్యోగులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. ఈ రెండోదశ తొలగింపులు మార్చిలో ప్రారంభమవు తాయి. ఉద్యోగం కోల్పోతున్న వారికి అమెజాన్ నిర్ణీత పరిహారం అందించనుంది. కాగా, ఇతర టెక్ కంపెనీల్లో తొలగింపులు కొనసాగుతున్నాయి. దాంతో చాలా మంది ఉద్యోగుల పరిస్థితి భయంకరంగా మారింది. మైక్రోసాఫ్ట్ ఇటీవల 10వేల మంది ఉద్యోగులను తొలగిస్తూ తన నిర్ణయాన్ని ప్రకటించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. గూగుల్,డుంజో, షేర్‌చాట్ కూడా లే ఆఫ్‌ను ప్రకటించాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.